
సాక్షి 24|7

రాజన్న సిరిసిల్ల

ఆదివారం 20-8-2017



- వివరాలు 7,8,9,10లో.

ప్రగతి పరుగులు పెట్టాలి..

'ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రగతి పరుగులు పెట్టాలి.. ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రభుత్వం జీవోలు, నిధులు ఇస్తున్నా.. కొన్ని పనుల్లో ఆలస్యం జరుగుతోంది. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం ఎన్నిసార్లు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు.. బంగారు తెలంగాణ నిర్మాణం కోసం అకుంఠిత దీక్షతో ముందుకు సాగుతున్న సీఎం కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా పూర్వ కరీంనగర్ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు అందరం కృషి చేద్దాం.. ప్రగతిని పరుగులు పెట్టిద్దాం' అంటూ మంత్రులు ఈటల రాజేందర్, కేటీఆర్ ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులతో కలిసి నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్సీలు శనివారం హైదరాబాద్‌లో రెండు విడతలుగా భేటీ అయ్యారు. ఉదయం రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ ఇంట్లో సమావేశం జరిగింది. మంత్రి కేటీఆర్, నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత సహా పలువురు పాల్గొన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధిపై నిర్వహించిన ఈ సమావేశం అత్యంత కీలకమైనది కాగా, పలు కీలకాంశాలపై చర్చ జరిగినట్లు తెలిసింది.



'ఈటల' ఇంట్లో సమావేశమైన మంత్రులు కేటీఆర్, రాజేందర్, ఎంపీ కవిత, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

- మంత్రి ఈటల రాజేందర్ ఇంట్లో ఉమ్మడి జిల్లా నేతల భేటీ
- మంత్రి కేటీఆర్, ఎంపీ కవిత సహా పలువురు హాజరు
- అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై చర్చ
- వచ్చే ఏడాదిలో పెండింగ్ లేకుండా పనులు
- ఇక 'డబుల్' స్పీడు.. రాజేందరన్నపైనే భారం..
- కాళేశ్వరం ప్రాజెక్టుపై 22 నుంచి ప్రజాభిప్రాయ సేకరణ
- కరీంనగర్ నియోజకవర్గం రేకుర్తి నుంచే ప్రారంభం
- రెండో దఫా భేటీలో మంత్రి హరీశ్‌రావు వెల్లడి

సాక్షి, కరీంనగర్:

ఈ సమావేశాల్లో ప్రధానంగా జిల్లాలో ఇటీవలి పరిణామాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం, పెండింగ్ పథకాల పూర్తి తదితర అంశాలపై చర్చించారు. ప్రతీ నియోజకవర్గంలో కనీసం 30–50 కిలోమీటర్ల

- మిగతా 2లో▸

జిల్లాకు నర్సింగ్ కాలేజీ

రూ.36.45 కోట్లతో ఏర్పాటు • జీవోఎంఎస్ 150 జారీ

వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం



సిరిసిల్ల: జిల్లాకు నర్సింగ్ కాలేజీ మంజూరు చేస్తూ రాష్ట్రప్రభుత్వం శనివారం జీవోఎంస్ నంబరు 150 జారీ చేసింది. నాలుగేళ్ల బీఎస్సీ నర్సింగ్ కోర్సులతో డిగ్రీ అందుబాటులోకి రానుంది. వంద సీట్లతో వచ్చే ఏడాది కాలేజీని ప్రారంభించనున్నారు. కళాశాల భవన నిర్మాణం, సిబ్బంది, మౌలిక వసతుల కల్పనకు రూ.36.45 కోట్లు కేటాయిస్తూ.. ప్రభుత్వ కార్యదర్శి రాజేశ్‌తివారీ ఆదేశాలు ఇచ్చారు. సిరిసిల్ల ప్రాంతంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటుతో వైద్యవిద్య వ్యాప్తికి అవకాశం ఏర్పడుతుంది. గ్రామీణ విద్యార్థినులు బీఎస్సీ నర్సింగ్ కోర్సులు చదివేందుకు వీలుంటుంది. సిరిసిల్ల ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్‌శాఖ మంత్రి కె.తారకరామారావు ప్రత్యేక చొరవతో నర్సింగ్ కాలేజీ మంజూరైంది. 2018–2019 విద్యా సంవత్సరంలో సిరిసిల్లలో నర్సింగ్ కాలేజీని ఏర్పాటు చేయనున్నారు. కాళోజీ నారాయణరావు వైద్యవిజ్ఞాన సంస్థ, వరంగల్ పరిధిలో కాలేజీ కొనసాగుతుంది. ఈమేరకు రాష్ట్ర కుటుంబ సంక్షేమ, వైద్య, ఆరోగ్యశాఖ జీవో జారీ చేసింది.

మాతాశిశు సంరక్షణ కేంద్రం మంజూరు..

సిరిసిల్లఎడ్యుకేషన్: జిల్లాకు మాతాశిశు సంరక్షణ కేంద్రం మంజూరు చేస్తూ జాతీయ ఆరోగ్య మిషన్ అనుమతులిచ్చిందని కరీంనగర్ ఎంపీ బి.వినోద్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు రూ.13 కోట్లతో ఆస్పత్రి ఏర్పాటు చేస్తారని, అనువైన స్థలం పరిశీలించాలని కలెక్టర్‌కు సూచించారని పేర్కొన్నారు. వారంరోజుల్లో మంత్రి కేటీఆర్ ఆస్పత్రి ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు.







జిల్లావ్యాప్తంగా భారీవర్షాలు

- బోయినపల్లిలో అత్యధికంగా 14.8మి.మీ.
- గంభీరావుపేటలో అత్యల్పంగా 5.2 మి.మీ.

వర్షపాతం వివరాలు(మి.మీ.లలో)

చందుర్తి	9.8	ఎల్లారెడ్డిపేట	7.2
బోయినపల్లి	14.8	గంభీరావుపేట	5.2
వేములవాడ	13.4	ముస్తాబాద్	6.8
సిరిసిల్ల	10.2	ఇల్లంతకుంట	6.8
కోనరావుపేట	7.4		


సిరిసిల్లలో కురుస్తున్న వర్షం

సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా శనివారం ముసురు వర్షం కురుసింది. శుక్ర వారం రాత్రి నుంచే జిల్లా అంతటా వానలు కురుస్తున్నాయి. సిరిసిల్ల పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జనజీవనానికి ఆటంకం ఏర్పడింది. స్కూల్‌కు వెళ్లే పిల్లలు ఇబ్బందిపడ్డారు. జిల్లా అంతటా వర్షం కురుస్తూనేఉంది. సిరిసిల్ల కొత్త బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సు మరో బస్సుకు సైడ్ ఇవ్వబోయి దిగబడింది. బస్సును బయటికి తీసేందుకు ఆర్టీసీ అధికారులు ఇబ్బందులు పడ్డారు.

వేములవాడలో మోస్తరు వర్షం

వేములవాడ: పట్టణంలో శనివారం ఉదయం నుంచీ వర్షం కురుస్తూనే ఉంది. సాయంత్రం భారీవర్షం కురవడంతో రైతులు, స్థానికులు సంబరపడిపోయారు. గత కొద్ది రోజులుగా వర్షాల కోసం ఎదురుచూస్తున్న క్రమంలో శుక్ర, శనివారాల్లో కురిసిన వర్షానికి అందరూ ఊపిరి పీలుచకున్నారు.

ప్రగతి పరుగులు పెట్టాలి..

▶మొదటిపేజీ తరువాయి

మేర కొత్తగా పంచాయతీరాజ్ రోడ్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. 13 నియోజకవర్గాల్లో మంజూరైన డబుల్ బెడ్‌రూమ్‌లను 2018 ఆఖరుకల్లా పూర్తి చేయాలని చర్చ జరుగగా.. అందరి సూచన మేరకు పూర్తి చేసే బాధ్యతలను ఈటల రాజేందర్ తీసుకున్నారు. శాసనసభ్యుల నిధుల కింద కేటాయించే రూ.5 కోట్ల నుంచి ప్రతీ నియోజకవర్గంలో కుల, మహిళ సంఘాలకు భవనాలు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రజాప్రతినిధులు నియోజకవర్గాల్లోని ప్రతీ గ్రామంతో, ప్రజలతో టచ్‌లో ఉండాలని, వారంలో ఐదు రోజులు గ్రామాల్లో తిరిగేలా ప్లాన్ చేసుకోవాలని మంత్రులు ఈటల రాజేందర్, కేటీఆర్ సూచించారు. ఇకముందు ఉమ్మడి జిల్లాలో జరిగే అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రగతిపై ఒక్కో నియోజకవర్గంలో ఒక్కోసారి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితర ప్రజాక్షపతినిధుల సమీక్ష ఉంటుందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై దూకుడు పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. బంగారు తెలంగాణ సాధన లక్ష్యంగా సీఎం కేసీఆర్ అనేక పథకాలను అమలు చేస్తుండగా, వాటి కొనసాగింపులో కీలకమైన పాత్ర పోషిద్దామని నిర్ణయం తీసుకున్నారు. సాయంత్రం ఆరున్నర గంటల వరకు ఈ సమావేశం జరిగింది.

22 నుంచి కాళేశ్వరంపై ప్రజాభిప్రాయ సేకరణ..

మినిస్టర్స్ క్వార్టర్స్‌లో రెండో దఫాగా సమావేశం మంత్రి హరీష్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణకు జీవనాడిలాంటి ప్రాజెక్టు కాళేశ్వరం, ఆ ప్రాజెక్టు ఆధారంగా మొదలెట్టే ఎస్సారెస్పీ పునరుజ్జీవం తదితర సాగునీటి పథకాలను ఏడాదిలో పూర్తి చేయనున్నామని ఈ సందర్భంగా హరీష్‌రావు పేర్కొన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలో ఎలాంటి అడ్డంకులు ఎదురుకాకుండా ఆయా ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. ఎల్లంపల్లి శ్రీపాదసాగర్, మిడ్‌మానేరు, వరదకాల్వ, ఎస్సారెస్పీ ప్రధాన కాల్వల ఆధునికీకరణ తదితర అంశాలపైనా చర్చించినట్లు తెలిసింది. కాగా.. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఈనెల 22 నుంచి 26 వరకు ఆ ప్రాజెక్టు పరిధిలోని అన్ని జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్నట్లు చెప్పారు. మొదటగా కరీంనగర్ నియోజకవర్గం రేకుర్తిలో 22న ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాల్లో మంత్రులు ఈటల రాజేందర్, కేటీఆర్‌తోపాటు నిజామాబాద్, పెద్దపల్లి ఎంపీలు కల్వకుంట్ల కవిత, బాల్క సుమన్, సాంస్కృతిక సారథి రసమయి బాలకిషన్, జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎమ్మెల్సీలు పాతూరి సుధాకర్‌రెడ్డి, నారదాసు లక్ష్మణ్‌రావు, భానుప్రసాద్‌రావు, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, బొడిగె శోభ, దాసరి మనోహర్‌రెడ్డి, సోమారపు సత్యనారాయణ, వొడితెల సతీష్‌రావు, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, పుట్ట మధు, జగిత్యాల ఇన్‌చార్జి డాక్టర్ సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

కలెక్టర్‌కు కొదురుపాకవాసుల వినతిపత్రం

బోయినపల్లి(చొప్పదండి): కొదురుపాక ఆర్ అండ్ ఆర్ కాలనీలో నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఏసీ జేఏసీ ఉత్తర తెలంగాణ కన్వీనర్ చెన్నమనేని పురుశోత్తమరావు, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జూలపల్లి శ్రీనివాస్ కోరారు. ఈమేరకు నిర్వాసితులతో కలిసి శనివారం కలెక్టర్ కృష్ణభాస్కర్‌ను జిల్లా కేంద్రంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. పునరావాసకాలనీలో తూర్పువైపు విద్యుత్‌స్తంభాలు వేయడంతో పడమర వైపు ప్లాట్లు వచ్చిన నిర్వాసితులు ఇళ్లు నిర్మించుకుంటే విద్యుత్ తీగలు అడ్డుగా వస్తున్నాయన్నారు. స్తంభాలను పడమర వైపు మార్చాలని కోరారు. కాలనీలో ఇప్పటి వరకు ఒక్క దేవాలయం సైతం నిర్మించలేదన్నారు. బండరాళ్లతో నివాసయోగ్యం కాకుండా ఉన్న స్థలం దేవాలయాలకు కేటాయించి ఆలయాలను నిర్మించాలని వారు కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

రహదారుల విస్తరణ అనివార్యం

ఎమ్మెల్యే రమేశ్‌బాబు


ఎమ్మెల్యే రమేశ్

వేములవాడ: పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా పట్టణంలో రహదారుల విస్తరణ అనివార్యమని ఎమ్మెల్యే రమేశ్‌బాబు అన్నారు. రాజన్న ఆలయ అతిథి గృహంలో శనివారం అధికారులతో సమావేశమయ్యారు. రోడ్ల అభివృద్ధికి వీటీడీఏ ద్వారా రూ.22 కోట్లు వెచ్చించేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిందన్నారు. ఈ నిధులు వెచ్చించి అమరవీరుల స్థూపం–పోలీస్‌స్టేషన్ వరకు 70 అడుగుల వెడల్పుతో రోడ్డు విస్తరిస్తామని చెప్పారు. సెంట్రల్ లైటింగ్ సిస్టం అందుబాటులోకి తెచ్చి, సుందరీకరణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. త్వరలోనే శృంగేరి పీఠాధిపతుల అనుమతులపై చర్చించాక రాజన్న ఆలయ రెండోప్రాకారం పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. ఈసమావేశంలో చైర్‌పర్సన్ నామాల ఉమ, టౌన్‌ప్లానింగ్ అధికారులు అంజయ్య, తేజస్విని, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ
జిల్లా కార్యాలయము, కరీంనగర్

లేఖ సంఖ్య: పి.డి.ఎ.స్. 2/Movt./ఎఫ్.జి./Stage-II/2017-18 తేది: 19-08-2017

టెండరు ప్రకటన (స్టేజ్ - II)

తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, జిల్లా కార్యాలయము, కరీంనగర్ వారు క్రింద తెలిపిన (4) మండల స్థాయి గోదాముల నుండి మరియు CWC, SWC, BUFFER GODOWNS మరియు వివిధ గోదాముల నుండి సంబంధిత మండలములలో గల చౌక ధరల దుకాణములకు బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకులు, MDM RICE MLS POINTS నుండి పాఠశాలల వరకు రవాణా చేయుటకు 2017-18 సంవత్సరమునకు అనగా 01-09-2017 నుండి 31-03-2017 వరకు గాను ఫ్లాట్ రేట్ ప్రకారము క్వింటాలు ఒక్కంటికి దూరంతో సంబంధం లేకుండా ఈ దిగువ తెలుపబడిన MLS POINTS కు టెండర్లు కోరుచున్నారు.

మండల స్థాయి గోదాములు

1) కరీంనగర్ 2) చొప్పదండి 3) హుజురాబాద్ మరియు 4) జమ్మికుంట

ఆసక్తి గలవారు టెండరు ఫారములు (బదిలీకి వీలులేని) మరియు నియమ నిబంధనలకు రూ॥ 2000/- (తిరిగి చెల్లించబడనివి) చొప్పున జిల్లా మేనేజర్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, కరీంనగర్ గారి పేరు మీద D.D. చెల్లించి అన్ని పని దినములలో పొందవచ్చును. టెండరు ఫారముతో పాటు క్రింద తెలిపిన పట్టిక ఆధారంగా నిర్ణయించిన EMD ని District Manager, TSCSCL Karimnagar వారి పేరున D.D. తీసి టెండరు ఫారములతో జతపరచవలెను. MLS Point వారిగా కేటాయించబడిన మండలాలు, EMD సెక్యూరిటి డిపాజిట్‌లు మరియు బ్యాంకు గ్యారంటీ వివరాలు క్రింద తెలియపరచడమైనది.

Sl. No.	Name of the MLS Point	Mandals Attached	Allotment of Essential Commodities at MLS Point	EMD Security Deposit & Bank Guarantee Details
1.	Karimnagar	1) Karimnagar Rural 2) Karimnagar Urban 3) Manakondur 4) Thimmapur 5) Ganneruvaram 6) Kothapally 7) Chigurumamidi	Above 800 MTs.	EMD Rs. 1,00,000/- SD Rs. 2,50,000/- BG Rs. 3,50,000/-
2.	Choppadandi	1) Choppadandi 2) Gangadhara 3) Ramadugu	Above 800 MTs.	EMD Rs. 1,00,000/- SD Rs. 2,50,000/- BG Rs. 3,50,000/-
3.	Huzurabad	1) Huzurabad 2) Shankarapatnam 3) Saidapur	Above 800 MTs	EMD Rs. 1,00,000/- SD Rs. 2,50,000/- BG Rs. 3,50,000/-
4.	Jammikunta	1) Jammikunta 2) Veenavanka 3) Ellandakunta	Above 800 MTs	EMD Rs. 1,00,000/- SD Rs,. 2,50,000/- BG Rs.3,50,000/-

పైన తెలిపిన MLS POINT వారిగా కేటాయించిన మండలాలు MLS POINTల పునర్విభజన తరువాత మండలాలు పెరుగవచ్చును లేదా తరుగవచ్చును.

టెండరులో పాల్గొనే టెండరుదారులు కనీసం (3) స్వంత వాహనాలు కలిగి ఉండి మొత్తం 30 టన్నుల కెపాసిటీ కలిగి ఉండి అదనంగా (3) వాహనాలు అద్దెకు (Hired Vehicles) 30 టన్నులు కెపాసిటీ ఉండవలెను. అద్దె వాహనములకు లీజ్ అగ్రిమెంట్ జతపరచవలెను.

పైన తెలిపిన సెక్యూరిటీ డిపాజిట్ మరియు బ్యాంకు గ్యారంటీ ఇచ్చు స్థోమత కలవారే టెండరు వేయవలెను.

ప్రతి టెండరుదారులు టెక్నికల్ టెండరు మరియు ఫైనాన్స్ టెండరు వేరు వేరుగా దాఖలు చేయవలెను. టెండరు దాఖలు చేయుటకు ముందు నియమ నిబంధనలకు అనుగుణంగా పరిశీలించుకోగలరు.

టెండరు వివరములు :

టెండరు ఫారముల అమ్మకము	టెండరు దాఖలు	టెండరు తెరుచు తేది
తేది: 21-08-2017 ఉ॥ 10-30 ని॥ నుండి తేది: 26-08-2017 సా॥ 5-00 గం॥ల వరకు	తేది మరియు సమయం తేది: 28-08-2017 మ॥ 2-00 గం॥ల వరకు	తేది: 29-08-2017 సా॥ 4-00 గం॥లకు
జిల్లా మేనేజరు తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, కరీంనగర్ ఆఫీసులో లభించును (DM ఆఫీసు)	జిల్లా మేనేజరు, తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, కరీంనగర్ ఆఫీసులో (DM ఆఫీసు)	జాయింట్ కలెక్టర్ కరీంనగర్ గారి ఛాంబర్ యందు

టెండరు వేయుటకు ఏమైనా సందేహములు ఉన్నచో వాటి కొరకు జిల్లా మేనేజరు కరీంనగర్ గారి కార్యాలయములో సంప్రదించగలరు. ఫోన్ నెం. 7995050738, 9849710210.

Sd/- **Joint Collector & EOED**
TSCSCL, KARIMNAGAR

నాగార్జున యూనివర్సిటీ CODE:191
B.Li.Sc, M.Li.Sc, M.S.W
BA (All), B.Com, B.Sc
M.Sc (All), MA (All), M.Com. EXAMS: DEC-2017
స్కాలర్స్ స్టడీ సెంటర్
JGL: 8185801313, 9848682906
వేదశ్రీ ACADEMY KARIMNAGAR 7287925821

CATEGORY - B ADMISSION NOTIFICATION - MBA, MCA

Applications in to MBA, MCA I Year for the Academic Year 2017-18 under B-Category are invited from the eligible candidates, for the following courses.

VAAGESWARI COLLEGE OF ENGINEERING
(Approved by AICTE, New Delhi, Affiliated to JNTUH, Hyderabad)
Beside LMD Police Station, Ramakrishna Colony, Karimnagar - 505481
Mobile: 9502588609, 9701542244, www.vgsek.ac.in, email: s4.principal@gmail.com

Course	MBA	MCA
Intake	60	60
B-Category	18	18

VGSE COLLEGE CODE

VAAGESWARI INSTITUTE OF MANAGEMENT SCIENCES
(Approved by AICTE, New Delhi, Affiliated to JNTUH, Hyderabad)
Beside LMD Police Station, Ramakrishna Colony, Karimnagar - 505481
Mobile: 9440386196, 9701542244, www.vimsk.ac.in, email: 2eprincipal@gmail.com

Course	MBA
Intake	180
B-Category	54

VGKR COLLEGE CODE

Application can be downloaded from the college website or can collect from the Principal Office in all working Hours at FREE of Cost. The filled in Application along with necessary Enclosures should reach concerned Principal Office on or before 28-08-2017. The Admissions will be made as per the Orders of the Government of Telangana and guidelines issued by Competent Authority. For Fee details and updates please visit college website.

Secretary & Correspondent

కోతిని మింగిన కొండచిలువ

జగిత్యాలక్రైం: మానవజాతి ఆకారంతోనే వికృతచేష్టలు చేసే కోతి హఠాత్తుగా కొండచిలువ కంటపడటంతో అది కోతిని మింగేసిన సంఘటన జగిత్యాల మండలం వెల్దుర్తి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. వెల్దుర్తి గ్రామ శివారులోని జాబితాపూర్ ఊర చెరువు పక్కన ఓ భారీ కొండచిలువ కోతిని మింగి అస్వస్థతతో రోడ్డు పక్కన ఉండటం గ్రామస్తులు కంట పడింది. ఆందోళన చెందిన వారు కొండచిలువను చంపగా దాని కడుపులోంచి కోతి బయటపడటంతో గ్రామస్తులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.



కొండచిలువ మృతి తర్వాత బయటపడ్డ కోతి మృతదేహం

‘ఉపకారం’ అందేనా..?

- ఈ పాస్‌లో కనిపించని కాలేజీలు
- పదిరోజుల్లో ముగియనున్న గడువు
- ఇంకా అందని అనుబంధ ఉత్తర్వులు
- శాతవాహన యూనివర్సిటీ పరిధిలో 180 కాలేజీలు
- ఈపాస్‌లో దరఖాస్తు చేసినవి 62
- ఉపకార వేతనాలకు గండమే...



సిరిసిల్లకల్చరల్: శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న పలు కళాశాలల్లో విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఉపకార వేతనాలకు సంబంధించిన దరఖాస్తుల గడువు మరో పది రోజుల్లో ముగుస్తోంది. ఆయా ఇంటర్నెట్ కేంద్రాల్లో స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు వెళ్తున్న విద్యార్థులకు తాము చదువుతున కాలేజీ అసలు ఈ పాస్‌లో నమోదు చేసుకోనే లేదని సమాధానమిస్తున్నారు. దీంతో ఆయా కాలేజీల విద్యార్థులు దిక్కుతోచని పరిస్థితిలో పడిపోతున్నారు. అప్రమత్తమైన అధికార యంత్రాంగం ప్రస్తుత విద్యాసంవత్సరం జూన్ 20 నుంచే ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పిస్తూ ఆగస్టు 30ని తుది గడువుగా ప్రకటించింది.

అందిన దరఖాస్తులు ఇవీ...

ఇప్పటివరకు వివిధ కేటగిరీల్లో 2017– 18 విద్యాసంవత్సరానికి ఒక్కరు కూడా దరఖాస్తు చేసుకోలేదు. కారణం ఈ పాస్‌లో కాలేజీ పేరు కనిపించకపోవడం. రెన్యువల్ కూడా సగం మందే ఉన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2183 మంది రెన్యువల్ చేసుకున్నారు. జగిత్యాలలో 5825 మంది అర్హులు కాగా 2690, పెద్దపెల్లిలో 4660 అర్హులు కాగా 2227, కరీంనగర్‌లో 11629 మంది అర్హత సాధిస్తే 9456 మంది రెన్యువల్ చేస్తున్నారు.

అందని అనుబంధ గుర్తింపు ఉత్తర్వులు

యూనివర్సిటీ పరిధిలో నడుస్తున్న కళాశాలలు తప్పనిసరిగా అనుబంధ గుర్తింపును పొంది ఉండాలి. సంబంధిత ఉత్తర్వుల ఆధారంగానే ఈ పాస్‌లో నమోదుకు అవకాశం ఉంటుంది. వర్సిటీ పరిధిలో వివిధ కోర్సులతో నడుస్తున్న డిగ్రీ, పీజీ, బీఈడీ కళాశాలలు 180 ఉన్నాయి. వీటిలో శుక్రవారం సాయంత్రం నాటికి కేవలం 62 కళాశాలలు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకున్నాయి.అడ్మిషన్ల ప్రక్రియ పైనే శ్రద్ధ వహించిన యాజమాన్యాలు, వర్సిటీలో సిబ్బంది కొరత తదితర కారణాలు అనుబంధ గుర్తింపు ప్రక్రియను ఆలస్యానికి కారణమవుతోంది.ఈ పాస్‌లో గడువు పెంచితే తప్ప శాతవాహన వర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు ఉపకార వేతనాలు అందే అవకాశం లేదు.

మంచినీళ్లు అడిగారు.. బంగారం ఎత్తుకెళ్లారు

- గాయమైందంటూ వచ్చి చైన్‌స్నాచింగ్
- వృద్ధురాలి మెడలోంచి మూడున్నర తులాల గొలుసు అపహరణ




మల్లమ్మ

జమ్మికుంట(హుజూరాబాద్): జమ్మికుంట పట్టణంలో శనివారం తెల్లవారు జామున్నే చైన్‌స్నాచర్స్ రెచ్చిపోయారు. మోకాలికి గాయం అయ్యిందని, మంచినీళ్ల కావాలని నమ్మించి వృద్ధురాలి మెడలోంచి మూడున్నర తులాల బంగారు గొలుసు అపహరించారు.బాధితురాలి వివరాల ప్రకారం... పట్టణంలోని కృష్ణకాలనీకి చెందిన వట్టెపల్లి మల్లమ్మ (70) శనివారం ఉదయం ఆరుగంటల సమయంలో ఇంటివాకిట్లో ముగ్గువేస్తోంది. అసమయంలో ఇద్దరు వ్యక్తులు బైక్‌పై ఆమె వద్దకు వచ్చారు. వాకింగ్‌కు వెళ్లి కిందపడ్డామని, మోకాలుకు గాయం అయిందని ఒకవ్యక్తి వృద్ధురాలికి చూపించారు. మందుగోలి వేసుకుంటానంటూ మంచినీళ్లు కావాలని కోరాడు.నమ్మిన మల్లమ్మ ఇంట్లోంచి వాటర్‌బాటిల్ తీసుకొచ్చింది. మినరల్ వాటర్ తాగనని, చెంబులో నీళ్లు తీసుకురమ్మని చెప్పాడు. సరేనని మల్లమ్మ ఇంట్లోకి వెళ్తున్న సమయంలో ఇద్దరిలో ఒక వ్యక్తి వెనుక నుంచి వెళ్లి మెడలో ఉన్న బంగారు గొలుసు లాగాడు. అప్పటికే బైక్‌పై కూర్చున్న మరోవ్యక్తితో కలిసి చేతికి వచ్చిన మూడున్నర తులాల పుస్తెలతాడుతో ఉడాయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు దొంగల కోసం గాలించారు. దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సెల్ టవర్ ఎక్కిన యువకుడు

- భార్యను కాపురానికి పంపించాలని డిమాండ్
- పెద్దలింగాపూర్‌లో ఘటన



టవర్‌పైన గోవర్ధన్

ఇల్లంతకుంట(మానకొండూర్): తన భార్యను కాపురానికి పంపించాలనే డిమాండ్‌తో ఓ యువకుడు సెల్ టవర్ ఎక్కి ఆందోళనకు దిగాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్‌లో శనివారం ఈఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. పయ్యావుల గోవర్ధన్(25) దాచారం గ్రామానికి చెందిన సుమలతను నాలుగు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. మూడు నెలలపాటు ఇద్దరూ బాగానే ఉన్నారు. సుమలత అస్వస్థతకు గురవడంతో ప్రైవేట్ వైద్యుడి వద్ద పరీక్షించగా గర్భివతి అని తేలింది. గోవర్ధన్ జ్వరం మాత్రలని అబార్షన్ మాత్రలు ఇవ్వడంతో సుమలత అస్వస్థతకు గురైంది. అప్పటి నుంచి ఇద్దరి మధ్యల గొడవలుకాగా పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ నిర్వహించారు. దీంతో సుమలత పుట్టింటికి వెళ్లింది. తన భార్య తనకు కావాలంటూ శనివారం గోవర్ధన్ సెల్‌టవరెక్కి మూడున్నర గంటలపాటు ఆందోళన చేశాడు. సంఘటనా స్థలానికి ఎస్సై లక్ష్మారెడ్డి చేరుకుని సుమలతను అక్కడకు రప్పించాడు. గోవర్ధన్‌తో కలిసి ఉంటానని సుమలత చెప్పడంతో టవర్‌దిగి ఆందోళన విరమించాడు. అనంతరం పోలీసులు ఇద్దరికి కౌన్సెలింగ్ నిర్వహించారు.


దొంగ అరెస్టు.. 15గ్రాముల బంగారం స్వాధీనం

కరీంనగర్‌క్రైం:కరీంనగర్‌లో చోరీలు చేస్తున్న దొంగను అరెస్టు చేసి అతడి నుంచి 15 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు. టుటౌన్ ఇన్‌స్పెక్టర్ మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం. ఉత్తర్‌ప్రదేశ్ అగ్‌సండ్ గ్రామానికి చెందిన ఎండీ నఫిస్(26) కరీంనగర్‌లోఎంబ్రాయిడరీ పని చేస్తున్నాడు.జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలని చోరీలు చేయడానికి నిర్ణయించుకున్నాడు. ఈనెల 13న జ్యోతినగర్‌లోని కుర్మవాడకు చెందిన కర్రె పోచమల్లమ్మ(70) మెడలోని 15 గ్రాముల బంగారుగొలుసు లాక్కుని పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. శనివారం మంకమ్మతోటలో సీఐ మహేశ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో అనుమానస్పదంగా కనిపించిన నఫిస్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా చోరీ చేసిన విషయం ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి 15 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు.

ఆర్టీఏ దాడులు

అల్గునూర్(మానకొండూర్):ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 20రోజులుగా ఆర్టీఏ దాడులు కొనసాగుతున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెలవారుజాము వరకు 5 ఓవర్‌లోడ్ వాహనాలు పట్టుకున్నట్లు ఇన్‌చార్జి డీటీసీ వినోద్‌కుమార్ తెలిపారు. ఇందులో 3 ఇసుక, 1 ఇటుక, 1కంకర వాహనాలు ఉన్నట్లు వివరించారు. ఇప్పటి వరకు 160 వాహనాలు పట్టుకున్నట్లు తెలిపారు. వీటి నుంచి 30 లక్షల పైగా ఆదాయం వచ్చినట్లు సూచించారు. ఏఎం వీఐలుశోభన్ బాబు,రమేష్‌బాబు ఉన్నారు.

రైలు ఢీకొని 58 గొర్రెలు మృతి



రైల్వేట్రాక్ పక్కన గొర్రెల కళేబరాలు

రామగుండం: పెద్దపల్లి జిల్లా రామగుండం– రాఘవపూర్ రైల్వేస్టేషన్ల మధ్య బసంత్‌నగర్ ఫ్లైఓవర్ సమీపంలో శనివారం గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో 58 గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందినట్లు రైల్వే అధికారులు తెలిపారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) అధికారులకు రైలు సిబ్బంది ఆలస్యంగా సమాచారం ఇచ్చినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల వివిధ గ్రామాలకు చెందిన గొర్రెలకాపరులు అనేక గ్రామాల్లో మందలు పెడుతున్నారు. ఈ క్రమంలోనే మేత కోసం వెళ్లగా.. ఈ దుర్ఘటన జరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. విషయం తెలుసుకున్న రైల్వేసిబ్బంది హుటాహుటిన వెళ్లి ద్విచక్రవాహనంపై చనిపోయిన గొర్రెలను తెచ్చుకోవడం గమనార్హం.

గాయపడ్డ వ్యక్తి మృతి

పెగడపల్లి(ధర్మపురి):మండలంలోని మద్దులపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఈరబోయిన వేణు(20) మృతి చెందినట్లు ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. మండలంలోని ఏడుమోటలపల్లి గ్రామానికి చెందిన వేణు, అదే గ్రామానికి చెందిన ప్రశాంత్ కలిసి శుక్రవారం సమీపంలోని ఆరవెల్లి గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్లారు. రాత్రి తిరిగి వసున్న క్రమంలో మద్దులపల్లి ఎక్స్‌రోడ్డు సమీపంలో ఆగి ఉన్న ద్విచక్ర వాహనానికి ఢీకొట్టారు. ప్రమాదంలో వేణు తీవ్రంగా గాయపడగా, ప్రశాంత్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఇద్దరిని కరీంనగర్‌కు తరలించారు. వేణు పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి తండ్రి రాజయ్య ఇచ్చిన ఫిర్యాదుతో శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

యువతి అదృశ్యం

పాలకుర్తి(రామగుండం):మండలంలోని జయ్యారం గ్రామపంచాయతీ పరిధిలోని గుడిపల్లి గ్రామానికి చెందిన తన్నీరు మానస(19) మూడు రోజుల క్రితం అదృశ్యమైంది. ఈ మేరకు శనివారం బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. మానస పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేటు కళాశాలలో డిగ్రీ చదువుతోంది. ఈనెల 16న ఇంటి నుంచి వెళ్లిన సదరు యువతి తిరిగి రాలేదు.యువతి తండ్రి తన్నీరు ఓదెలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

వివాహిత అదృశ్యం

ఓదెల(పెద్దపల్లి): పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌పరిధిలోని కనగర్తి గ్రామానికి చెందిన సన్నాయిటెంకం అక్షిత అనే వివాహిత శుక్రవారం మధ్యాహ్నం అదృశ్యమైనట్లు ఇన్‌చార్జి ఎస్సై దేవేందర్ తెలిపారు. పెద్దపల్లిలో తన అత్తారింటికి వెళ్తానని చెప్పి ఇంట్లోనుంచి బయలుదేరిన అక్షిత అక్కడికి చేరుకోకపోవడంతో తండ్రి ముత్యాల శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పెర్కొన్నారు.

వృద్ధురాలిపై లైంగికదాడికి యత్నం

- పంచాయితీ నిర్వహించిన ఆరుగురిపై కేసు

వీణవంక(హుజూరాబాద్): మండల కేంద్రానికి చెందిన ఓ వృద్ధురాలు(70)పై అదే గ్రామానికి చెందిన కమిండ్ల ప్రసాద్ లైంగికదాడికి యత్నించడంతో శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై దామోదర్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 15న బాధితురాలు ఇంటి వద్ద ఒంటరిగా ఉంది. ప్రసాద్ ఇంట్లోకి వెళ్లడంతో కేకలు వేసింది. దీంతో అక్కడి నుంచి పారిపోయాడు. అయితే ఈ విషయం బయటకు పొక్కకుండా ఉండేందుకు ఆరుగురు పెద్దమనుషులు పంచాయితీ నిర్వహించి రాజీకి యత్నించారు. విషయం తెలుసుకున్న బాధితురాలి బంధువు ఓరెం ఆగయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు బాధితురాలిని విచారించారు. అనంతరం నిందితుడు ప్రసాద్, పంచాయితీ నిర్వహించిన ఆరుగురు పెద్దమనుషులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవులు, పశ్చిమ తీరప్రాంతాలు, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్థాన్, మధ్య, తూర్పు భారతదేశంలోని ఇతరప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

గుంటూరు/కరీంనగర్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

28.2°/24.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర


W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 జ్యాక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి



మూవీస్ నౌ
ఉ.08.30 సిండ్రెల్లా
ఉ.10.35 టాయ్ స్టోరీ
మ.03.05 బిగ్ హీరో 6
సా.07.15 మోడరన్ టైమ్స్
రా.09.00 యాంట్-మ్యాన్




హెచ్‌బీవో
ఉ.06.00 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్
సా.06.17 ద డార్క్ నైట్
రా.09.00 పాన్



స్టార్ మూవీస్
ఉ.06.15 బ్యాటిల్ ఎర్త్
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్
మ.01.57 మేజ్ రన్నర్
సా.04.36 హోమ్ అలోన్ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యాసిల్



మా మూవీస్
ఉ.07.00 బిగ్‌బాస్ మారథాన్
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్



జీ సినిమా
ఉ.07.59 ఫైటర్ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్ జాట్
మ.01.37 హమ్ ఆప్‌కే హై కౌన్
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్
రా.09.00 సింగ్ ఈజ్ బ్లింగ్

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు
సేవలు		
సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు




వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో శనివారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	16	750
నందీశ్వర సాధారణ	14	350
రాజేశ్వరపురం ఏసీ	02	750
రాజేశ్వరపురం సాధారాణ	03	350
లక్ష్మీగణపతి	10	250
పార్వతీపురం స్పెషల్	11	500
పార్వతీపురం సాధారణ	12	200
శివపురం	20	150
శంకరపురం	30	50

పులిహోరా, లడ్డూ ప్రసాదం, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి. –వేములవాడ



చికెన్ ధరలు

లైవ్ కోడి	:	80	బోన్‌లెస్	:	350
చికెన్	:	120	మటన్ కిలో	:	500
స్కిన్‌లెస్	:	160			- కరీంనగర్

లీగల్ పాయింట్

అసైన్డ్ భూముల క్రయవిక్రయాలు చెల్లవు

జగిత్యాలజోన్: భూమిలేని నిరుపేదలకు వ్యవసాయ భూములు, ఇళ్ల స్థలాలను ప్రభుత్వాలు ఉచితంగా ఇస్తుంటాయి. అయితే వాటిని ఇతరులకు అమ్ముతున్నారు. దీంతో 1977లో ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ భూముల (బదలాయింపు నిషేధ)చట్టంతోపాటు ఈ చట్టానికి 2007లో కొన్ని సవరణలు తీసుకొచ్చింది. ఈనేపథ్యంలో అసైన్డ్ భూముల చట్టానికి సంబంధించిన పలు విషయాలను పెద్దపల్లి బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది మేకల మల్లేశంయాదవ్ (98484 10489) వివరించారు.



మల్లేశంయాదవ్

అసైన్డ్ భూమి అంటే...

భూమిలేని పేదలకు ప్రభుత్వం ఇచ్చిన భూమిని అసైన్డ్ భూమిగా పిలుస్తారు. దాన్ని ఇతరులకు అన్యాక్రాంతం చేస్తే చెల్లదు. అంటే అసైన్డ్‌చేసిన భూములు విక్రయించడం, బహుమతిగా ఇవ్వడం, మార్పిడి చేసుకోవడం, తనఖా పెట్టడం, కౌలుకు ఇవ్వడం, మరే విధమైన లావాదేవీలు జరపడం నిషేధం. అయితే సదరు భూములకు సంబంధించి వీలునామా రాయడం మాత్రం అన్యాక్రాంతంగా పరిగణింపబడదు. తెలిసీతెలియక అసైన్డ్ భూమిని ఇతరులకు బదలాయించినా వారికి యజమాన్య హక్కులు ఏర్పడవు.

వంశపారంపర్యంగా అనుభవించాల్సిందే..

అసైన్డ్ చేయబడిన భూమిని వంశపారంపర్యంగా అనుభవించాలి. అతడి వారసులు సైతం ఎవరికీ బదలాయించడానికి వీల్లేదు. ఒక భూమిలేని పేదవ్యక్తికి ఇచ్చిన అసైన్డ్ భూమిని మరొక భూమిలేని పేదరైతు ప్రతిఫల పూర్వకంగా కొనుక్కుంటే ఇబ్బంది ఉండదు. కానీ ఆ భూమి అసైన్డ్ భూమి అని తెలిసి కొంటే మాత్రం భూమిలేని పేదవాడు ప్రతి ఫలం చెల్లించి కొనుగోలు చేసినా అది చెల్లకపోవడం గమనార్హం. అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను ఎప్పుడైనా, ఎన్ని సంవత్సరాలైనా తిరిగి స్వాధీనంచేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది.

అన్యాక్రాంతం అయితే...

అసైన్డ్ భూములు అన్యాక్రాంతం అయితే.. సదరుభూమి ఎవరి స్వాధీనంలో ఉందో తెలుసుకోవాలి. ఆ భూమి నుంచి అతడిని తొలగించి సదరు భూమిని స్వాధీనం చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. సదరు భూమి వాస్తవంగా ఎవరికి చెందిందో తెలుసుకుని ఆయనకు ఇంకా అర్హత ఉన్నట్లయితే తిరిగి స్వాధీనం చేయవచ్చు. లేదంటే అర్హతగల మరొకరికి



ఆసైన్డ్ భూములకు సంబంధించిన దృశ్యం

అసైన్డ్ చేయవచ్చు. ఈ చట్టం ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించి ప్రభుత్వం తీసుకునే చర్యలను నిషేధిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేయడానికి వీలులేదు. అయితే అన్యాక్రాంతమైన భూములను సర్కార్ స్వాధీనం చేసుకుని తిరిగి భూమి లేని పేదలకు పంచకుండా తన వద్దే ఉంచుకునేలా జనవరి 21, 2007లో ఈ చట్టానికి సవరణలు జరిగాయి.

రిజిస్ట్రేషన్ నిషేధం..

ఈ చట్టానికి 2007లో వచ్చిన సవరణ ప్రకారం.. తమ జిల్లా పరిధిలో భూమిలేని పేదలకు అసైన్డ్ చేయబడిన భూముల వివరాలతో కూడిన జాబితాను సంబంధిత రిజిస్ట్రేషన్ అధికారులకు అందించాలి. ఎప్పటికప్పుడు ప్రభుత్వం అసైన్డ్ చేసే భూముల జాబితాను పంపించాలి. రిజిస్ట్రేషన్ చట్టం–1908 ప్రకారం తమకు అందజేసిన అసైన్డ్ భూములపై హక్కులు కల్పించేందుకు దస్తావేజులను రిజిస్ట్రేషన్ అధికారులు రిజిష్టర్ చేయరాదు. కేంద్ర, రాష్ట్ర, స్థానిక సంస్థలకు, బ్యాంకులకు తనఖా పెట్టిన అసైన్డ్ భూములకు ఈ చట్టం వర్తించదు. అన్యాక్రాంతమైన అసైన్డ్‌భూములను ప్రభుత్వపరం చేస్తూ తహసీల్దార్ ఉత్తర్వులు ఇచ్చినప్పుడు, ఆ పైస్థాయి అధికారికి అప్పీలు చేసుకోవచ్చు.

అసైన్డ్ భూములను కొనుగోలు చేస్తే..

ఎవరైన వ్యక్తి అసైన్డ్ భూములను కొనుగోలు చేసినా, మరోలా ఆ భూములపై హక్కులు పొందినా ఆరునెలల వరకు జైలు శిక్ష లేక రెండు వేల రూపాయల జరిమానా లేదా రెండు విధించవచ్చు. అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకోకుండా అధికారుల విధులకు ఎవరైనా ఆటంకపరిస్తే ఆరునెలలవరకు జైలు శిక్ష, లేదా రూ.5వేల జరిమానా లేదా రెండు విధించవచ్చు. ఈ చట్టాన్ని అనుసరించి ఏ అధికారి అయిన చర్యలు తీసుకుంటే ఆ ప్రభుత్వ ఉద్యోగిపై సివిల్ కేసులు దాఖలు చేయరాదు. అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకునే సమయంలో ఎవరికైనా నష్టం కలుగవచ్చు. అంతమాత్రాన ఆ అధికారిపై కేసు దాఖలు చేయరాదు.

భవిష్యం

మేషం: పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

వృషభం: రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.



మిథునం: ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

కర్కాటకం: ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

సింహం: ఆదాయం అంతగా కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

కన్య: అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

తుల: చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగులకు అనుకూల సమయం. విందు వినోదాలు.

వృశ్చికం: కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

ధనుస్సు: కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.

మకరం: రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.

మీనం: దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు



చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
120	140



సిరిసిల్ల అద్దకం పరిశ్రమ ద్వారా 6 రాష్ట్రాలకు కాటన్ వస్త్రాలు ఎగుమతి అవుతున్నాయి. ఇక్కడ ఉత్పత్తి అయ్యే కాటన్ వస్త్రం పెట్టికోట్స్ తయారీకి పెట్టింది పేరు. 60 రకాల రంగుల్లో ఇక్కడ బట్ట ఉత్పత్తి అవుతుంది.

సిరిసిల్ల : 94402 43048, సిరిసిల్ల టౌన్ : 98488 64042, సిరిసిల్ల రూరల్ : 97053 46625, సిరిసిల్ల క్రైం/ ఎడ్యుకేషన్ : 92480 20207, గంభీరావుపేట : 95539 55669, ముస్తాబాద్ : 94400 26466, ఎల్లారెడ్డిపేట : 97053 46633, ఇల్లంతకుంట : 94401 15538, సిరిసిల్ల కల్చరల్ : 98855 35991

సిరిసిల్ల 28వ వార్డు...

వార్డు సమస్యలు.. కౌన్సిలర్ వాయిస్..



బురదమయమైన బి.వై.నగర్ రోడ్డు

సిరిసిల్ల: సిరిసిల్ల కార్మిక వాడల్లో ప్రజలు కష్టాల మధ్య జీవనం సాగిస్తున్నారు. మురికి వాడల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నామని చెబుతున్నా క్షేత్రస్థాయికి వరకు అవి చేరడం లేదు. పాలకుల నిర్లక్ష్యానికి, అధికారుల పట్టింపులేని తనానికి నిదర్శణంగా నిలుస్తోంది సిరిసిల్ల పట్టణంలోని 28వ వార్డు. బీ.వై.నగర్‌గా పిలువ బడే వార్డు స్లమ్ ఏరియాగా అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. మురుగు కాల్వలు, సిమెంట్ రోడ్లు, వీధిదీపాలు, మంచినీటి నల్లాలు లేక జనం ఇబ్బందులు పడుతున్నారు.

- 28వ వార్డులో 658 నివాసాలు, 1836 మంది ఓటర్లు, 2812 జనాభా ఉంది.
- కార్మిక క్షేత్రం కావడంతో రోడ్లు బురదమయంగా ఉన్నాయి. వర్షం పడితే నడువలేని స్థితికి చేరుతుంది.
- మూడు దశాబ్దాలుగా ఇల్లు కట్టుకుని జీవిస్తున్నా.. పట్టాలు లేక హక్కులు లభించడం లేదు. నివాసం ఉంటున్న వారికి పక్కాగా పట్టాలు ఇస్తామని, పేరు మార్పిడి చేస్తామని అధికారులు ఇచ్చిన హామీ నెరవేరలేదు.
- వీధి దీపాలు లేక రాత్రి వేళల్లో చీకట్లు కమ్ముకుంటున్నాయి. నల్లా కనెక్షన్లు లేవు. దీంతోజనం నీళ్ల కోసం ట్యాంకర్లపై ఆధారపడుతున్నారు.

మంత్రి కేటీఆర్ చొరవ చూపాలి



మా వార్డులో అభివృద్ధి పనులకు ఇటీవలే నిధులు మంజూరయ్యాయి. కానీ చాలా వీధుల్లో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, నల్లాలు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కౌన్సిల్‌లో చెప్పాను. వార్డులో చాలా సమస్యలు ఉన్నాయి. కౌన్సిల్ ద్వారా కొన్ని పనులు చేశారు. త్వరలో సిమెంట్ రోడ్లు, మురుగు కాల్వలు నిర్మించేందుకు కృషి చేస్తాను. మంత్రి కేటీఆర్ బీ.వై.నగర్ లాంటి ప్రాంతాల అభివృద్ధికి చొరవ చూపాలి.

– దార్ల సందీప్, 28వ వార్డు కౌన్సిలర్

సెల్ఫీ..



సిరిసిల్ల: సిరిసిల్ల ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్‌శాఖ మంత్రి కే.తారకరామారావు ఇటీవల సిరిసిల్లకు వచ్చినప్పుడు స్థానిక టీఆర్ఎస్ నాయకులు మంత్రితో సెల్ఫీ దిగేందుకు పోటీ పడ్డారు. సెల్ఫీ తీసుకునేందుకు ఇబ్బంది పడితే.. మంత్రి కేటీఆర్ స్వయంగా టీఆర్ఎస్ నేతల ఫోన్ తీసుకుని నేనే తీసి ఇస్తానంటూ సెల్ఫీ దిగి ఇచ్చారు. ఆ ఫొటోనే ఇది.

అందం.. ఆహ్లాదం..



- పూల తోటలతో.. ఉపాధికి బాట
- మానసిక వికాసానికి రె(మొ)క్కలు
- పట్టణంలో పూలమొక్కలకు భలే గిరాకీ

సిరిసిల్ల: ఇంటి ముందు పచ్చని మొక్కలు అందాన్ని ఆనందాన్ని పంచుతాయి. మారుతున్న జీవన శైలిలో పూల మొక్కల ప్రాధాన్యత పెరుగుతోంది. పట్టణవాసులు పూలమొక్కల పెంపకంపై ఆసక్తి చూపుతున్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పూల మొక్కలు అమ్మే మూడు నర్సరీలు ఉన్నాయి. వీటిలో రకరకాల పూల మొక్కలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. హైబ్రీడ్ రకాల మొక్కలను నర్సరీల్లో పెంచుతూ యువత ఉపాధి పొందుతున్నారు.

ఎన్నెన్నో రకాలు..

సిరిసిల్లలో ఆరు రంగుల్లో గులాబీ, పారిజాతం, గోవర్థనం, చామంతి, బంతి, మల్లె, పండ్ల మొక్కలు సపోట, మామిడి, కొబ్బరి, జామ, నిమ్మ, పనస, దానిమ్మ, డెకరేషన్‌కు అవసరమైన అందమైన మొక్కలు నర్సరీలో ఉన్నాయి. ఇంటి ముందు ఖాళీ స్థలంలో, ఇంటి మెట్లపైన మొక్కల కుండీలను ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా నర్సరీల్లో చిన్నగా మొక్కలను పెంచారు. ఇంటికి అందాన్ని ఇవ్వడమే కాకుండా ఆక్సిజన్ అందించే వేప, ఉసిరి, అల్లనేరేడు, వంటి మొక్కలు ప్రభుత్వ నర్సరీల్లోనూ అందుబాటులో ఉన్నాయి. ప్రైవేటు నర్సరీల్లో పూల మొక్కలు, ఇంటిని అలంకరించే మొక్కలు ఉండగా.. ప్రభుత్వ నర్సరీల్లో పండ్ల జాతి మొక్కలు ఉన్నాయి.

ఆసక్తి ఉంటే నందన వనమే..

మొక్కలు పెంచాలనే ఆసక్తి ఉంటే ప్రతి ఇల్లూ నందనవనమే అవుతుంది. ఇంటి పరిసరాల్లో ఖాళీ స్థలం ఉన్న వారు ఎంతో ఇష్టంగా మొక్కలను పెంచుకుంటారు. సిరిసిల్లలో పూలమొక్కలు అవసరమైన వారు విజయ్ 9666951172 ను సంప్రదించవచ్చు.

మొక్కల ధరలు(రూ.ల్లో)

గులాబీ	- 70
మందారం	- 60
మల్లె	- 50.
కొబ్బరి	-150
కర్జూర	- 150
పారిజాతం	- 60
జామ	- 80
మామిడి	- 70
క్రొడన్స్	- 80
ఎగ్జీర	- 50

Public Demond

డబ్బులు ఇప్పించాలి



స్వచ్ఛభారత్ కార్యక్రమంలో సిరిసిల్ల మొత్తాన్ని బహిరంగ మల, మూత్ర విసర్జన రహితంగా మార్చేందుకు గత డిసెంబర్, జనవరిలో సెప్టిక్ ట్యాంకుల్ని నిర్మింపజేశారు. చాలా మంది పేద కార్మిక కుటుంబాలు అప్పులు చేసి నిర్మించుకున్నారు. వాటి డబ్బులు ఇప్పటికీ రాలేదు. మరుగుదొడ్ల నిర్మాణాల డబ్బులు వెంటనే ఇప్పించాలి.

– చిలుక అజయ్‌కుమార్, నెహ్రూనగర్

పారిశుధ్యంపై శ్రద్ధ చూపాలి



జిల్లా కేంద్రంగా మారిన సిరిసిల్ల పట్టణ సుందరీకరణ పనులు జరగడం మంచిదే. అయితే జనావాసాల మధ్య పారిశుధ్యంపై అంతగా శ్రద్ధ చూపడం లేదు. అపరిశుభ్ర పరిసరాలతో దోమలు విపరీతంగా పెరిగి అనారోగ్యం భారిన పడుతున్నారు. చెత్త తొలగింపు ప్రక్రియ ప్రతీరోజు జరగాలి. చెత్త ట్రాక్టర్ రోజూ వచ్చేలా చూడాలి.

– రాపెల్లి నాగేందర్, సిటిజన్

పూడిక తొలగించాలి



వర్షం పడితే చాలు 13 వ వార్డు పరిధిలోని గాంధీనగర్ ప్రాంతం మొత్తం జలమయం అవుతోంది. మొన్నటి భారీ వర్షం కారణంగా డ్రెయినేజీ నీళ్లు రహదారిపైకి వచ్చి మోకాలు లోతు వరకు చేరింది. కూరగాయల మార్కెట్ పరిసరాలన్నీ బురదతో నిండిపోయాయి. పట్టణంలోని ప్రధాన మురుగు కాలువలో పేరుకుపోయిన సిల్ట్ తొలగించాలి.

– పత్తిపాక రవిశంకర్, గాంధీనగర్

పీజీ కళాశాల ఏర్పాటు చేయాలి



ప్రభుత్వ పీజీ కళాశాల లేకపోవడంతో చాలా మంది గ్రాడ్యుయేట్లు ఉన్నత విద్యాభ్యాసానికి దూరమవుతున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు, కార్మిక ప్రాంతమైన సిరిసిల్ల విద్యార్థులు కరీంనగర్, హైదరాబాద్‌కు వెళ్లలేక చదువు మధ్యలోనే ఆపేస్తున్నారు. పీజీ కళాశాల మంజూరు చేయాలి.

– బి. సుమలత, విద్యార్థిని

విద్యార్థిగా మారితేనే న్యాయవాద వృత్తికి సార్థకత

• హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రయ్య

జగిత్యాలజోన్: న్యాయవాదులు తమకేమచ్చన్న విషయం వదిలేసి.. రోజూ ఓ విద్యార్థిలా మారితేనే న్యాయవాద వృత్తికి సార్థకత ఏర్పడుతుందని హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రయ్య అన్నారు. జగిత్యాల బార్ అసోసియేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయవాదులనుద్దేశించి మాట్లాడుతూ న్యాయవాద వృత్తిని నిబద్ధతతో చేయాలని, అప్పుడే వృత్తికి న్యాయం చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ప్రతి న్యాయవాది సుప్రీంకోర్టు, హైకోర్టులు ఇచ్చే తీర్పులను చదివితే తమ దగ్గర ఉన్న కేసును ఎలా పరిష్కరించవచ్చో తెలుస్తుందన్నారు. చట్టాలపై అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించాలన్నారు. ఓ ట్రస్ట్ ద్వారా ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడకుండా ప్రతి నెలలో అవగాహన



మాట్లాడుతున్న హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రయ్య

కార్యక్రమాలు చేపడుతామని చెప్పారు. ప్రతి కార్యక్రమంలో న్యాయవాదుల సంపూర్ణ సహాయసహకారాలు తీసుకుంటామని చెప్పారు. బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ మదీన & నవభారత్ హిందీ పండిట్ కళాశాల, కర్నూలు. 2017-2018 బ్యాచ్ హిందీ పండిట్ మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. Note : మధ్యవర్తులను నమ్మవద్దు. సెల్: 88855 05185, 96426 57140 [L-598016]

Real Estate

PLOT FOR SALE

■ కరీంనగర్ మార్కండేయనగర్ సిరిసిల్ల బైపాస్ రోడ్ డ్యాం దగ్గర పోలీసు అమరవీరులకు అలాట్ అయిన సేల్ డీల్ గల 45x60 సైజ్‌గల ప్లాటు అమ్మబడును. సంప్ర॥ సెల్: 9885541999 [K-4228]

■ Medchal HMDA Prime Villa Plots NH-44 Facing Venture Gated Community all Amenities Direct Access to Medchal Rly. Stn. Spot Reg. 70% Loan. 9963584000, 9959392345. [H-693483]

R/E WANTED

■ WANTED 10 to 100 Acres of Lands Contact: Phone 07708215904 / 08667645151. [IA-6651]

HOUSE FOR SALE

■ రామగుండం టెంపుల్ రోడ్‌లో 360 గజాల ఇల్లు 8 రూమ్‌లు, ఓపెన్ ప్లేస్ గల ఇల్లు అమ్మబడును. సంప్రదించండి: సెల్: 92472 87125. [Z-593200]

■ Shamirpet 2 BHK House for Sale Prajay Water. Front Rate: 18 lakhs, Plot Area 140 Sq.Yds, Builtup Area- 835, Sft. Site Visit Ph: 8897738975, 9505666778. [H-693348]

క్రికెట్ గురించి తాజా సమాచారానికి, రచనలకు
www.sakshi.com
సాక్షి స్పోర్ట్స్

Services

వివాహ పరిచయ వేదిక

■ పద్మశాలి అవివాహిత ప్రభుత్వ ఉద్యోగుల వివాహ పరిచయ వేదిక వధూవరుల బయోడేటా పంపవలసిన ID: professionallinks.ts@gmail.com Ph: 7013279513 [WA-596601]

NP AV
PC, Laptop
Tablet, Mobile
सुरक्षा
Ransomware Protection
www.npav.net
92.72.70.70.50
98.22.88.25.66

BUSINESS OFFER

■ నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44327 & 91339 39828. [R-171]

■ తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

■ Learn & Earn in Commodity, Stocks, Forex Trading with low brokerage charges. Free Online technical analysis training. Ph: 97038 88872. www.mydemat.com [V- 360]

■ ఇంట్లో ఉంటూ ఎలాంటి మెషినరీ లేకుండా LCD గార్డ్స్ తయారీ, తయారైనవి మేమే కొంటాం నెలకు అధిక సంపాదన. సంప్ర: 9502206994, 7993097969. [H-693424]

■ మా వ్యాపారానికి వృద్ధి కొరకు పెట్టుబడి దారులు కావలెను.ఒక ఎకరము భూమి సెక్యూరిటీగా అగ్రిమెంట్, పోస్ట్‌డెటెడ్ చెక్‌లు ఇవ్వబడును. 9948213456/ 9133558833 [H-693347]

కొవ్వొత్తుల తయారి

■ శ్రీ మాధా క్యాండిల్స్ రోజుకు రూ॥2700 ఆదాయం సంపాదించుకోవచ్చు. ముడిసరుకు మేమే ఇస్తాం బై బ్యాక్ మేమే కోంటాం నోచార్జెస్ సంప్ర: 7550173997, 755017 3998 [C-617230]

Wanted

■ WORLD FIRST కొరియర్‌లో Part/ Full టైం (Morning/ Evening) పని చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. సంప్ర: M.M.Thota, ICICI బ్యాంక్ ప్రక్కన, KNR. ✆ 9666627010. [K-614447]

■ తెలంగాణ కంపెనిలో జిల్లాల్లో మండలాల వారిగా పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు స్త్రీ/పు॥ కావలెను. అ:10th. వ: 18-26సం॥, ఎటువంటి ఫీజులేదు. సంప్ర: 8179088589, 7702001925. [W-596571]

■ ఇంటి వద్దే ఉంటూ హ్యాండ్‌వ్రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను.మీ పూర్తి అడ్రసు SMS చేయండి సంప్ర: 9666272265 [C-617248]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■ హైదరాబాద్‌లో PNSపెస్ట్ కంట్రోల్‌లో Maleహెల్పర్స్ బైక్ డ్రైవింగ్ వచ్చిన వారు కావలెను. అ: 10th పాస్/ ఫెయిల్. వయస్సు: 20-28 సం॥లు. మంచి జీతం,వసతి+ భోజనం కలదు. ఫోన్: 7095362794. [H-693777]

■ నెలకి 20 వేల జీతంతో బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్‌గా జిల్లాల వారీగా చేయగోరు వారు వివరములకు సంప్ర॥ ఫోన్:7396713998 [HA-693929]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Advertisements Contact:
9676704147 , 9652441388

మొక్కలను నాటుదాం.. రక్షిద్దాం

- ఆడబిడ్డల ఆత్మగౌరం కోసం మిషన్‌భగీరథ
- వ్యవసాయానికి రంగానికి నిరంతర విద్యుత్
- డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి

కమాన్‌పూర్(మంథని): హరితహారంలో ప్రతిఒక్కరం భాగస్వాములమై.. విరివిగా మొక్కలు నాటుదామని, వాటిని రక్షించి.. సీఎం కేసీఆర్ కలలుకంటున్న బంగారు తెలంగాణ సాధించుకుందామని అసెంబ్లీ డెప్యుటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. కమాన్‌పూర్ మండలంలోని ఆదివరాహస్వామి ఆలయానికి వచ్చిన ఆమె.. ఆవరణలో మొక్క నాటారు. అనంతరం మాట్లాడుతూ.. హరితహారంలో భాగంగా ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 230 కోట్ల మొక్కలు నాటేలా ప్రభుత్వం ప్రణాళిక తయారు చేసిందని, 100 కోట్ల మొక్కలు అటవీప్రాంతంలో.. 130 కోట్ల మొక్కలను గ్రామాలు, పట్టణాల్లో నాటేందుకు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఇప్పటివరకు 50 శాతం మొక్కలు నాటామన్నారు. లక్ష్యం చేరుకునేందుకు అధికారులు నిరంతర పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. తెలంగాణ వచ్చాక అన్నివర్గాల వారికి మేలు జరుగుతోందని, 60 ఏళ్లలో జరగని అభివృద్ధి మూడేళ్లలో చేసి చూపిస్తున్నామని వెల్లడించారు. వ్యవసాయరంగానికి ఇరవై నాలుగు గంటల విద్యుత్ సరఫరా అవుతోందని, మిషన్‌కాకతీయతో చెరువుల పునరుద్ధరణ, భగీరథతో ప్రతి ఇంటికీ నల్లా నీరు రానుందన్నారు. పెట్టుబడికోసం రైతులు ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతో ఎకరానికి రూ.4వేల చొప్పున రాయితీ ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకెళ్తోందని పేర్కొన్నారు. మంథని సర్పంచ్ పుట్ట శైలజ, ఎంపీపీ ఇనగంటి ప్రేమలత, జెడ్పీటీసీ మేకల సంపత్, ఏఎంసీ చైర్మన్ పీట్ల మంజుల, వైస్ ఎంపీపీ కొట్టె భూమయ్య, టీబీజీకేఎస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి, సర్పంచ్‌లు కొంతం సత్యనారాయణ, ఆకుల గట్టయ్య, పులిపాక శారద, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అడెపు రమేష్, నాయకులు పాల్గొన్నారు.



ఆలయం ఆవరణలో మొక్క నాటుతున్న పద్మాదేవేందర్

వాగేశ్వరిలో ‘వార్షిక స్నాతకోత్సవం’

అల్గునూర్ (మానకొండూర్): తిమ్మాపూర్‌లోని వాగేశ్వరి కళాశాలలో శనివారం వార్షిక స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూహెచ్ ప్రిన్సిపాల్ ఎన్.వీ.రమణ హాజరై మాట్లాడారు. విద్యార్థులు సృజనాత్మకతను కొత్త విషయాలు తెలుసుకునేందుకు ఆసక్తి కనబర్చాలన్నారు. పూర్ణచందర్ మాట్లాడుతూ.. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాన్ని మరింత పెంచుకోవాలన్నారు. కళాశాల కార్యదర్శి జి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని అధిగమించేందుకు శ్రమించాలన్నారు. అనంతరం ఇంజినీరింగ్, ఫార్మసి, ఎంబీఏ, ఎంసీఏ పూర్తిచేసిన విద్యార్థులకు వారి రంగాల్లో టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్‌ని ఎన్.వీ. రమణ అందించారు. 2017లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి జి. శ్రీనివాస్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి జి.శోభాదేవి, డైరెక్టర్ వి.వినోద్, కళాశాల ప్రధానాచార్యులు సీహెచ్. శ్రీనివాస్, ఆర్.రామకృష్ణ, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, బి.మనోహర్, పి.అప్పారావు, కె.బాబురావు పాల్గొన్నారు.



విద్యార్థులకు పట్టాలను అందిస్తున్న ఎల్.వి రమణ

నవభారతం నిర్మించాలి..

- జ్యోతిష్మతిలో సైకాలిజీ నిపుణుడు రవికాంత్

అల్గునూర్(మానకొండూర్): తిమ్మాపూర్‌లోని జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజులుగా మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు హైదరా బాద్‌లోని ‘సైకాలజిస్ట్స్ కన్సల్టింగ్ గ్రూప్’ హెడ్ ఆర్.రవికాంత్ ఉత్తేజానిచ్చే సందేశాలు నిర్వహిస్తూ ‘నవభారత నిర్మాణానికి విద్యార్థులే పునాదిరాళ్లు కావాలని కొరారు. ధ్రుడచిత్తంతో, సంకల్పబలంతో దేశప్రగతికి పట్టు కొమ్మల్లా నిలవాలని సూచించారు. చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు, డైరెక్టర్ కె.వెంకట్రావు, ప్రిన్సిపాల్ పి.కె. వైశాలి ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి విశ్వప్రకాశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సూచనలిస్తున్న రవికాంత్

ఐదో యూనిట్‌లో అంతరాయం

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టులోని ఐదో యూనిట్‌లో శనివారం అంతరాయం ఏర్పడటంతో అధికారులు విద్యుత్ ఉత్పత్తి నిలిపివేశారు. 500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల ఐదో యూనిట్ బాయిలర్ ట్యూబ్ లీకేజీ ఏర్పడటంతో అధికారులు నిలుపుదల చేశారు. మరమ్మతులు కొనసాగిస్తున్నారు. 2600 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టులో 2100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నట్లు సమాచారం.

కుటుంబం కోసం జీవితాన్ని ధార పోశారు.. సమాజం కోసం సర్వశక్తులు ఒడ్డారు.. దశాబ్దాల పరుగులో కొందరు అలసిపోయారు.. మరికొందరు సమాజానికి తమ వంతుగా ఏదైనా చేయాలని నిరంతరాయంగా తపన పడుతున్నారు.. అయితే మలిసంధ్యలో వారు కోరుకునేవి కాసింత ప్రేమ... కొంచెం ఆత్మీయత. అంతకు మించి ఏమీ అక్కరలేదు. ఇంకేమీ ఆశించరు. రేపు సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అవిశ్రాంత సేవకులు, అయినవారి ప్రేమకు దూరమై, ఆశ్రమాలకు చేరువైన వృద్ధులు, వారికి ఉండే హక్కులు, చట్టాలు, సంక్షేమ పథకాలపై ఈవారం వీకెండ్..

25
శ్రీధర్మశాస్త్ర వృద్ధుల ఆశ్రమం గోదావరిఖని
కౌటం బాబు 9966177100
ప్రస్తుతం ఈ ఆశ్రమంలో 25 మంది అనాథ వృద్ధులు ఉన్నారు.

వాసవీ వృద్ధాశ్రమం
(వైశ్యులకు మాత్రమే)
మానేరు బ్రిడ్జి కింద, వేద భవనం పక్కన, కరీంనగర్
సెల్ నంబర్: 9290459298

37
వీరబ్రహ్మేంద్ర వృద్ధుల ఆశ్రమం, కరీంనగర్
వీర మాధవ్ 949914242
ఇందులో ప్రస్తుతం 37 మంది సేద తీరుతున్నారు.

సాయిగురు కృప వృద్ధాశ్రమం
(అన్నివర్గాల వారికి)
ఆటోనగర్, కరీంనగర్,
సెల్ నంబర్ : 8497948396



58
కరీంనగర్ ప్రభుత్వ వృద్ధుల ఆశ్రమంలో ప్రస్తుతం 32 మంది వృద్ధులు, 15 మంది వికలాంగులు, 11 మంది అంధులు ఉన్నారు.

చీటి భూంరావు వృద్ధాశ్రమం(రంగినేని ట్రస్ట్)
సిరిసిల్ల 9290687853

ఆసారాం ఆశ్రమం,
పెద్దబోనాల రోడ్డు, సిరిసిల్ల
ఫోన్:9949012847

వృద్ధులకు అండగా..



సిరిసిల్ల/జగిత్యాలజోన్: తల్లిదండ్రుల పోషణను విస్మరిస్తే వారిని శిక్షించేందుకు చట్టాలు ఉన్నాయి. వృద్ధులను పట్టించుకోకుంటే వారికి చట్టం అండగా ఉంటుంది. చట్టం పరిధిలో వారికున్న హక్కులివీ...

వేధింపుల నుంచి రక్షణ కోసం 'జాతీయ వయోశ్రీ యోజన'

వృద్ధుల్లో 50 శాతానికిపైగా వేధింపులకు గురి అవుతున్నట్లుగా అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఈమేరకు స్పందించిన కేంద్ర ప్రభుత్వం వృద్ధుల కోసం పలు చట్టాలను రూపొందించింది. కుమారులు, కోడళ్లు, ఇతర బంధువుల ధూషణలు, చిత్రహింసలతో ఇబ్బంది పడేవారి కోసం 'జాతీయ వయోశ్రీ యోజన' పేరిట నూతన పథకాన్ని ప్రవేశపెట్టింది. వృద్ధుల్లో అధికశాతం వైకల్యాలు, వ్యాధులతో పాటు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నవారే ఉన్నారు. మలిదశలోఆసరాగా నిలవాల్సిన పిల్లలు కన్నవారిని ఆశ్రమాలు, ఇతర చోట్ల చేరుస్తున్న సంఘటనలు కోకొల్లలు. దీంతో వృద్ధులకు ఒంటరితనం శాపంగా మారింది. సామాజిక భద్రత పథకాలు వారికి అంతగా ఉపయోగపడడం లేదు. అందుకే మన దేశంలో వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణ కోసం 2007లో కేంద్ర ప్రభుత్వం 'తల్లిదండ్రులు, పెద్దల పోషణ, సంక్షేమ చట్టం' పేరిట తెచ్చిన దీనిని అమలు చేయడం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై ఆధారపడి ఉంది.

ప్రభుత్వ ప్రొటెక్షన్స్..

1999 జనవరి 13న జాతీయ వృద్ధుల పాలసీని ప్రభుత్వం ఆమోదించింది. సంక్షేమ చర్యలను వేగవంతం చేయడానికి వృద్ధులకు ప్రయోజనం కలిగించడంలో సాధికారత కల్పించడానికి ఏర్పాటు చేశారు.

- అసంఘటిత రంగంలో పనిచేసే వారికి భద్రత కల్పించడానికి పెన్షన్ ఫండ్ ఏర్పాటు.
- ప్రతి 3–4 జిల్లాలకు వృద్ధుల గృహాలు, సంరక్షణ కేంద్రాల ఏర్పాటు.
- నగరాల లోపల, నగరాల మధ్య ప్రయాణానికి గాలి మరలు, రైలులో 30శాతం ప్రయాణ తగ్గింపు
- పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యూటీ మొదలైనవి తక్షణ సెటిల్‌మెంట్.
- ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యం
- సెక్షన్ 88–బి, 88–డి మరియు 88–డి డిబి ఆదాయం పన్ను చట్టం ప్రకారం వృద్ధులకు పన్ను తగ్గింపు ఉంది.

బీమా.. ధీమా

- లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వృద్ధుల ప్రయోజనం కోసం అనేక పథకాలు అందిస్తోంది. జీవన ధార యోజన, జీవన్ అక్షయ్ యోజన, సీనియర్ సిటిజన్ యూనిట్ యోజన, మెడికల్ ఇన్సూరెన్స్.

అన్నపూర్ణ యోజన

- మాజీ ప్రధాని వాజ్‌పాయ్ వృద్ధుల ప్రయోజనం కోసం అన్నపూర్ణ యోజన అనే పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకంలో ఉన్నవారికి ప్రతీనెల 10 కిలోల బియ్యాన్ని అందిస్తారు.

– కోరుట్ల

వృద్ధుల సంక్షేమ పథకాలు

ఆరోగ్య భద్రత

ఆరోగ్య భద్రత కింద ఈఎస్ఐ ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స అందిస్తారు. 65 ఏళ్లు దాటిన వారు ఈఎస్ఐ గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో అన్నిరకాల రుగ్మతలకు పూర్తిగా ఉచితంగా చికిత్స పొందవచ్చు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆసుపత్రి అందుబాటులో ఉంది.

ట్రావెలింగ్ కన్సెషన్..

65 ఏళ్ల వయసు దాటిన వృద్ధులకు రైల్వేలో 30 శాతం రాయితీతో ప్రయాణం చేయవచ్చు. మహారాష్ట్ర, ఏపీ బస్సుల్లో ప్రస్తుతం 50 శాతం రాయితీ ఉండగా తెలంగాణలో ఈ పథకం అమలు దశలో ఉంది.

టాక్స్‌బెనిఫిట్..

ఇన్‌కంటాక్స్ చెల్లింపులో 65 ఏళ్లు దాటిన వృద్ధులకు రాయితీ ఇస్తున్నారు. బ్యాంకుల్లో సీనియర్ సిటిజన్స్ చేసే డిపాజిట్ల మీద 0.5 శాతం అదనంగా వడ్డీ చెల్లిస్తారు.

ఐడీ కార్డులు..

జగిత్యాల జిల్లాలో ప్రతీ సీనియర్ సిటిజన్‌కు కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఐడీ కార్డులు ఇస్తున్నారు. ఈ ఐడీ కార్డు ఆధారంగా వృద్ధులు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు పొందవచ్చు.

పింఛన్లు..

ప్రభుత్వం 65 ఏళ్లు దాటిన వృద్ధులకు వృద్ధాప్య పింఛన్ కింద ప్రతీ నెల రూ.1000 అందిస్తుంది.

– కోరుట్ల

2007 వృద్ధుల చట్టం

వృద్ధుల ఆస్తిని వారసత్వంగా స్వాధీనం చేసుకున్న వ్యక్తులపై ఇది బిల్లు చేయాలని ప్రతిపాదించింది. వృద్ధుల గృహాలు ఏర్పాటు చేయడానికి, సీనియర్ పౌరులు మెరుగైన వైద్య సౌకర్యాలు, జిల్లాలో అవసరమైన నిర్వహణ కోసం అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం చట్టం ఉద్దేశం.

- ఒక సీనియర్ పౌరుడు కనీసం 60 ఏళ్ల వయస్సు గలిగి భారతీయుడై ఉండాలి. బిల్లు నిబంధన 5(1) కింద సీనియర్ సిటిజన్స్ లేదా పేరెంట్ బిల్లులో 4వ నిబంధన కింద నిర్వహణ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఈ విభాగం కింద దరఖాస్తు చేసుకున్న వారికి విచారణ పెండింగ్‌లో ఉన్నప్పుడు నెలసరి భత్యం చెల్లించవలసిందిగా ఆదేశిస్తారు. చట్టం 5 ట్రిబ్యునల్స్‌ను ప్రారంభించిన నాటి నుంచి 6 నెలల వ్యవధిలో ఏర్పాటు చేయాలి. క్లాజ్ 4(1) ప్రకారం.. తల్లిదండ్రులతో సహా సీనియర్ పౌరుడు తనకు చెందిన ఆస్తి నుంచి తనను తాను కాపాడుకోలేక ఉంటే క్లాజ్ 5 కింద నిర్వహణకోసం దరఖాస్తు చేసుకోవచ్చు.
- 24వ నిబంధన ప్రకారం సీనియర్ సిటిజన్స్ ఆసుపత్రుల సంరక్షణ లేదా రక్షణను కలిగి ఉన్న ఎవరైనా వారిని పూర్తిగా వదిలిపెట్టినా వారికి రూ.5వేల జరిమానా ఉంటుంది.

సీనియర్ సిటిజన్ మెయింటనెన్స్ చట్టం..

ఇది 2007లో అమలైంది. ఈ చట్టం ప్రకారం వయో వృద్ధులకు రక్షణతో పాటు, నెలసరి జీవనభృతి అందించడం జరుగుతుంది. దీనికి ఆర్డీవో మెజిస్ట్రేట్‌గా వ్యవహరిస్తారు. బాధితులు ఆర్డీవోకు ఫిర్యాదు చేసుకుంటే వారి కుమారుల వద్ద నుంచి జీవన భృతి కల్పించే అవకాశం ఉంటుంది.

అడప్షన్ మెయింటనెన్స్ చట్టం..

దీనిని 1956లో అమలులోకి తెచ్చారు. ఈ చట్టం ప్రకారం సెక్షన్ 20 కింద కుమారులు, కూతుళ్లకు సైతం వర్తిస్తుంది.

క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ చట్టం..

1973 సెక్షన్ 125 సీఆర్‌పీసీ ప్రకారం కోర్టులో కేసు వేసుకునే అవకాశం ఉంది. బాధితుల కుమారులు, కూతుళ్ల ఆర్థిక స్తోమత బట్టి వారి నుంచి జీవన భృతి కల్పించే విధంగా చట్టాలు చెబుతున్నాయి. డొమెస్టిక్ వాలెంటెన్స్ చట్టం ప్రకారం సైతం కోర్టులో కేసు వేసుకునే వీలుంటుంది.

మలిసంధ్యలో సంఘటితమై..

- వృద్ధులకు భరోసా
- కన్నవాళ్ల కడుపు మాడ్చితే.. సంఘం అండదండ
- ఆర్థిక అవసరాలకు బాసట

సిరిసిల్ల: కాయకష్టం చేసి పిల్లలను పెంచి పెద్దచేసి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులు వారు. వయసు మీదపడి శరీరం సహకరించక రోగాలు, నొప్పులతో మంచంపట్టిన పరిస్థితుల్లో నా అనేవాళ్ల ఆదరణ కరువై మా కొడుకు గంజి పోస్తలేడంటూ పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరిగే వృద్ధులు అనేకం. మలిసంధ్యలో అయినవారి ప్రేమలేక ఈసరింపుల మధ్య బాధపడుతూ నాకు చావు ఎప్పుడొస్తుంది దేవుడా అంటూ కుమిలిపోయే వయోవృద్ధులెందరో.. ఇలాంటి వృద్ధులందరూ ఒక్కటయ్యారు.. పరస్పర సహకారంతో చివరి అంకంలో కలిసికట్టుగా సంఘం పెట్టారు. సంఘటిత శక్తిని చాటుకుంటున్నారు. ఎవరైనా కన్న తల్లిదండ్రుల పోషణలో నిర్లక్ష్యం చేస్తే ఆ వృద్ధులందరూ కలిసి శాంతియుతంగా నిలదీస్తారు. ఇంటి ముందు బైఠాయించి కన్నవాళ్లను పోషించాల్సిన బాధ్య తను గుర్తు చేస్తోంది కోనరావుపేట మండలం బావుసాయిపేటలో వృద్ధుల సంఘం.

ఒక్కటైన వృద్ధులు

13 మందితో మొదలైన వృద్ధుల సంఘం ఇప్పుడు 486 మందితో పటిష్టంగా సాగుతోంది. ఒక్కొక్కరు తలో రూ.వంద వాటాధనంగా పెట్టి సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఆ డబ్బుతో ప్రతినెలా చిట్టీలు నిర్వహిస్తూ అవసరమున్న వారికి అందిస్తారు. ప్రతినెలా ఒకటో తారీఖున సమావేశమై వృద్ధులందరూ యోగక్షేమాలను చర్చించుకుంటారు. ఇంట్లో సూటిపోటి మాటలు, కడుపు నిండా తిండిపెట్టేందుకు కసురుకునే ఇబ్బందులే ఆ సమావేశంలో ఎజెండా అంశాలు. అంతా బాగుంటే చిన్ననాటి కబుర్లు, ఊళ్లోని ముచ్చట్లు, రాజకీయ అంశాలు ఇలా ఒక్కటేమిటి వారి అనుభవ సారాన్ని ఆవిష్కరిస్తూ హాస్యపు జల్లులను కురిపిస్తారు. ఎవరికైనా బాధ ఎదురైతే మేమున్నామంటూ అండగా నిలుస్తారు. సభ్యుల్లో ఎవరైనా చనిపోతే వారికి రూ.600 అంత్యక్రియలకు, కర్మ రోజు ఖర్చులకు విరాళంగా అందిస్తారు. వృద్ధులు అనారోగ్యంతో ఉంటే వారికి సంఘం డబ్బులు అందించి వారి కుటుంబ సభ్యుల ద్వారా రికవరీ చేస్తారు. ఇలా వృద్ధులందరూ ఒక్కటై భవిష్యత్‌పై బాధ లేకుండా భరోసాతో బతుకుతున్నారు. కులమతాలకు తావులేదు. అందరు ఒక్కటే. 60 ఏళ్లు దాటిన వారు ఎవరైనా సభ్యులు కావచ్చు. పరస్పర సహకారంతో బావుసాయిపేట వృద్ధుల సంఘం ఆదర్శంగా నిలుస్తోంది.

కలిసి మాట్లాడుకుంటాం..



మా లక్ష్యం ఒక్కటే. వృద్ధులెవరూ ఆకలి బాధతో ఉండొద్దు. ఎవరైనా మా సంఘం సభ్యులను తిండిపెట్టక గోస పెడితే మేమంతా వెళ్లి అడుగుతాం. అది ఆ వృద్ధులకు ఎంతో ధైర్యాన్ని ఇస్తుంది. అందుకే మేమంతా సంఘంగా సంఘటితంగా ఉన్నాం.

–విక్కుర్తి పర్శరాములు, సంఘం అధ్యక్షుడు



Senior Citizen

WeekenD Special

వృద్ధుల సేవలో ఏడేళ్లు..

- అండగా నిలుస్తున్న చార్వాక సంఘం
- 80 గ్రామాల్లో వృద్ధుల సంఘాలు
- 25 వేలకు పైగా సభ్యత్వాలు
- సమస్యల పరిష్కారానికి హెల్ప్‌లైన్



చందుర్తి(వేములవాడ): మలిసంధ్యలో వృద్ధులకు కొండంత అండగా నిలుస్తోంది చార్వాక వృద్ధుల సంఘం. ఏ ఆపద వచ్చినా మేమున్నామంటూ భరోసా కల్పిస్తోంది. చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన దప్పుల ఆశోక్ జీవన చరమాంకంలో వృద్ధులు పడుతున్న బాధలను కళ్లారా చూసి చలించి పోయాడు. వృద్ధుల సంక్షేమం కోసం వృద్ధుల సంఘాలను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో 2010లో వృద్ధులను సంఘటితం చేసేందుకు చార్వాక వృద్ధుల సంఘాన్ని ప్రారంభించారు. వేములవాడ నియోజకవర్గంలోని చందుర్తి, కథలాపూర్, మేడిపల్లి, కోనరావుపేట మండలాల్లోని 80 గ్రామాల్లో 25 వేలకుపైగా వృద్ధులు సభ్యత్వాలు తీసుకున్నారు. వీరంతా గ్రామాల్లో ప్రతీ నెలలో ఒకటో తేదీన సమావేశమై సమస్యలను చర్చించుకుంటారు. ఈ క్రమంలో కమిటీ సమావేశాల కోసం చందుర్తి మండలం మల్యాల గ్రామంలో రూ.6 లక్షలతో చార్వాక కమ్యూనిటీ భవనం నిర్మించుకున్నారు. ప్రతీ ఆదివారం ఈ కమ్యూనిటీ భవనంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుని చార్వాక హెల్ప్‌లైన్‌కు వచ్చిన కాల్‌పై చర్చించి సమస్యల పరిష్కారంపై చర్చించి పరిష్కారం చేపట్టుడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.

అండగా నిలవాలని..



గ్రామాల్లోని చాలా కుటుంబాల్లో వృద్ధులను కన్నవారే చిన్న చూపు చూస్తున్నారు. వారి కష్టాలను పంచుకునేందుకు, వారికి అండగా నలిచేందుకు 2010లో చార్వాక వృద్ధుల సంఘాన్ని ఏర్పాటు చేశాం. నాతో పాటు వృద్ధులకు సేవ చేసేందుకు ముందకు వచ్చిన చెప్యాల గణేశ్, దయ్యాల కమలాక్‌ల తోపాటు కొందరు యువకుల సహకారంతో సంఘాలను గ్రామాల వారీగా ఏర్పాటు చేశాం. గ్రామాల్లోని సమస్యలను ఆ గ్రామ సంఘాల్లోనే పరిష్కారం చేశారు. గ్రామ సంఘాల్లో పరిష్కారం చేయలేని సమస్యలను హెల్ప్ లైన్‌కు ఫోన్ చేసిన సమస్యలను జిల్లా వృద్ధుల సంఘం నాయకులు గ్రామాల్లోకి వెళ్లి పరిష్కారం చేయించేందుకు జిల్లా కార్యవర్గానికి బాధ్యతలు అప్పగించాం.

– దప్పుల ఆశోక్, చార్వాక వృద్ధుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు

అవిశ్రాంత సేవకుడు

- రిటైర్డ్ ఉద్యోగుల స్వచ్ఛంద సేవ

సిరిసిల్ల: సుదీర్ఘంగా విధులు నిర్వహించిన ఉద్యోగుల్లో చాలామంది రిటైర్మెంట్ తర్వాత సాధారణంగా ఇంటివద్దే కాలక్షేపం చేస్తుంటారు. మరి కొందరు ఇతర వ్యాపకాల్లో మునిగిపోతారు. కానీ నిస్వార్థంగా సేవ చేసే వారు కొందరే ఉంటారు. సమాజం మనకు ఎంతో ఇచ్చింది. తిరిగి ఎంతో కొంత సేవలందించి మానసికంగా సంతృప్తి చెందాలని ముందుకు సాగుతుంటారు. ఇలా స్వచ్ఛంద సేవతో ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారు సీనియర్ సిటిజన్స్..

అనాథ పిల్లల సేవలో..



సిరిసిల్ల రంగినేని ట్రస్ట్ స్కూల్‌లో బోధిస్తున్న తూడి వెంకటరావు

కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన తూడి వెంకటరావు. 1961లో స్కూల్ అసిస్టెంగ్‌గా ఉద్యోగంలో చేరారు. మెట్‌పల్లి, రామగుండం, గోదావరిఖని, లింగన్నపేట, వేములవాడ, సిరిసిల్లలో పని చేశారు. 1970లో హెచ్‌ఎంగా పదోన్నతి పొందిన వెంకటరావు పోత్గల్, తంగళ్లపల్లి, గోదావరిఖని, తంగళ్లపల్లిలో పని చేసి పీజీ హెచ్‌ఎంగా పని చేశారు. 1999లో ఉద్యోగ విరమణ పొందారు. క్రమ శిక్షణకు మారుపేరుగా గుర్తింపు తెచ్చుకున్న వెంకటరావు గణితం, ఇంగ్లీష్, భౌతిక, రసాయన శాస్త్రాలు బోధిస్తారు. భార్య సుగుణ, పిల్లలు వేణు(ఇరిగేషన్ శాఖలో సీఈ), సుహాసిని, శ్రీను, విష్ణు ఉన్నారు. ప్రస్తుతం సిరిసిల్ల అనంతనగర్‌లో నివాసం ఉంటున్న వెంకటరావు 76 ఏళ్ల వయసులోనూ ఉత్సాహంగా పని చేస్తారు.

ప్రస్తుతం రంగినేని సుజాతా మోహన్‌రావు ఎడ్యుకేషనల్ ట్రస్ట్‌లోని హైస్కూల్‌కు ప్రిన్సిపాల్‌గా వ్యవహస్తున్నారు. 2001 నుంచి ట్రస్ట్‌లో ఉచితంగా సేవలు అందిస్తున్నారు. ట్రస్ట్‌లో 186 మంది పిల్లలుండగా.. నిత్యం సిరిసిల్ల నుంచి ఆశ్రమానికి చేరుకుంటారు. అక్కడ పిల్లలకు ఉచితంగా విద్యాబోధన చేస్తూ.. క్రమశిక్షణ నేర్పిస్తూ.. సేవలందిస్తున్నారు. ట్రస్ట్‌లో చేరిన పిల్లలు ఇప్పుడు వివిధ స్థాయిల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. వారికి వెంకటరావు సారే స్ఫూర్తి కావడం విశేషం. నిత్యం పిల్లలకు పాఠాలు బోధించడం, పురాణాలు, ఇతిహాసాలు చెప్పడం, ఆధ్యాత్మిక బోధనలు చేస్తారు.

వ్యాపకమే ఊపి

కరీంనగర్‌కల్చరల్: వ్యాపకం మనిషి ఆరోగ్యా
సరికొత్త జీవితాన్ని ఆవిష్కరిస్తుంది. జీవితంల
హైజాక్ చేసి మనిషిలో నిండుతనాన్ని నింపు
నూతనంగా ఉండేలా చేస్తుంది. అందుకు తో

కళ, కళాధారణ, కళాపోషణ


విశ్రాంత ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు వా
భద్రారావు స్వగ్రామం మానకొండూర్‌మండ
గంగిపల్లి. చిన్ననాటి నుంచి పాట అంటే ఇష్ట
కళారంగం, కళాకారులు అంటే అభిమానం,
విద్యార్థి దశలో స్కూల్, కాలేజీ చదువుల్లో జ
సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ పాట
పాడేవాడు. చదువు పూర్తి అయి ఉద్యోగం,
వివాహం, పిల్లలు తీరిక లేని పని, అయిన త
అభిష్టానికి అనుగుణమైన కార్యక్రమాల్లో పా
వాడు రిటైర్డు అయ్యారు. పిల్లలు పెద్దవారై వ
జీవితాల్లో స్థిరపడ్డారు. ఒంటరి జీవితం, వృ
గంపై ఉన్న ప్రేమతో 2001లో తోటి మిత్రుల
నారాయణ, జయరామ్ తదితరులతో కలిసి
షన్ ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి అసోసి
తిక కార్యక్రమాలకు వేదిక కల్పిస్తూ కళాకారు
ప్రోత్సహిస్తూ కవి సమ్మేళనాలు, సాంస్కృతిక

పర్యావరణ పరిరక్షణ...

కరీంనగర్‌కు చెందిన తోట లక్ష్మణ్‌రావు ప్రభు
నకు ప్రకృతి, పర్యావరణం అంటే వాల్లమాలి
పట్టించుకోక తన మనుగడనే ప్రశ్నార్థం చేసు
నర్సయ్య, ముదుగంటి సుధాకర్‌రెడ్డి, రాపర్తి
వరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పి
ణపై 10 పుస్తకాలు రాసి 10 వేల కాపీలు ఉ
డుతూ ప్రజలకు పర్యావరణంపై అవగాహన
వినాయక విగ్రహాలను ఉపయోగించవద్దని ప



బాపుసాయిపేటలో సమావేశమైన వృద్ధుల సంఘం




8 & 9 సాక్షి
ఆదివారం | ఆగస్టు | 20 | 2017

...రిగా...

...్యాన్ని , మనసును నిత్యం ఉత్తేజితుల్ని చేస్తుంది.
...ోని ఒంటరి తనాన్ని ఆలోచనల్లోని శూన్యాన్ని
...తుంది. తరాల మధ్య అంతరాలు తెలియకుండా నిత్య
...ప్పుడే గొప్ప సాధనం వ్యాపకం.

...ం..

...లా
...లం
...ం.
...గి
...లు
...న
...గ్గానే
...రి



వాలా భద్రారావు)

...ర్ధాప్యం, చిన్నప్పటి నుంచే కళారం
...ు వంగ వెంకటేశ్వర్లు, సజ్జన సత్య
...రాగమంజరి కల్చరల్ అసోసియే
...యేషన్ ద్వారా సాహితీ, సాంస్కృ
...లను, కవులను, విద్యార్థులను
... కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.


వృద్ధుల సంక్షేమంలో...

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన సముద్రాల జనార్దన్‌రావు వ్యవసాయ శాఖలో జాయింట్ డైరెక్టర్‌గా పనిచేసి 2003లో రిటైర్ అయ్యారు. మిత్రులు వుచ్చిడి మోహన్‌రెడ్డి, గోట్టె భూపతి, భాస్కర్‌రెడ్డి, తోట లక్ష్మణ్‌రావు, ఆరెపల్లి కోమురయ్య, అజయ్ ఉమాపతి తదితరులతో కలిసి 2008లో కరీంనగర్ జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. వృద్ధులు నిర్లక్ష్యానికి గురికాకుండా వారికి పూర్వ వైభవం, గౌరవం దక్కేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వృద్ధుల ఆరోగ్య సంరక్షణ కోసం వైద్యశిబిరాలు, వారి సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పరంగా వారికి అందే సౌకర్యాలను వారు పొందేలా చూస్తున్నారు. వృద్ధుల సమస్యలు, వారికి కల్పించాల్సిన సౌకర్యాలు, అమలు చేయాల్సి సంక్షేమ పథకాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లా వృద్ధుల సంక్షేమానికి పాటు పడుతున్నారు.



సముద్రాల జనార్దన్‌రావు

...త్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా రిటైర్ అయ్యారు. రసాయన శాస్త్ర అధ్యాపకుడైన అయ
...న అభిమానం. మనిషి తన మనుగడ కోసం దోహదపడే పర్యావరణ పరిరక్షణను
...కుంటున్న తీరుపై కలత చెంది తన మిత్రులు సముద్రాల జనార్దన్‌రావు, పాత వెంకట
...వెంకటేశం తదితరులతో 2008లో మానేరు పర్యావరణ సమితి ఏర్పాటు చేశారు. పర్యా
...స్తూ ర్యాలీలు, పోస్టర్లు కరపత్రాలు ముద్రించి పంపిణీ చేయడమే కాకుండా పర్యావర
...ితంగా పంపిణీ చేశారు. పర్యావరణ సంరక్షణకు సంబంధించిన కార్యక్రమాలు చేప
... కల్పిస్తున్నారు. పర్యావరణ, జల కాలుష్యానికి దోహదపడే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్
...ట్టి విగ్రహాలు నెలకొల్పాలని ఏటా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



తోట లక్ష్మణ్‌రావు

నిరంతర చైతన్యం

- సమస్యలపై పోరాటం
- సీనియర్ సిటిజన్స్ తీరు

కోరుట్ల: పేరుకే సీనియర్ సిటిజన్స్.. తీరుకు మాత్రం నిరంతరం చైతన్యం వారి సొంతం. కోరుట్ల సీనియర్ సిటిజన్స్ పట్టణంలోని ప్రతీ సమస్యకు పరిష్కారం కోసం పనిచేయడం వారికి ఆనవాయితీ. కోరుట్ల సీనియర్ సిటిజన్స్ సుమారు 13 ఏళ్లుగా కోరుట్లలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారంలో ప్రజలను చైతన్యం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. సినియర్ సిటిజెన్స్ హక్కులు, సమస్యల పరిష్కారంలో ముందుంటున్నారు.

చైతన్యసమరం..

కోరుట్ల పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రజలను చైతన్యం చేయడంలో సీనియర్ సిటిజన్స్ అందరికి కన్నా ముందున్నారంటే అతిశయోక్తి కాదు. పట్టణంలోని ప్రభుత్వ భూకబ్జాలు, నీటి సమస్య, నీటి వనరులుగా ఉన్న చెరువుల పునరుజ్జీవం, విద్య, వైద్యం వంటి వసతుల కల్పనలో ఇబ్బందులను అధికారులు..ప్రజాప్రతినిధుల దృష్టి తీసుకెళ్లడంలో వారే ముందుంటారు. పట్టణ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సీనియర్ సిటిజన్స్ చొరువ ఎంతోమందికి స్ఫూర్తినిస్తోంది. స్థానికంగా పలువురి మన్ననలు పొందుతోంది.



సమస్యలను అధికారులకు వివరిస్తున్న సీనియర్ సిటిజన్స్

వృద్ధులకు ఆసరా..

కోరుట్ల: వృద్ధులకు ఆసరాగా నిలుస్తోంది..ఆ సంక్షేమ సంఘం. వయసు పైబడి ఆదరణ కరువైన వారికి మలిసంధ్యలో అండగా ఉంటుంది. సుమారు 30 మంది సభ్యులతో కలిసి రెండేళ్ల క్రితం ఏర్పాటైన ఈ సంక్షేమ సంఘం ఎప్పటికప్పుడు వృద్ధుల సమస్యలపై పోరాటం చేస్తూ పరిష్కారానికి దారులు వెతుకుతోంది.

అవసరమైన సాయం..

కోరుట్ల పట్టణానికి చెందిన కొంత మంది వృద్ధులు కలిసి ఏర్పాటు చేసుకున్న ఈ సంక్షేమ సంఘం వృద్ధులకు అవసరమైన సాయం అందించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటోంది. కుటుంబాల ఆదరణకు దూరమైన వృద్ధులను చేరదీసి వారి కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇవ్వడం సంక్షేమ సంఘం కార్యకలాపాల్లో ఒకటి. వీటితోపాటు వృద్ధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. పూర్తి చేతకాకుండా ఉన్న వారిని ఇతర ప్రాంతాల్లో ఉన్న వృద్ధాశ్రమాలకు తరలించే బాధ్యతను సంక్షేమ సంఘం తీసుకుటుంది. చలికాలంలో వృద్ధులకు ఇబ్బందులు లేకుండా దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు. నిలువ నీడలేని నలుగురు వృద్ధులకు ప్రస్తుతం తమ సంక్షేమ సంఘంలో ఉంచుకుని వారి బాగోగులు చూసుకుంటున్నారు. వృద్ధుల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టి వారికి అండగా నిలుస్తున్న సంక్షేమ సంఘం అందరి మన్ననలు పొందుతోంది.



వృద్ధుల కోసం దర్బార్ నిర్వహిస్తున్న సభ్యులు

పేద విద్యార్థుల కోసం ట్రస్టు

- కేవీ,ఎఫ్‌సీఐ ట్రస్టు, గౌరవ అధ్యక్షులు రాపోలు వామన్‌రావు



పేద విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న వామన్‌రావు

జ్యోతినగర్: పేద విద్యార్థులకు చదువు భారం కాకూడదని ఎఫ్‌సీఐ రామగుండం ఎరువుల కర్మాగారం మాజీ ఉద్యోగి రాపోలు వామన్‌రావు కేవీ ఎఫ్‌సీఐ ట్రస్టును 2010లో స్థాపించి సేవలందిస్తున్నారు. ఎరువుల కర్మాగారంలో క్యాషియర్‌గా ఉద్యోగం చేసి 2009లో రిటైర్ అయ్యారు. ఉద్యోగ విరమణ అనంతరం ఎఫ్‌సీఐ టౌన్‌షిప్ కేంద్రీయ విద్యాలయంలో విద్యనభ్యసించి ఉన్నత స్థానంలో ఉన్న వారి సహకారంతో కేవీ ఎఫ్‌సీఐ ట్రస్టును ప్రారంభించారు. ప్రతీ సంవత్సరం ట్రస్టు ద్వారా సేకరించిన మొత్తాన్ని విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు, కంపాక్స్ బాక్స్, స్కూల్ బ్యాగులను అందజేస్తున్నారు.

పేద పిల్లల అభివృద్ధి కోసమే..



రామగుండం ఎరువుల కర్మాగారం టౌన్‌షిప్‌లోని విద్యాలయంలో చదివిన విద్యార్థులు ప్రస్తుతం విదేశాలతోపాటు ఈ ప్రాంతంలో మంచి స్థానంలో ఉన్నారు. వారందరితో మాట్లాడి ఒక ట్రస్టును ఏర్పాటు చేశాం. ఉద్యోగ విరమణ అనంతరం పేద విద్యార్థులకు తన వంతుగా సేవలందించడం ఆనందంగా ఉంది. ఇంట్లో ఖాళీగా ఉండకుండా ప్రతీరోజు ట్రస్టు సభ్యులతో మాట్లాడి విద్యార్థుల పరిస్థితులను తెలియజేసి వారికి తోచినంత విరాళం అందించాలని కోరుతున్నాను. చదువు ఎవరికి దూరం కాకూడదని సేవ చేస్తున్నాం.

– వామన్‌రావు, గౌరవ అధ్యక్షుడు, కేవీ ఎఫ్‌సీఐ ట్రస్టు

ఆదర్శం.. ఈ సీనియర్ సిటిజన్

- ఎనిమిది పదుల వయసు దాటినా సమాజ సేవలోనే..
- సామాజిక చైతన్యం కోసం పరితపిస్తున్న ఎల్.రాజయ్య



కోల్‌సిటీ(రామగుండం): ఎనిమిది పదుల వయసు దాటినా... చలాకీగా కనిపిస్తాడు. కాలువిరిగి నడవటానికి కష్టంగా ఉన్నా... కర్ర సాయంతో అడుగులు వేస్తూ సామాజిక చైతన్యం కోసం పరితపిస్తున్నాడు గోదావరిఖనికి చెందిన సీనియర్ సిటిజన్ లైశెట్టి రాజయ్య. శారదానగర్‌లో నివాసం ఉంటున్న రాజయ్య బీఏ, బీఈడీ చదివారు. ప్రభుత్వ పాఠశాలల్లో సేవలందించిన రాజయ్య, 1996లో గెజిటెడ్ హెడ్‌మాస్టర్‌గా రిటైర్ అయ్యారు. అప్పటి నుంచి సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను చైతన్యవంతులను చేస్తున్నారు. పెన్షనర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా, పర్యావరణ పరిరక్షణ కోసం పని చేస్తున్న జీపీపీపీజీ సంస్థలో ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్న రాజయ్య, లోక్ అదాలత్‌లో సభ్యుడిగా, లీగల్ సర్వీసెస్ అథారిటీలో సభ్యుడిగా, హోమియో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యుడిగా, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డ్ క్లియరెన్స్ కమిటీ సభ్యుడిగా తదతర అనేక సంస్థలలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 'గతాన్ని తలుచుకుని బాధపడొద్దు.. భవిష్యత్‌ను నమ్మొద్దు.. వర్తమానాన్ని సద్వినియోగం చేసుకోవాలి.. శత్రువులు లేకుండా, ధన్యజీవులుగా ఉండాలి' అని సీనియర్ సిటిజన్లకు సందేశమిస్తారు రాజయ్య. తన భార్య మధురమ్మతోపాటు తాను మరణానతరం పార్థివ శరీరాలను, కాకతీయ మెడికల్ కళాశాలకు దానం చేయడానికి అంగీకారపత్రం అందించిన ఆదర్శనీయుడు.





వృద్ధులకు సేవలు చేస్తున్న కౌటం బాబు, రఘుసింగ్

అయినవాళ్లు దూరమై.. ఆశ్రమానికి దగ్గరై

కరీంనగర్‌కార్పొరేషన్: ఒక్కొక్కరిదీ ఒక్కో బాధ... అయినవాళ్లు దూరమై కొందరు... దూరం చేసుకొని మరికొందరు... చివరి అంకంలో మమతానురాగాలకు నోచుకునే అదృష్టం లేక... ఆకలి తీర్చుకోవడం కోసం ఇంకొందరు అనాథల్లా ఆశ్రమంలో గడుపుతున్నారు... నగరానికి చెందిన కారు డెంటింగ్ పని చేసుకునే ఓ సామాన్యుడు వాళ్ల కన్నీళ్లు తుడుస్తూ... వాళ్లకు కొడుకులు కూడా చేయలేని సేవలు చేస్తున్నాడు. రోడ్లపై అనాథవృద్ధులు బుక్కెడు బువ్వ కోసం పడుతున్న ఇబ్బందులను చూసి 2003లో స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీలో 'శ్రీవీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధుల ఆశ్రమం స్థాపించాడు. ఓ గదిని అద్దెకు తీసుకుని ఆశ్రమాన్ని నెలకొల్పి సేవలు ప్రారంభించాడు. తను పేదరికంలో ఉన్నా మనసున్న వాళ్ల తలో చేయి వేయకపోతారా అనే మొండి ధైర్యంతో ముందుకెళ్తున్నాడు. ప్రస్తుతం 37 మంది వృద్ధులకు సేవలందిస్తూ... స్పందించే హృదయానికి పేదరికం అడ్డుకాదని వీరమాధవ్ నిరూపిస్తున్నాడు.

అన్నీ తానై...

చేసే వృత్తి చిన్నదైనా... ప్రవృత్తి మాత్రం పెద్దది...! అనాథ వృద్ధులు ఎవరు కన బడ్డా అక్కున చేర్చుకుంటున్నాడు.. ఒక్కరు కాదు... ఇద్దరు కాదు... 2003 నుంచి ఇప్పటి వరకు ఏకంగా 110 మంది అనాథ వృద్ధులకు వీరమాధవ్ పెద్దకొడుకయ్యాడు. నలుగురితో ప్రారంభించిన ఆశ్రమంలో ఈ రోజు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల్లోని వృద్ధులు సైతం సేద తీరుతున్నారు. వారికి కడుపునిండా భోజనం పెట్టడంతోపాటు, రోగమొస్తే వైద్యసేవలు అందించడం నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులకు తనే స్వయంగా సపర్యలు చేస్తూ సేవలో తరిస్తున్నాడు.

మరణిస్తే కొడుకుగా అంత్యక్రియలు...

తన ఆశ్రమంలో సేదతీరుతున్న వృద్ధులే కాకుండా రోడ్డుపై అనాథగా మరిణించే వృద్ధులకు మాధవ్ కొడుకుగా అంత్యక్రియలు నిర్వహిస్తూ నేటి సమాజానికి కనువిప్పు కలిగిస్తున్నారు. ఆశ్రయం పొందిన 110 మంది వృద్ధుల్లో ఇప్పటి వరకు 73 మంది చనిపోగా అంత్యక్రియలు నిర్వహించిన మాధవ్, 42 మంది నేత్రాలను, 9 పార్థీవ దేహాలను మెడికల్ కళాశాలలకు దానం చేసి గొప్ప సామాజిక కార్యకర్తగా పేరుతెచ్చుకున్నారు. చనిపోయిన 73 మంది ఆత్మశాంతి కోసం ఇటీవలే 'కాశీ'కి వెళ్లి పిండప్రదానం చేశాడు.

దాతల చేయూత...

ఆశ్రమంలో ప్రతీనెల ఖర్చులకు సుమారు రూ.80 వేలకు పైగా వెచ్చిస్తున్న మాధవ్‌కు నగరంలోని పలువురు దాతలు అండగా నిలుస్తున్నారు. రూ.15 వేల వరకు కిరాణసామగ్రి రూపంలో 10 మంది దాతలు సహకరిస్తుండగా, పుట్టిన రోజు, పెళ్లి రోజు, ప్రముఖుల జయంతులు, వర్ధంతుల సమయంలో దాతలు అన్నదానం, వస్త్రదానం చేస్తుండడంతో కొంత ఊరట లభిస్తుంది.



ఆశ్రమంలో సేదతీరుతున్న వృద్ధులు

వృద్ధుల సేవలో 'శ్రీధర్మశాస్త్ర'

కోల్‌సిటీ(రామగుండం): అనాథ వృద్ధులకు గోదావరిఖనిలోని శ్రీధర్మశాస్త్ర నిత్యన్నదాన వేదిక అండగా నిలుస్తోంది. వందలాది మంది అనాథ వృద్ధులకు సంస్థ నిర్వాహకులు కొడులుగా సేవలందిస్తున్నారు. రెండు పూటలా అన్నం పెట్టి ఆకలి తీరుస్తున్నారు. అందరూ ఉండి అనాథగా తల్లడిల్లుతున్న వారు, ఏ దిక్కులేని అనాథలను ఈ వేదిక అదరించి అక్కున చేర్చుకుంటోంది. 2015, జూన్‌లో తెలంగాణ ప్రభుత్వం ద్వారా 'బెస్ట్ సోషల్ వర్కర్'గా ఆశ్రమ నిర్వాహకుడు కౌటం బాబు రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో, మంత్రి ఈటల రాజేందర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

వృద్ధులకు కొడుకు 'బాబన్న'...

గోదావరిఖని తిలక్‌నగర్‌కు చెందిన కౌటం బాబు ఉరఫ్ కరాటేబాబు. సింగరేణి సంస్థలో కోల్‌ఫిల్లర్‌గా పని చేశాడు. అనాథ వద్ధులకు ఒక్కపూటైనా అన్నంపెట్టి ఆకలి తీర్చాలని ఆశించాడు. ఉద్యోగానికి స్వచ్ఛందంగా విరమణ చేశారు. 2007లో శ్రీధర్మశాస్త్ర నిత్యాన్నదాన వేదికను స్థాపించాడు. ఇప్పుడు 80 మందికిపైగా అనాథ వద్ధులకు రెండు పూటలా అన్నం పెడుతున్నాడు. సింగరేణి సంస్థ సహకారంతో స్థానిక తిలక్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఆశ్రమంలో మరో 25 మంది అనాథ వృద్ధులకు ఆశ్రమిచ్చి ప్రత్యక్షంగా సేవలందిస్తున్నాడు.

బాబన్న కుడి భుజం 'రఘుసింగ్'...

గోదావరిఖని కళ్యాణ్‌నగర్‌కు చెందిన బైస రఘుసింగ్ నిత్యం సమాజ సేవ కోసం పరితపిస్తున్నారు. కౌటంబాకు కుడి భుజంలా మారారు. 12 ఏళ్లగా రఘుసింగ్, ప్రతిరోజూ సామాజిక సేవలతోనే సంతృప్తి చెందుతున్నారు. శ్రీధర్మశాస్త్ర నిత్యన్నదాన వృద్ధుల సేవా ఆశ్రమానికి జనరల్ సెక్రటరీ హోదాలో రోజూ మధ్యాహ్నం స్వయంగా తన ద్విచక్రవాహంపై వృద్ధులున్న చోటుకు వెళ్లి భోజనం అందజేస్తున్నారు.

ఆదర్శ సేవలు...

అనాథ వద్దులను శ్రీధర్మశాస్త్ర ఏడాదికోసారి విహారయాత్రకు తీసుకెళ్లడంతోపాటు ఆ వృద్ధులకు ఉచిత మెడికల్ క్యాంపు, రెండు జతల దుస్తులు, పాదరక్షలు తదితర సౌకర్యాలను ఉచితంగా సమకూర్చుతున్నారు.

అనాథలకు అంతక్రియలు...

ఆశ్రమంలో సేదతీరున్న వృద్ధులతోపాటు ఎక్కడ అనాథగా వృద్ధులు మరణించినా అక్కడ వేదిక ప్రతినిధులు ప్రత్యక్షం అవుతున్నారు. 'మేం మున్నాం...' అంటూ అంతక్రియలు నిర్వహిస్తున్నారు. చనిపోయిన అనేక మంది అనాథలకు బంధువుగా మారి అంతక్రియలు చేసి మానవత్వం చాటుకుంటున్నారు.

వృద్ధులు అనాథలు కావొద్దని..



వృద్ధులు అనాథలుగా మారొద్దని శ్రీధర్మశాస్త్ర వేదిక ఏర్పాటు చేశాం. ఆకలితో అలమటిస్తున్న అనాథలను దైవంతో సమానంగా చూడాలని ప్రార్థిస్తున్నాం. మావంతుగా వారికి రెండు పూటలా అన్నం పెట్టడానికి నిరంతరం సేవ చేస్తున్నాం. వృద్ధులకు ఒకపూట అన్నం పెట్టడానికి ముందుకు రండి. శుభ కార్య కార్యమైనా, అశుభ కార్యక్రమైనా అనాథలకు అన్నదానం చేయండి. కన్నబిడ్డలు సైతం చీదరించకునే వృద్ధులకు మా ఆశ్రమంలో చోటు కల్పిస్తున్నాం. ఒక్క అనాథకూడా ఆకలితో అలమటించకూడదనేది నా ఆశయం.

– కౌటంబాబు, వేదిక వ్యవస్థాపకులు


సాయం చేసే మనసుండాలి...



సాయం చేసే మనసుండాలే కానీ... పోసేవి నీళ్లయినా అవి పొందేవారికి అమృతమే. అనాథ వృద్ధులకు అన్నం పెట్టాలని ఆలోచనతో వేదిక పెట్టిన బాబన్న నాకు స్ఫూర్తిదాయకం. ఈ వేదికలో సేవచేయడానికి చోటు దక్కడం నా అదృష్టం. ఈ జన్మలో నాచేత వృద్ధుల కడుపునించే అవకాశాన్ని భగవంతుడు కల్పించాడని భావిస్తున్నా. ప్రతిఒక్కర్నీ ఈ సేవలో భాగస్వాములను చేస్తున్నాం.

– బైస రఘుసింగ్, వేదిక జనరల్ సెక్రటరీ

దారి చూపండి



ఇక్కడ వస్తున్న వ్యక్తి జపనీస్ కరెన్సీ సింబల్ 'యెన్' నుండి బయటికి రావాలి. దారి చూపండి.


నాన్నా చెప్పవా?

సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



భూగోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరిమాణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్లకన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి

జూ

రొయ్యలు వెనక్కి ఈదుతాయి



E	T	I	C	H	D	A	B
A	L	S	A	T	O	R	I
B	E	E	T	I	G	E	R
H	S	A	P	T	L	M	A
D	O	L	I	H	O	C	B
U	F	R	G	U	A	R	B
C	L	O	S	M	S	N	I
K	U	E	N	E	P	I	T



కనుక్కోండి

పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.

మీకు తెలుసా?

ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా



అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పగా ఉంటుంది







గుర్తించండి

పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి

అంకెలు కలపండి.. రంగులు వేయండి





వెండితెర



నేనేరాజు నేనే మంత్రి:
శ్రీలక్ష్మి (సిరిసిల్ల–08723–232016) 11.15,2.15, 6.15, 9.15

జయ జానకి నాయక:
నటరాజ్ డీలక్స్ (సిరిసిల్ల–9440077241) 11.30, 2.30, 6.00,9.00

లై:
విమల్ డీలక్స్ (సిరిసిల్ల–08723–232311), 11.30, 2.30, 6.30, 9.30

పాఠశాలకు రూ. 30వేల విరాళం

గంభీరావుపేట: ముచ్చర్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రాజుపేటకు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త కోడూరి బాల్‌లింగం రూ. 30వేలు విరాళంగా అందించారు. విద్యార్థుల కోసం ప్రొజెక్టర్ కొనుగోలుకు ఆర్థిక సాయం చేశారు. చెక్కును శనివారం పాఠశాలకు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజన్న, సర్పంచ్ చెవుల మల్లేశం, ఎంపీటీసీ లక్ష్మయ్య, విద్యాకమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

ఒకరిపై కేసు

సిరిసిల్లక్రైం: ఒకే ఇంట్లో ఉంటున్న తోడికోడళ్లు ఇళ్లు ఖాళీ విషయంలో పరస్పరం వాగ్వాదానికి దిగి దాడిచేసుకున్న ఘటనలో ఒకరిపై శనివారం కేసు నమోదైంది. సీఐ శ్రీనివాస్‌రావు వివరాల ప్రకారం.. పట్టణంలోని అంభికానగర్‌కు చెందిన ఆకుబత్తిని ఉమ, అర్చనలు తోడికోడళ్లుగా ఒకే ఇంట్లో ఉంటున్నారు. ఇల్లు ఖాళీ చేయాలని పరస్పరం వా గ్వాదానికి దిగారు. ఈ ఘటనలో అర్చనపై ఉమ రాయితో దాడిచేసేందుకు యత్నించడంతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చెక్కు అందజేత

ఎల్లారెడ్డిపేట: కోరుట్లపేటకు చెందిన రైతు శ్రీనివాసరావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అప్పటికే కిసాన్‌కార్డు పొంది ఉండడం వల్ల ఆయన కుటుంబానికి మంజూరైన ప్రమాదబీమా రూ. లక్ష చెక్కును వారి కు టుంబ సభ్యులకు శనివారం డీసీ ఎంఎస్ డైరెక్టర్ గుండారపు కృష్ణారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్ సుజాత, డైరెక్టర్లు సీఈవో సనుగుల కిషోర్, పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

- ఎంపీపీ గుడిసె ఐలయ్య
- మండల సర్వసభ్య సమావేశం


మాట్లాడుతున్న ఎంపీపీ

ఇల్లంతకుంట: గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని ఎంపీపీ గుడిసె ఐలయ్య అన్నారు. మండల సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. 2017 చివరినాటికి ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీరందిస్తామన్నారు. మండలంలోని అన్నీ గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగునీటి కాల్వలను నిర్మాణం చేస్తామన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సిద్దం వేణు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సంధ్యారాణి, సెస్ డైరెక్టర్ వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపీపీ మల్లయ్య, ఏఎంసీ చైర్మన్ గుండ సరోజన, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎమ్మార్ టీకాలు


టీకాలు వేస్తున్న అధికారులు

గంభీరావుపేట: సముద్రలింగాపూర్, నాగంపేట, లింగన్నపేట తదితర గ్రామాల్లోని వివిధ పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులకు తట్టు, రుబెల్లా టీకాలు వేశారు. కార్యక్రమంలో ఎంఈవో బంతిలాల్, సర్పంచులు బానోత్ సరస్వతీనాయక్, దోమకొండ ఎల్లం, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శపాఠశాలలో

సిరిసిల్లరూరల్: తంగళ్లపల్లి మండలం మండెపల్లిలోని ఆదర్శ పాఠశాలలో తంగళ్లపల్లి వైద్యాధికారి సుప్రియ ఆధ్వర్యంలో మీజిల్స్ టీకాలు వేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివకుమార్, పీహెచ్‌సీ సుపర్‌వైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: వీర్నపల్లి మండలం గర్జనపల్లి, వీర్నపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది రుబెల్లా టీకాలు వేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జలేందర్, లక్ష్మణ్‌రావు, డాక్టర్ అరుణ, ఉపాధ్యాయులు సీఆర్పీ మహేందర్, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యోగులపాలిట శాపంగా సీపీఎస్ విధానం

- రాష్ట్ర ప్రధానకార్యదర్శి భాస్కర్

ఇల్లంతకుంట: సీపీఎస్ విధానం ఉపాధ్యాయ, ఉద్యోగుల పాలిటశాపంగా మారిందని సీపీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరగబోయే సీపీఎస్ ఉద్యోగుల సమరశంఖం పోస్టర్‌ను శనివారం రేపాక జిల్లాపరిషత్ పాఠశాలలో విడుదల చేశారు. సమ రశంఖం కార్యక్రమానికి సీపీఎస్ ఉద్యోగులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎస్ జిల్లా అధ్యక్షుడు యాద రవి, సీపీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్'కు ఉపాధ్యాయ సంఘాల మద్దతు

సిరిసిల్లఎడ్యుకేషన్: ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల ఉన్నత అభ్యాసానికి అనువుగా ఉన్న జీవో స్థానంలో ప్రభుత్వం నూతన ఆదేశాలను తీసుకురావడాన్ని నిరసిస్తూ 21 నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమానికి జిల్లాలోని పలు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ప్రకటించినట్లు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.ప్రేమ్‌సాగర్ తెలిపారు. మద్దతు ప్రకటించిన ఉపాధ్యాయ సంఘాల్లో టీటీఎఫ్, టీఆర్‌టీయూ, బీటీఏ, టీటీఏ, టీఎస్‌టీటీఎఫ్, ఏటీఎఫ్, టీపీయూఎస్‌లు ఉన్నట్లు పేర్కొన్నారు.

ఆలయాల్లో శనిత్రయోదశి పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

ముస్తాబాద్: శ్రావణమాసం ఆఖరి శనివారం.. శనిత్రయోదశి సందర్భంగా పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మంగళగడ్డ శ్రీవీరాంజనేయ ఆలయంలో శనీశ్వరుడికి పూజలు నిర్వహించారు. ఆవునూర్, పోత్గల్, గూడెం, చీకొడు ఆంజనేయస్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు.

ఎల్లారెడ్డిపేట: అల్మాస్‌పూర్ శివారులోని రాశిగుట్టపైన ఉన్న అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కాలిబాటన నడుచుకుంటూ ఆంజనేయ స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఎల్లారెడ్డిపేట: సంవత్సర కాలంగా వేతనాలు పెంచాలని, తమ సమస్యలను పరిష్కరించాలని అనేక రూపాల్లో కేజీబీవీ అధ్యాపకులు, ఉద్యోగులు పోరాటాలు చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్‌గౌడ్ అన్నారు. 28న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా, రాస్తారోకో కార్యక్రమాలు చేపట్టామని, దీన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కని నవీన్, కార్యదర్శి చిన్న భూమేశ్, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహేందర్‌రావు, స్వామి, పూర్ణచందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

దరఖాస్తుల ఆహ్వానం

గంభీరావుపేట: మండల కస్తూరిబా గాంధీ విద్యాలయంలో పీఈటీ (వ్యాయామ ఉపాధ్యాయురాలు)గా పనిచేయడానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్న ఇన్‌చార్జి ప్రత్యేకాధికారి రాధ తెలిపారు. అర్హత పత్రాలతో పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

'కల్యాణలక్ష్మి' చెక్కు అందజేత

సిరిసిల్లరూరల్: సిరిసిల్ల అర్బన్ మండలం రగుడు గ్రామానికి చెం దిన రాజవ్వకు కల్యాణలక్ష్మీ చెక్కును తహసీల్దార్ రాజు శనివారం అందించారు. రాజవ్వ కూతురు జ్యోతి వివాహం జరగగా కల్యాణలక్ష్మీకి దరఖాస్తు చేసుకుంది. మంజూరైన చెక్కును తహసీల్దార్ అందించాడు. కార్యక్రమంలో సర్పంచ్ గంగయ్య పాల్గొన్నారు.

23 నుంచి మండలస్థాయి క్రీడాపోటీలు

ఎల్లారెడ్డిపేట: వెంకటాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 23, 24 తేదీల్లో మండలస్థాయి క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంఈవో మంకు రాజయ్య శనివారం తెలిపారు. 23న అండర్–14, 17 బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తామని, 24న అండర్ –14,17 బాలురు కబడ్డీ, ఖోఖో, వాలీ బాల్, అథ్లెంటిక్స్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడాకారులకు భోజన వసతితో పాటు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయండి

సిరిసిల్లఎడ్యుకేషన్: కంట్రిబ్యూటర్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1న నిర్వహించ తలపెట్టిన మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎస్ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు హరికృష్ణారెడ్డి శనివారం కోరారు. జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మహాధర్నా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షుడు రవీందర్, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణరావుపటేల్, రామనాథ్‌రెడ్డి, పెద్దింటి అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



ఎండీ. లియాఖత్ అలీ
అంశం : గుట్కాల నిషేధం
ఎస్సై, సిరిసిల్ల

సిరిసిల్లక్రైం: **ప్రశ్న:** సిరిసిల్లలో గుట్కాల విక్రయం అధికంగా ఉందంటున్నారు?

జవాబు: కార్మికులు అధికంగా ఉన్న ప్రాంతం కావడంతో గుట్కాలకు కాస్త గిరాకీ ఎక్కువే.

ప్రశ్న: జీవితాలను బుగ్గిపాలు చేసే గుట్కాలను నిషేదంపై..?

జవాబు: ఉన్నతాధికారుల ఆదేశానుసారం ప్రతినిత్యం గుట్కాలను పట్టుకునేందు చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న: గుట్కాల అమ్మకాలు ఎలా జరుగుతున్నట్లు తెలుస్తోంది?

జవాబు: కేవలం ఏజెన్సీలలో కాకుండా కిరాణం, పాన్‌షాప్‌లు, చాట్ బండార్లలో అమ్మకాలు జరగ్గా మాటు వేసి పట్టుకున్నాం.

ప్రశ్న: సరఫరా చేసే కేంద్రాలపై ఏం చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: దాదాపు 50 వరకు కేసులను నమోదు చేశాం. సిద్ధిపేట, కామారెడ్డి నుంచి వచ్చి అమ్మకాలు జరిపే వారిని అదుపులోకి తీసుకున్నాం.

ప్రశ్న: పట్టణంలో పూర్తిగా గుట్కాల అమ్మకాలు ఆగిపోయాయా?

జవాబు: గుట్కాలు అమ్మకాలు పూర్తిగా ఆగాయని చెప్పను. కానీ గతంలో దాడులు చేస్తే లక్షల విలువైన గుట్కాలు పట్టుపడ్డాయి. ఇప్పుడు వందల్లోనే ఉంటున్నాయి.

ప్రశ్న: భవిష్యత్‌లో గుట్కాల అమ్మకందారులపై చర్యలు ఏమిటి?

జవాబు: గుట్కా రహిత పట్టణంగా సిరిసిల్ల చేయాలన్న ఆదేశాలు మా అధికారుల నుంచి ఉన్నాయి. వాటిని పగడ్బందీగా అమలు చేస్తాం.

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి కి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల క్రింది ఫోన్ నంబర్లకు ఉ. 7-00 గం.ల నుండి రా. 8-00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
సిరిసిల్ల
జి. గణపతి, ACO (KNR) - 9885324209
బి.ప్రశాంత్, SR (SRCL) - 9441456587
టోల్‌ఫ్రీ నం. 1800 270 1083

సాక్షి
ఆదివారం ।
ఆగస్టు । 20 । 2017

Portal Updates:
www.sakshieducation.com
→ Intelligence Bureau ACIO Grade-II/Executive exam success tips
→ Admissions: TS ICET - 2017 Spot Admissions from 22nd August
→ Download SBI: Probationary Officers Interview Call Letter

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.



జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ఋగ్వేద కాలంలో ఆర్థిక ప్రామాణిక సంపదగా పరిగణించిన జంతువు ఏది?
1) గుర్రం 2) ఆవు
3) ఏనుగు 4) మేక

2. ఆర్య సంస్కృతిలో ఉండి, దాని నుంచి వెళ్లిపోయిన వారిని ఏమంటారు?
1) విప్రవినోదులు
2) అదండ్యులు 3) మ్లేచ్ఛులు
4) రత్నిన్‌లు

3. బుగ్గరామలింగేశ్వరాలయం ఎక్కడ ఉంది?
1) తాడిపత్రి (అనంతపురం)
2) ఒంటిమిట్ట (కడప)
3) గూడూరు (నెల్లూరు)
4) పానగల్లు (నల్లగొండ)

4. 'ఎద్దులతో భూమిని దున్నడాన్ని' దేనిలో వివరించారు?
1) శతపథ బ్రాహ్మణం
2) ఐతరేయ బ్రాహ్మణం
3) ఛాందోగ్య ఉపనిషత్తు
4) జైమినీయ ఉపనిషత్తు

5. విజయనగర సామ్రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్య స్వామి ముఖచిత్రం ఉన్న దేవాలయం ఏది?
1) ఛాయాసోమేశ్వరాలయం(పానగల్లు)
2) అలుమేలుమంగ ఆలయం (తిరుచానూరు)
3) విరూపాక్షాలయం (హంపి)
4) వీరభద్రాలయం (లేపాక్షి)

6. కింది వాటిలో 'వేదాంతాలు' అని వేటిని అంటారు?
1) అరణ్యకాలు 2) షట్‌దర్శనాలు
3) ఉపవేదాలు 4) ఉపనిషత్తులు

7. 'మీనాబజార్'ను ఏర్పాటు చేసిందెవరు?
1) బాబర్ 2) హుమాయూన్
3) అక్బర్ 4) జహంగీర్

8. 'హవ్యవాహనుడు' అని ఏ దేవుడిని పిలుస్తారు?
1) అగ్ని 2) ఇంద్రుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

9. ఉర్దూ ఆది కవి ఎవరు?
1) ఫిరదౌసి 2) అమీర్ ఖుస్రూ
3) జియావుద్దీన్ బరౌని
4) ఖాఫీఖాన్

10. గజల్ అనే పదానికి ఆధారమైన 'గజాల్' అంటే టర్కీ భాషలో ఏమని అర్థం?
1) కోకిల 2) జింక
3) గుర్రం 4) నెమలి

11. అరబ్బుల రాక ఫలితంగా భారత్‌లోకి ప్రవేశించిన వైద్య విధానం ఏది?
1) ఆక్యుపంక్చర్
2) అల్లోపతి 3) హోమియోపతి
4) యునాని

12. కింది వాటిలో సరైన జత ఏది?
1) సంగీత రత్నాకరం – శార్ఙ్గదేవుడు
2) మాన్‌సింగ్ – మనకుతుబల
3) మానస కవి – రాగతరంగిణి
4) పైవన్నీ సరైనవే

13. కింది వారిలో సంగీతకారులైన దంపతులు ఎవరు?
1) జహంగీర్, మెహరున్నీసా
2) హుమాయూన్, హమీదాబేగం
3) ఇబ్రహీం కులీకుతుబ్‌షా, భగీరథీదేవి
4) బాజ్ బహదూర్, రూపమతి

14. 'మాహిష్మతి' రాజధాని ఏ జనపదానిది?
1) అవంతి 2) అంగ
3) కాశీ 4) కాంభోజ

15. అమీర్ ఖుస్రూ ప్రారంభించిన నూతన సంగీత ప్రక్రియ ఏది?
1) తుమ్రీ 2) యక్షగానం
3) కవాలీ 4) జావళీ

16. భారతదేశ సంస్కృతికి రాజధాని ఏది?
1) మథుర 2) వారణాసి
3) తిరుపతి 4) ఉజ్జయిని

17. 'హ్యూమన్ కంప్యూటర్' అని ఎవరిని పిలుస్తారు?
1) కార్నేలియా సోరాబ్జీ
2) లీలా శాంసన్ 3) శకుంతలాదేవి
4) సుధారఘునాథన్

18. రొట్టెల పండుగను ఎక్కడ నిర్వహిస్తారు?
1) నెల్లూరు
2) అనకాపల్లి 3) తాడేపల్లిగూడెం
4) దురాజ్‌పల్లి

19. 'ఇండియన్ మాకియవెల్లి' అని ఎవరిని పిలుస్తారు?
1) సముద్రగుప్తుడు
2) కౌటిల్యుడు 3) కాళిదాసు
4) విశాఖదత్తుడు

20. కింది వాటిలో సరైన జత ఏది?
1) మల్లిమస్తాన్ బాబు – పర్వతారోహకుడు
2) దూబగుంట రోశమ్మ – సారా వ్యతిరేక ఉద్యమం
3) కె. విశ్వనాథ్ – చలనచిత్ర రంగం
4) పైవన్నీ సరైనవే

21. 'అయోధ్య' ఏ నదీ తీరంలో ఉంది?
1) నర్మద 2) గోమతి
3) సరయు 4) తపతి

22. 'కురుక్షేత్రం' ఏ రాష్ట్రంలో ఉంది?
1) హరియాణా
2) రాజస్థాన్ 3) బిహార్
4) గుజరాత్

23. పత్తిని చూసి 'భారతదేశ చెట్లపై ఉన్ని పెరుగుతుంది' అని పేర్కొన్న గ్రీక్ వాసి ఎవరు?
1) అలెగ్జాండర్
2) నియార్కస్ 3) ఏరియన్
4) సెల్యూకస్ నికేటర్

24. పిల్లలమర్రి(మర్రిచెట్టు) పర్యాటక కేంద్రం ఎక్కడ ఉంది?
1) చౌటుప్పల్ 2) మహబూబ్‌నగర్
3) కాళేశ్వరం 4) ఆలేరు

25. జైనమత ఐదో తీర్థంకరుడు సుమతినాథ చిహ్నం ఏది?
1) బైరి పక్షి 2) క్రౌంచ పక్షి
3) కోతి 4) మేక

26. ఖురాన్‌ను తన సింహాసనంపై ఉంచి రాజ్యపాలన చేసిన వారెవరు?
1) మొదటి బుక్కరాయలు
2) శ్రీకృష్ణ దేవరాయలు
3) రెండో దేవరాయలు
4) సాళువ నరసింహరాయలు

27. భారత జాతీయ పతాకాల తయారీకి ప్రభుత్వ అనుమతి పొంది, వాటిని ఎక్కడ తయారు చేస్తున్నారు?
1) జైపూర్ (రాజస్థాన్)
2) పోచంపల్లి (తెలంగాణ)
3) పొందూరు (ఆంధ్రప్రదేశ్)
4) హుబ్లీ (కర్ణాటక)

28. శ్రీ వైష్ణవ మత స్థాపకుడు ఎవరు?
1) పుండరీకాక్షుడు
2) యమునాచార్యులు
3) రామమిశ్రుడు 4) నాదముని

29. కింది వాటిలో సరైన జత ఏది?
1) మొదటి నరసింహదేవుడు – కోణార్క్ సూర్య దేవాలయం
2) షేక్ చినమౌలానా – నాదస్వరం
3) సారంగదేవుడు – సంగీత రత్నాకరం
4) పైవన్నీ సరైనవే

30. 'హైకూ' అనే ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ ఏ భాష నుంచి దిగుమతి అయింది?
1) ఫ్రెంచ్ 2) రష్యన్
3) జపనీస్ 4) జర్మన్

31. 'కనకపు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) కూర్గ్ 2) ముల్తాన్
3) రామేశ్వరం 4) శ్రీనగర్

32. 'పాటలీపుత్రం' నగర నిర్మాత ఎవరు?
1) బింబిసారుడు
2) బిందుసారుడు 3) అజాత శత్రువు
4) ఉదయనుడు

33. 'మధుర భక్తి' అని ఎవరి భక్తి మార్గానికి పేరు?
1) వల్లభాచార్యుడు 2) చైతన్యుడు
3) రామానందుడు 4) నింబార్కుడు

34. 'ఒంటెల సంత' జరిగే ప్రాంతం ఏది?
1) పుష్కర్ 2) జైపూర్
3) జోధ్‌పూర్ 4) ఉదయ్‌పూర్

35. కన్నడంలో రామాయణం రాసిందెవరు?
1) చామరసు
2) శ్రీధరదేవుడు 3) భట్టలంకదేవుడు
4) కుమార వ్యాసుడు

36. గజినీ మహమ్మద్‌తో పాటు భారతదేశానికి వచ్చిన వ్యక్తి ఎవరు?
1) ఫెరిస్తా 2) ఇబన్ బతూతా
3) అల్‌బెరూనీ 4) అమీర్ ఖుస్రూ

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) తిగావా – విష్ణు దేవాలయం
2) శ్రావణ బెళగొళ – బాహుబలి విగ్రహం
3) మహాబలిపురం – పంచ పాండవ రథాలు
4) పైవన్నీ సరైనవే

38. పండిట్ జస్రాజ్ ఏ రంగానికి చెందినవారు?
1) వైద్యం 2) సంగీతం
3) సాంకేతికం 4) నృత్యం

39. 'న్యూమిస్ మాటిక్స్' అంటే..?
1) సుందరంగా రాయడం
2) శాసనాల అధ్యయనం
3) ప్రాచీన లిపి అధ్యయనం
4) నాణేల అధ్యయనం

40. 'పట్టు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) సూరత్ (గుజరాత్)
2) భాగల్పూర్ (బిహార్)
3) తంజావూరు (తమిళనాడు)
4) భువనేశ్వర్ (ఒడిశా)

41. 'నలంద' అంటే..?
1) అమృతాన్నిచ్చేది
2) జ్ఞానాన్ని ఇచ్చేది 3) ఆదుకునేది
4) అజ్ఞానాన్ని అణిచివేసేది

42. కాశీని కట్నంగా పొందిన రాజెవరు?
1) బింబిసారుడు
2) మహా పద్మనందుడు
3) చంద్రగుప్త మౌర్యుడు
4) పురుషోత్తముడు

43. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) సంతూర్
2) వయోలిన్ 3) షెహనాయ్
4) తబలా

44. లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?
1) కైకాల సత్యనారాయణ
2) అమితాబ్ బచ్చన్
3) రేలంగి వెంకట్రామయ్య
4) కొంగర జగ్గయ్య

45. సరైన జత ఏది?
1) బైశాఖి – పంజాబ్
2) ఓనం – కేరళ
3) దాండియారాస్ – గుజరాత్
4) పైవన్నీ సరైనవే

46. సీతాకోక చిలుకల పార్కు ఎక్కడ ఉంది?
1) శ్రీనగర్ 2) బెంగళూరు
3) కటక్ 4) లక్నో

47. 'సాంఖ్య దర్శనాన్ని' సూత్రబద్ధం చేసిందెవరు?
1) కపిలుడు 2) బాదరాయణుడు
3) జైమిని 4) గౌతముడు

48. 'ఎయిర్ ఇండియా' నినాదం ఏది?
1) సత్యం, శివం, సుందరం
2) మీ జీవితం ఆనంద భరితం
3) మీ సౌధం, ఆకాశంలో
4) మీరే మా ప్రపంచం

49. 'భారతరత్న పతకం' ఏ ఆకు రూపంతో ఉంటుంది?
1) గులాబీ ఆకు
2) వేప ఆకు 3) మామిడి ఆకు
4) రావి ఆకు

50. అశ్వమేధ యాగానికి సిద్ధం చేసిన అశ్వాన్ని ఏమంటారు?
1) గోమత్ 2) చరమ
3) దద్రిక 4) అధివన

51. డోనా గంగూలీ ఏ నృత్యంలో ప్రసిద్ధి?
1) భరతనాట్యం
2) కూచిపూడి 3) కథక్
4) ఒడిస్సీ

52. వేదకాలంలో గోదాన వ్రతం ఏ దేవతా ప్రార్థనతో ప్రారంభమయ్యేది?
1) పూష 2) ఇంద్ర
3) వరుణ 4) సోముడు

53. జ్ఞానీ జైల్‌సింగ్ స్మారక స్థలం పేరు?
1) ఏక్తాస్థల్ 2) సమతాస్థల్
3) శక్తిస్థల్ 4) విజయ్‌ఘాట్

54. భారతదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి వచ్చిన తొలి వ్యక్తి ఎవరు?
1) ఫ్రాన్సిస్ జేవియర్
2) సెయింట్ థామస్
3) ఇగ్నేషియస్ లయోలా
4) మార్టిన్ లూథర్

55. 'మానవ మాత్రులచే నిర్మించినది కాదేమో..' అని ఫాహియాన్ దేన్ని చూసి అన్నాడు?
1) సారానాథ్ స్థూపం
2) దశావతార దేవాలయం
3) పాటలీపుత్రం
4) నలంద విశ్వవిద్యాలయం

56. పురాణాల ప్రకారం 'అనసూయ' ఎవరి భార్య?
1) వశిష్ఠుడు 2) భరద్వాజ
3) వామదేవుడు 4) అత్రి

57. ఎన్టీఈఆర్‌టీ చిహ్నంలో ఉన్న పక్షి ఏది?
1) నెమలి 2) చిలుక
3) పావురం 4) హంస

58. అంజాద్ అలీఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) వీణ 2) సరోద్
3) నాదస్వరం 4) తబలా

59. కింది వాటిలో సరైన జత ఏది?
1) గోల్‌గుంబజ్ – బీజాపూర్
2) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం – కోల్‌కతా
3) పొగాకు పరిశోధన కేంద్రం – రాజమండ్రి
4) పైవన్నీ సరైనవే

60. ఢిల్లీలో ఉన్న 'అందమైన క్రీడా మైదానం' ఏది?
1) చిదంబర స్టేడియం
2) చిన్నస్వామి స్టేడియం
3) వాంఖేడే స్టేడియం
4) ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 1	5) 3
6) 4	7) 2	8) 1	9) 2	10) 2
11) 4	12) 4	13) 4	14) 1	15) 3
16) 2	17) 3	18) 1	19) 2	20) 4
21) 3	22) 1	23) 4	24) 2	25) 2
26) 3	27) 4	28) 4	29) 4	30) 3
31) 2	32) 3	33) 2	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 4	40) 2
41) 2	42) 1	43) 3	44) 4	45) 4
46) 2	47) 1	48) 3	49) 4	50) 3
51) 4	52) 1	53) 1	54) 2	55) 3
56) 4	57) 4	58) 2	59) 4	60) 4

At what time will they meet?



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1-5): What approximate value should come in place of question mark (?) in the following questions?

1. $(\sqrt{8} \times \sqrt{8})^{(½)} + (9)^{(½)} = (?)^3 + \sqrt{8} - 340$
   a) 7 b) 19 c) 18 d) 9 e) 22
2. (19.97% of 781) + ? + (30% of 87) = 252
   a) 40 b) 50 c) 25 d) 70 e) 80
3. $(17.85)^2 \times 6.05 + (43.02)^2 \times 7.49 = ?$
   a) 15810 b) 18728 c) 16728 d) 14728 e) 12728
4. $(15 \times 0.40)^4 \div (1080 \div 30)^4 \times (27 \times 8)^4 = (3 \times 2)^{?+5}$
   a) 8 b) 3 c) 12 d) 16 e) None of these
5. (789.689 ÷ 25)% of 2160 = ? + 180.892
   a) 548 b) 505 c) 620 d) 590 e) 420

Directions (Q.No. 6 - 10): Study the following table and answer the questions given below it.

Production of kid's garments by six major Companies (in tonnes)

Month/ Companies	A	B	C	D	E	F
Jan	169	140	120	310	180	137
Feb	177	140	122	318	179	162
Mar	188	135	130	320	160	173
April	187	146	130	326	167	180
May	185	145	128	327	150	178


6. In which month the unit E has a contribution of approximately 15% in the total kid's garments production?
   a) May b) March c) April d) January e) None of these
7. Which of the following units shows continuous increase in production of kid's garments over months?
   a) A b) E c) D d) F e) None of these
8. In the case of Unit B, in which of the following pairs of months the production of kid's garments was equal?
   a) January, March b) March, April c) April, May d) January, February e) None of these
9. In the month of March, how many companies have a share of more than 25% of the total production of kid's garments?
   a) One b) Three c) Two d) Four e) None





10. What was approximate percentage decrease in garments production of unit E in March as compared to January?
    a) 8 % b) 10% c) 15% d) 18% e) None of these

Directions (Q.No.11-15): Study the following graph carefully to answer the questions that follow.



11. In which year was the difference between the students enrolled in B.Ed. and B. Tech. third highest?
    a) 2005 b) 2006 c) 2008 d) 2009 e) 2010
12. What was the percentage increase in number of students enrolled in B. Tech. in the year 2008 as compared to previous year?
    a) 150% b) 250% c) 450% d) 350% e) None of these
13. Number of students enrolled in B.Ed. in the years 2005 and 2009 together was approximately, what percentage of the total number of students enrolled in Medical over all the years together?
    a) 32% b) 37% c) 42% d) 46% e) 29%
14. What was the average number of the students enrolled in B. Tech. over all the years together?
    a) 400 b) 1600 c) 1800 d) 900 e) None of these
15. What was the respective ratio between the number of students enrolled in Medical in the year 2010 and the number of students enrolled in B.Ed. in the year 2007?
    a) 7 : 8 b) 8 : 5 c) 5 : 8 d) 7 : 9 e) None of these


Directions (Q.No. 16-20): Study the following information carefully and answer the given questions.


There are certain number of students studying in a school. In a survey it is found that 45.6% of total number of students like tea. 12.8% of total number of students like cold drink. 84.4% of total number of students like milk. 7% of students do not like any drink. 3.6% students like tea and cold drink. 10.2% of total students like cold drink and milk. 38.6% of total students like tea and milk. 2.6% students like all three drinks. Number of students who do not like any drinks is 35.

16. What is the number of students who like only milk?
    a) 204 b) 180 c) 193 d) 191 e) 229
17. What is the number of students who like both tea and cold drink but don't like milk?
    a) 5 b) 8 c) 13 d) 12 e) 18
18. What is the number of students who like exactly two drinks out of the given three options?
    a) 221 b) 223 c) 227 d) 229 e) 231
19. What is the number of students who like at least one drink?
    a) 455 b) 465 c) 475 d) 485 e) 500
20. What is the number of students who like at least two drinks?
    a) 232 b) 234 c) 236 d) 238 e) 240
21. Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?
    a) 8.30 a.m. b) 8.30 p.m. c) 10.20 a.m. d) 10.20 p.m. e) None of these

Key & Solutions

1. $8^{½} + 9^{½} = ?^3 + \sqrt{8} - 340$
   3 + 340 = $?^3$
   343 = $?^3$
   ? = 7 **Ans: a**
2. $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$
   156 + ? + 26 = 252
   ? = 70 **Ans: d**
3. $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$
   324 × 6 + 1849 × 7.5 = ?
   ? = 15811 ≅ 15810 **Ans: a**
4. $\frac{6^4}{36^4} \times (3^3 \times 2^3)^4 = 6^{?+5}$
   $\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$
   ∴ ? = 8–5 ⇒ 3 **Ans: b**
5. $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ? + 181$
   8 × 86 = ? + 181
   688 = 181 + ?
   ? = 507 ≅ 505 **Ans: b**
6. In April:
   $= \frac{167}{187+146+130+326+167+180} \times 100$
   $= \frac{167}{1136} \times 100 \cong 15\%$ **Ans: c**
7. For Only 'D' continuous increment available. **Ans: c**
8. In January & February, kid's garments production is equal. **Ans: d**
9. Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173
   = 1106
   25% ⇒ ¼ × 1106 = 277
   Only company 'D' has more than 277 **Ans: a**
10. Required % $= \frac{180-160}{180} \times 100\%$
    = 11.11% **Ans: e**
11. In 2005,
    Difference = 250 – 200 = 50
    In 2006,
    Difference = 250 – 150 = 100
    In 2007,
    Difference = 400 – 100 = 300
    In 2008,
    Difference = 350 – 200 = 150
    In 2009,
    Difference = 400 – 300 = 100
    In 2010,
    Difference = 500 – 250 = 250 **Ans: c**
12. Req.% $= \frac{350-100}{100} \times 100 = 250\%$ **Ans: b**
13. Req.% $= \frac{250+300}{150+300+250+200+450+350} \times 100$
    ≅ 32% **Ans: a**
14. Required average
    $= \frac{200+250+100+350+400+500}{6}$
    $= \frac{1800}{6} = 300$ **Ans: e**
15. Medical (2010) : B. Ed (2007) = 350 : 400
    7 : 8 **Ans: a**
16. Number of students who do not like any drink = 7% ⇒ 35
    Total students ⇒ 100%
    $\Rightarrow 35 \times \frac{100}{7} = 500$



No. of students who only like milk = 191 **Ans: d**
17. Students who only like tea and cold drink = 5 **Ans: a**
18. Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 **Ans: b**
19. Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 **Ans: b**
20. Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236 **Ans: c**
21. 

Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels 2 × 40 = 80 km
∴ Remaining distance = 30 km
time $= \frac{30}{40+50} = \frac{30}{90} = \frac{1}{3}$ hours
= 20 min
∴ They meet at 10:20 a.m. **Ans: c**

విద్యా, ఉద్యోగ సమాచారం;
ప్రవేశాలు, ఉద్యోగాలు, స్కాలర్‌షిప్‌లు,
ఫెలోషిప్‌లకు సంబంధించిన లేటెస్ట్
అప్‌డేట్స్ కోసం క్లిక్ చేయండి..
www.sakshieducation.com

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె

గంభీరావుపేట(సిరిసిల్ల): తమ సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో తపాలా ఉద్యోగులు చేపట్టిన ఆందోళన శనివారం నాలుగో రోజుకు చేరుకుంది. బ్రిటిష్ కాలంలో ఏర్పాటైన పోస్టల్ వ్యవస్థలో ఇంకా ఆ కాలం నాటి రూల్సే కొనసాగుతున్నాయని తపాలా ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్స్‌ట్రా డిపార్ట్‌మెంటల్ ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తున్న చాలీచాలని వేతనాలే అందుతున్నాయని తెలిపారు. డిమాండ్‌లు పరిష్కరించాలని అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ నాయకులు కోరుతున్నారు.


సమ్మె చేస్తున్న డాక్ సేవకులు

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు

- ఇబ్బందులు తొలగించేందుకే అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు
- ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

వేములవాడఅర్బన్: ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు అన్నారు. తిప్పాపూర్ ఆర్టీసీ బస్టాండ్‌అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం రూ. 64 లక్షలు మంజూరు చేయగా శనివారం బస్టాండ్ ఆవరణంలో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దర్శనానికి భక్తుల తాకిడి ఉంటుందన్నారు. ఎప్పుడు రద్దీగా ఉండే బస్టాండ్‌ను అభివృద్ధి చేయడానికే నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పట్టణంలోని అన్ని వీధుల్లో సీసీ రోడ్లు, మురికి కాల్వల పనులు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. మిషన్ భగీరథలో భాగంగా ఇంటింటికి నల్లా డిసెంబర్‌లో ఇవ్వడం జరుగుతుందన్నారు.

సూపర్ లగ్జరీ బస్సు ప్రారంభం

వేములవాడ ఆర్టీసీ డిపోలో నూతనంగా ఏర్పాటు చేసి న రెండు సూపర్ లగ్జరీ బస్సులను ఎమ్మెల్యే రమేశ్ బా బు ప్రారంభించారు. ఈ బస్సులు వేములవాడ నుంచి సికింద్రాబాద్ వెళ్లే ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయన్నారు. ఎంపీపీ రంగు వెంకటేశ్, జెడ్పీటీసీ గుడిసె శ్రీకాంత్, నగరపంచాయతీ చైర్‌పర్సన్ నామాల ఉమ, సర్పంచ్ దుర్గం విజయ, సెస్ డైరెక్టర్ జడల శ్రీనివాస్, ఎంపీటీసీ హై మాద్‌పాషా,పుల్కం రాజు, గడ్డం హన్మండ్లు, స్వయ ంప్రభ, దుర్గం పర్శరాములు, పొలాస నరేందర్ పాల్గొన్నారు.


సీసీ రోడ్డుకు భూమిపూజ చేస్తున్న రమేశ్‌బాబు

తపాలా ఉద్యోగుల వినూత్న నిరసన


ఒంటికాలుపై నిలబడి నిరసన తెలియజేస్తున్న ఉద్యోగులు

వేములవాడ: తపాలా ఉద్యోగులు ఈనెల 16 నుంచి చేపట్టిన నిరవధిక సమ్మె శనివారంతో నాల్గోరోజుకు చేరుకుంది. పట్టణంలోని భగవంత రావునగర్‌లో ఉన్న పోస్టాఫీసు ఎదుట ఉద్యోగులు ఒంటికాలుపై నిలబడి వినూత్నంగా నిరసన తెలిపారు. గ్రామీణ డాక్ సేవకుల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు బి. శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ ఎ. విద్యాసాగర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ డాక్ సేవకులకు ఇచ్చే వేతన సవరణ ఏడాదిగా కాలయాపన చేస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి వేతన సవరణ చేయాలని కోరారు. తమ డిమాండ్లు ఒప్పుకునేంత వరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. పి. రాజేందర్, బీ. భగీరథ్, డి. అనిల్, ఎ. అనిల్, ఎ.సాయికుమార్, . ఆర్. నాగరాజు, జి. తిరుపతి, ఎ. సుధాకర్, ఎస్. అరుణ, జి. నరేశ్ ఉన్నారు.

సెస్ డైరెక్టర్‌ను సస్పెండ్ చేయాలి

- కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చీటి ఉమేశ్‌రావు

ముస్తాబాద్(సిరిసిల్ల): ప్రజలను తప్పుదొవ పట్టిస్తూ.. బినామీ పేర్లతో కోట్లాది రూపాయలు ఆస్తులు కూడా బెట్టిన సెస్ డైరెక్టర్ విజయ రామారావును పార్టీ నుంచి పదవి నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చీటి ఉమేశ్‌రావు డిమాండ్ చేశారు. ముస్తాబాద్‌లో శనివారం విలేకరులతో ఉమేశ్‌రావు మాట్లాడారు. తాను సెస్ డైరెక్టర్‌పై చేసిన ఆరోపణలను రుజువు చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. తన సవాల్‌కు సెస్ డైరెక్టర్ చర్చకు సిద్ధపడకుండా పోలీసులను అడ్డం పెట్టుకుని పలాయనం చేశాడని ఆరోపించారు. నామాపూర్‌లో సర్వే నెంబర్లతో సహా ఎవరి దగ్గరి నుంచి ఎంతెంత కొనుగోలు చేశారో ప్రభుత్వం నుంచి డాక్యుమెంట్లు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. అవినీతిని అంతం చేస్తామని సీఎం కేసీఆర్ కృతనిశ్చయంతో చెప్పాడని, చిత్తశుద్ధి ఉంటే మంత్రి కేటీఆర్ ముస్తాబాద్‌లో అక్రమాలకు పాల్పడ్డ సెస్ డైరెక్టర్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిపై మంత్రి స్పందించాలన్నారు. ఆయన వెంట డీసీసీ కార్యదర్శి ఓరగంటి తిరుపతి, పట్టణాధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ ఎంపీటీసీ రాజయ్య, దీటినర్సింహులు, అగుళ్లరాజేశం, బైతి నవీన్, వెంకటస్వామి, ఉపేంద్ర, శ్రీనివాస్ ఉన్నారు.

ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదు

తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని సెస్ డైరెక్టర్ విజయరామారావు అన్నారు. ఉమేశ్‌రావు ఆరోపణలపై ఆయన సాక్షితో మాట్లాడారు. తన అల్లుడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉన్న తస్థానంలో ఉన్నాడన్నారు. ఆయనే కుటుంబ సభ్యులతో భూములు కొన్నాడన్నారు. తన కు ఎలాంటి బినామీ ఆస్తులు లేవన్నారు. ప్ర జా సేవ మినహా అవినీతికి పాల్పడలేదని తెలిపారు.

ఇండ్లు కోల్పోయిన వారికి పరిహారం ఇస్తాం

ఆర్డీవో పాండురంగ

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ పంచాయతీ పరిధిలోని బాకూర్‌పల్లి తండాలో వరదలతో ఇండ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వ పరంగా పరిహారం అందిస్తామని ఆర్డీవో నునావత్ పాండురంగ అన్నారు. తండాలో ఇండ్లు కోల్పోయిన బాధితుల వివరాలను శనివారం సేకరించారు. గతేడాది తండా పైనఉన్న కురుకుంట చెరువు తెగడంతో సుమారు 10ఇండ్లు కొట్టుకుపోయాయి. ఏడాదిగా వారికి ఏలాంటి పరిహారం అందలేదు. ఈ విషయం బాధితులు మంత్రి కేటీఆర్‌కు తెలుపగా స్పందించారు. బాధితుల వివరాలు సేకరించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో ఆర్డీవో వివరాలను సేకరించారు. గత ఏడాది ఇండ్లు కోల్పోయిన వారికి తక్షణ సహాయం అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తోట ఆగయ్య, ఏఎంసీ చైర్మన్ అందె సుభాశ్, సర్పంచ్ అమున, ఎంపీటీసీ ఏనుగు లత, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు నరేశ్, సీత్యా, బాధితులు పాల్గొన్నారు.


వివరాలు సేకరిస్తున్న ఆర్డీవో

డీఎస్ఈ ముట్టడికి బీటీఏ మద్దతు

సిరిసిల్లఎడ్యుకేషన్: ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులపై జరుగుతున్న వివక్షకు నిరసనగా ఈనెల 21న నిర్వహించే విద్యాశాఖ సంచాలకుల కార్యాలయం(డీఎస్ఈ) ముట్టడికి బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ)మద్దతు ప్రకటిస్తున్నట్లు జిల్లా అధ్య క్ష, కార్యదర్శులు మార్వాడి గంగరాజు, అంబటి రమేష్‌లు శనివారం తెలిపారు. స్థానిక బాలుర పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు జీవో–342 ప్రకారం పీజీ, ఎంఈడీ వంటి ఉన్నత చదువులు చదవడానికి అవకాశం ఉండేదని, ఈ జీవో స్థానంలో 26559 మెమో విడుదల చేసి ఉన్నత విద్యాభ్యాసం లేకుండా చేశారన్నారు. నూతనంగా జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే తొలగించాలని విద్యాశాఖ సంచాలకుల కార్యాలయాన్ని ముట్టడించే కార్యక్రమం తలపెట్టామని దీనిలో ఉపాధ్యాయులు విధిగా హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బూట్ల కనుకయ్య, దేవేందర్, బాబు, మారుపాక రాజు, సీహెచ్.రాజు, దేవయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ



ముస్తాబాద్(సిరిసిల్ల): మండలంలో పలు పాఠశాలలను జిల్లా విద్యాధికారి రాధాకిషన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముస్తాబాద్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. కేజీబీవీ, మోడల్‌స్కూల్‌ను తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించే అంశాలను మెరుగు పరచాలని సూచించారు. చీకోడు జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంఈవో అశోక్‌రావు ఉన్నారు.

శ్రమకు ఆత్మీయ సన్మానం

పోలీసులను సన్మానించిన ఎస్పీ

సిరిసిల్లక్రైం: జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన మో డ్రన్ థాణా పనుల్లో మమేకమైన పలువురు పోలీసులను ఎస్పీ విశ్వజిత్ కాంపాటి అత్మీయంగా సన్మానించారు. శనివారం పోలీస్‌స్టేషన్ భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం భవన నిర్మాణంలో శ్రమించిన పోలీసులను సన్మానించారు. ఏఎస్ఐ రామచంద్రం, కానిస్టేబుళ్లు చంద్రమౌళి, జగదీశ్‌ను అభినందించారు. డీఎస్పీ చంద్రశేఖర్ అవధాని, సీఐ శ్రీనివాస్‌రావు, ఎస్సైలు శేఖర్, లియాఖత్‌ఆలీ ఉన్నారు


కానిస్టేబుల్‌ను సన్మానిస్తున్న ఎస్పీ

‘ముత్యాల’కు శాఫ్‌హనర్ అవార్డు


ఎల్లారెడ్డిపేట: అవార్డు అందుకుంటున్న ప్రభాకర్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): ఎల్లారెడ్డిపేటకు చెందిన ఫొటోగ్రాఫర్ ముత్యాల ప్రభాకర్‌రెడ్డి శాఫ్ హనర్ అవార్డు అందుకున్నాడు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సిగ్మా ఆకాడమిక్ ఆఫ్ ఫొటోగ్రఫీ ఆధ్వర్యంలో శాఫ్ జాతీయ ఫొటో ఫేస్ట్ 2017 కార్యక్రమంలో శనివారం ఈ అవార్డు అందుకున్నాడు. కార్యక్రమంలో డాక్టర్ కే. సిన్హా, అనిల్ రైనాల్‌సింగ్, సుశాంతబెనర్జీ, భూపేశ్‌సి లిటిల్, ప్రభాకర్ కుసుమ, ఎంసీ శేఖర్, భార్గవ్ పాల్గొన్నారు.

రాజన్నకు కోడెమొక్కు

మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే కుమారుడు

వేములవాడ: స్థానిక ఎమ్మెల్యే రమేశ్‌బాబు కుమారుడు అరుణ్ జర్మనీ నుంచి రెండ్రోజుల క్రితం ఇక్కడకు వచ్చారు. తనతండ్రితోపాటు నగరపంచాయతీ చైర్‌పర్సన్ నామాల ఉమ, ఎంపీటీసీ స్వయంప్రభ, టీఆర్ఎస్ నాయకులతో కలసి రాజన్నను దర్శించుకున్నారు. స్వామివారికి కోడెమొక్కు చెల్లించుకున్నారు. జర్మనీ నుంచి వచ్చిన యువకుడు కోడె మొక్కు చెల్లించుకోవడాన్ని భక్తులు ఆసక్తిగా తిలకించారు.


మొక్కు చెల్లించుకుంటున్న అరుణ్

ఉపాధ్యాయుల కొరత తీర్చాలి

- టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి


డీఈవోకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

సిరిసిల్లఎడ్యుకేషన్: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీర్చాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్‌రెడ్డి కోరారు. ఈమేరకు శనివారం జిల్లా విద్యాధికారి రాధాకిషన్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదవి విరమణ చేసిన, ఆకస్మికంగా మృతి చెందిన ఉపాధ్యాయుల స్థానాల్లో నేటికీ ఎవరినీ నిచమించలేదన్నారు. ప్రత్యామ్నాయంగా విద్యాలంటీర్లను నియమించాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ముస్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 350 మంది విద్యార్థులు ఉన్నా, హిందీ బోధించే ఉపాధ్యాయులు లేరని తెలిపారు. సిరిసిల్ల శివనగర్ ప్రభుత్వ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు ఇటీవల చనిపోయారని, ఆయనస్థానంలో ఎవరినీ నియమించలేదని చెప్పారు. తక్షణమే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని ఆయన కోరారు. డీఈవోను కలిసినవారిలో ఉపాధ్యాయ ప్రతినిధులు ఎ.రాజేశ్వర్‌రావు, ఇ.కనుకయ్య తదితరులు ఉన్నారు.

డీఆర్‌డీవోగా రవీందర్

సిరిసిల్ల: జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి(డీఆర్‌డీవో)గా బి.రవీందర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లో రీజినల్ ఎంప్లాయిమెంట్ అధికారిగా పనిచేస్తున్న రవీందర్‌ను డీఆర్‌డీవోగా నియమించారు. ఇప్పటి వరకు డీఆర్‌డీవోగా డీఆర్వో శ్యామ్‌ప్రసాద్‌లాల్ అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. రవీందర్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్ల విస్తరణపై ఆగ్రహం

- పనుల్లో వేగం పెంచండి
- కలెక్టర్ కృష్ణభాస్కర్


గాంధీచౌక్‌లో రోడ్డు కొలతలు పరిశీలిస్తున్న కలెక్టర్ కృష్ణభాస్కర్

సిరిసిల్ల: జిల్లా కేంద్రంలో రోడ్ల విస్తరణ పనులపై కలెక్టర్ డి.కృష్ణభాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులను శనివారం ఉదయమే ఆయన తనిఖీ చేశారు. పనులు వేగవంతంగా సాగడం లేదని రాష్ట్ర మంత్రి కేటీఆర్ సమీక్ష సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విదితమే. మరోవైపు.. కలెక్టర్ కృష్ణభాస్కర్ నాలుగు రోజులుగా రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్నారు. శనివారం సైతం పనులు పరిశీలించి వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆర్ అండ్ బీ ఈఈ విఘ్నేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామానుజులారెడ్డి, పబ్లిక్ హెల్త్ డీఈఈ భద్రయ్య, ఏఈలు రవికుమార్, అరుణ్, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ ట్విటర్‌కు రోడ్ల దుస్థితి ఫొటోలు.
బీవైనగర్‌లో బురదమయమైన రోడ్ల ఫొటోలను కొందరు యువకులు శనివారం కలెక్టర్ ట్విట్టర్‌కు పోస్ట్ చేశారు. ఆయన ఆ ఫొటోలను పరిశీలించి మున్సిపల్ అధికారులతో మాట్లాడారు. పట్టణంలోని రోడ్ల దుస్థితిపై కలెక్టర్ దృష్టిసారించారు.

శనిత్రయోదశి వేడుకలు


భీమన్నగుడిలోని నవగ్రహాలకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

వేములవాడ: రాజన్న ఆలయ అనుబంధ శ్రీభీమేశ్వర స్వామి ఆలయంలో శనివారం శనిత్రయోదశి వేడుకలు జరిగాయి. వివిధప్రాంతల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులు నవగ్రహాలకు ప్రత్యేకపూజలు చేశారు.

ఈనెల 23న హుండీ లెక్కింపు
వేములవాడ రాజన్న హుండీని ఈనెల 23న ఓపెన్‌స్లాబ్‌లో లెక్కించనున్నట్లు ఈవో దూస రాజేశ్వర్ తెలిపారు. శ్రావణమాసం సందర్భంగా పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు సమర్పించిన కట్న, కానుకలతో హుండీలు నిండినట్లు ఆయన వివరించారు.

ఆర్టీసీ బస్టాండ్‌లకు ఆధునిక హంగులు

జేఎండీ రమణారావు


బస్టాండ్‌ను పరిశీలిస్తున జేఎండీ రమణారావు, కలెక్టర్ కృష్ణభాస్కర్

సిరిసిల్ల: జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లను ఆధునికీకరిస్తామని టీఎస్ ఆర్టీసీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రమణారావు తెలిపారు. స్థానిక కొత్త, పాత బస్టాండ్‌లను కలెక్టర్ కృష్ణభాస్కర్‌తో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. కొత్తబస్టాండ్ అభివృద్ధికి ఇప్పటికే రూ.53 లక్షలు మంజూరు చేశామని, పనులు ప్రగతి దశలో ఉన్నాయన్నారు. లైటింగ్, మరుగుదొడ్లు, ప్రయాణికులు కూర్చునే సీట్లు, ఫ్లోరింగ్ పనులు చేస్తున్నట్లు వివరించారు. మున్సిపల్ ఆధీనంలోని పాతబస్టాండ్‌ను అన్ని హంగులతో అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ప్రయాణికులకు మరిన్ని సౌకర్యం కల్పించేందుకు ఆర్టీసీ చర్యలు తీసుకుంటోందని అన్నారు. కలెక్టర్ కృష్ణభాస్కర్, ఆర్టీసీ డీఎం వెంకటరమణ, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు. వర్షంలోనూ అధికారులు పర్యటించడం గమనార్హం.

'మహా' గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు

కోనరావుపేట(వేములవాడ): మహారాష్ట్ర గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు పర్యటన కోసం నాగారం గ్రామంలో ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యాసాగర్‌రావు నాగారం గ్రామవాసి. సెప్టెంబర్ 2న ఆయన తన స్వగ్రామంలో పర్యటిస్తారు. జీఎంఆర్, వరలక్ష్మి సెంటర్ ఫర్ ఎంపవర్‌మెంట్, లైవ్ హుడ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు వృత్తివిద్యా కోర్సుల్లో శిక్షణ ఇస్తారు. ఈకార్యక్రమాన్ని గవర్నర్ ప్రారంభిస్తారు. కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే రమేశ్‌బాబు తదితరులు హాజరవుతారు. ఈక్రమంలో హెలిపాడ్, సభాస్థలి కోసం శనివారం ఏర్పాట్లు పరిశీలించారు. కోదండరామస్వామి గుట్ట పక్కనే సభ కోసం స్థలాన్ని ఎంపిక చేశారు. సర్పంచ్ గోపాడి జ్యోతి, ఎంపీటీసీ తీగల రవీందర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ శ్రీకుమార్ పాల్గొన్నారు.

22న ఎస్టీ హాస్టల్ ప్రారంభం

సిరిసిల్లఎడ్యుకేషన్: జిల్లాకు గిరిజన బాలికల వసతి గృహం మంజూరైందని కలెక్టర్ కృష్ణభాస్కర్ శనివారం తెలిపారు. గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 2017–18కు గాను స్టూడెంట్ మేనేజ్‌మెంట్ హాస్టల్ మంజూరైందని, దీనిని ఈనెల 22న ప్రారంభిస్తామన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం నుంచి డిగ్రీ, పాలిటెక్నిక్, వృత్తివిద్యా కోర్సులు చదువుతున్న గిరిజన విద్యార్థులు ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఇందుకోసం తమను సంప్రదించాలని సూచించారు.

DSC-SGT
2వ బ్యాచ్ : 20-08-2017 (10am నుండి)
శ్రీ ప్రణతి కామారెడ్డి
హాస్టల్ వసతి కలదు
సెల్: 9440011131

1994 నుండి అత్యుత్తమ శిక్షణ ద్వారా అనేక ఉద్యోగాల సాధించిన సంస్థ
ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సెక్షన్ ఆఫీసర్
FREE DEMO నేడే @ 10am
By State No: 1 Faculty
ప్రతిరోజు మ్యాథ్స్, అర్థమెటిక్స్‌పై ప్రత్యేక శిక్షణ
KITS కోచింగ్ సెంటర్
KNR. 9346217513

స్టేట్ ఫేం Shortcut Expert సదానందం సార్ ఆధ్వర్యంలో
FOREST బీట్ ఆఫీసర్ సెక్షన్ ఆఫీసర్
బ్యాచ్‌లు ప్రారంభం
స్పెషల్ Paper-II (MATHEMATICS)
@ 10am - 1pm & 5:30pm - 8:30pm
BITA Maths Academy
Near IOB, Mukarampura, KNR
9533282026

రాజన్న సన్నిధిలో భక్తుల రద్దీ



వేములవాడ: శ్రావణమాసం చివరి దశకు చేరుకోవడంతో భక్తుల రద్దీ క్రమంగా పెరుగుతూనే ఉంది. శనివారం సైతం రాజన్నను దర్శించుకునేందుకు వేలాది మంది తరలివచ్చారు. రద్దీ దృష్ట్యా ఆలయ అధికారులు కేవలం లఘు దర్శనాలనే అనుమతించారు. ఏర్పాట్లను ఈవో దూస రాజేశ్వర్, ఏఈవోలు దేవేందర్, ఉమారాణి పర్యవేక్షించారు.



బద్దిపోచమ్మకు బోనం మొక్కులు
రాజన్నను దర్శించుకున్న భక్తులు బద్దిపోచమ్మకు బోనం మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచే పెద్దఎత్తున అమ్మవారి ఆలయానికి తరలివచ్చి బోనం మొక్కులు చెల్లించుకున్నారు. వర్షం కురుస్తున్నప్పటికీ లెక్కచేయకుండా భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

'సాక్షి' ఏజెంట్‌గా చేరండి... ఆర్థికంగా ఎదగండి...
భాగస్వామ్యమునకు ఇదే మా ఆహ్వానం
పత్రికలో... వార్తల సేకరణ మరియు ప్రచురణ ఒక ఎత్తయితే..
ఆ పత్రికను జనం చెంతకు చేర్చడము మరో యజ్ఞం...
నియమ నిబంధనలు :
1) డిపాజిట్ రుసుము చెల్లించగల స్తోమత కలిగి ఉండాలి.
2) స్థానికులు అయి ఉండాలి. 3) ప్రతి నెలా బిల్ సక్రమంగా చెల్లించగలగాలి.
4) పేపర్ ఆలస్యము లేకుండా చందా దారులకు అందజేయగలగాలి.
ఫోన్ : 1800 270 1083 (ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల వరకు)
వివరాల కొరకు పైన ఇవ్వబడిన ఫోన్ నెంబర్ ద్వారా మమ్మల్ని నేరుగా సంప్రదించండి.
థర్డ్ పార్టీల ద్వారా పంపబడిన అప్లికేషన్స్ స్వీకరించబడవు.
ఈ ప్రకటన ! ఏజెన్సీ ప్రాతినిధ్యం లేని ప్రాంతాలకు మాత్రమే...
SAKSHI



వేములవాడ రాజన్న అనుబంధ శ్రీభీమేశ్వర ఆలయంలో మూడు దశాబ్దాల క్రితం నవగ్రహాలు ఏర్పాటు చేశారు. రాజన్న అనుబంధ ఆలయాల్లోనే నవగ్రహాల గుడి ఉంటుందని అర్చకులు తెలిపారు.

వేములవాడ	వేములవాడఅర్బన్	చందుర్తి	కోనరావుపేట	బోయినపల్లి
97053 46626	98487 10338	97053 46628	93969 27537	94402 31083

నయా మాల్!

వేములవాడ: ఓ ప్రైవేటు కంపెనీ కొత్త డిజైన్‌లో అక్వేరియాన్ని అందుబాటులోకి తెచ్చింది. దాని విక్రయాలను సేల్స్ బాయ్స్‌కు అప్పగించింది. వారు డోర్ టూ డోర్‌తో పాటు రహదారులు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, బిజినెస్ సెంటర్లలో వీటిని ప్రదర్శనకు పెట్టి విక్రయిస్తున్నారు. డిజైన్, నాణ్యతను బట్టి రూ.150, రూ.250, రూ.350 వరకు ధరల్లో అందుబాటులో ఉన్నాయి.



పట్టణంలో సూపర్‌మార్కెట్లు	: 5
బట్టల దుకాణాలు	: 12
బ్యాంగిల్స్ షాపులు	: 10
మ్యాచింగ్ సెంటర్లు	: 5
లేడీస్ ఎంపోరియమ్స్	: 2
రెడీమేడ్ ఆర్నమెంట్ షాపులు	: 2
ఉపాధి పొందుతున్న యువతుల సంఖ్య.. సుమారు	: 100

అన్నింటా ఆమె..!

పురుషులతో సమానంగా పనిలో..
కిరాణాలు.. లేడీస్ ఎంపోరియాల్లో..
బట్టల దుకాణాలు..
సూపర్ మార్కెట్లలోనూ ఉపాధి
వ్యాపార, వాణిజ్య రంగాల్లో ఉద్యోగాలు
కుటుంబాలకు బాసట



సూపర్ మార్కెట్‌లో విధులు నిర్వర్తిస్తున్న యువతులు

వేములవాడ: డిగ్రీ చదివిన రజిత అనే యువతి ఇంటికే పరిమితం కాలేదు.. తన కుటుంబానికి ఆసరాగా ఉండాలనే లక్ష్యంతో చిన్నపాటి ఉద్యోగమైనా చేయాలని నిర్ణయించుకుంది.. ఇందులో భాగంగానే పట్టణంలోని ఓ సూపర్ మార్కెట్‌లో పనికి కుదిరింది. కంప్యూటర్ నాలెడ్జ్ అదనపు అర్హత కావడంతో బిల్లింగ్ సెక్షన్‌లో ఆమెకు ఉద్యోగం వచ్చింది. దాదాపు ఐదేళ్లుగా ఆ ఉద్యోగం చేస్తూ నెలవారీ వేతనంతో తన కుటుంబానికి ఆర్థికంగా భరోసా కల్పిస్తోంది.. ఇట్లా పట్టణంలోని సుమారు వంద మంది యువతులు, (ఇందులో వివాహమైన వారు సైతం ఉన్నారు) సూపర్‌మార్కెట్లు, బట్టల దుకాణాలు, గాజుల దుకాణాలు, మ్యాచింగ్ సెంట్లు, రెడీమేడ్ ఆభరణాల షాప్స్‌ల్లో ఉద్యోగాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

“ ఉద్యోగం చేయాల్సిందే..



చదువు పూర్తి కాగానే ఉద్యోగం చేయాలనుకున్న. పదేళ్లకింద సూపర్‌మార్కెట్‌లో సేల్స్‌గర్ల్‌గా పనిలో చేరా. కుటుంబాలకు బాసటగా నిలవడంతోపాటు స్వయం ఉపాధి పొందుతున్న. ప్రతీ మహిళ వంటింటికే పరిమితం కాకుండా ఉద్యోగం చేయాలి. తద్వారా సామాజిక స్పృహ పెరుగుతుంది. సమాజంలో మేం ఎలా ఉండాలో అర్థమవుతుంది.

- పద్మ, వేములవాడ

డబ్బు విలువ తెలుస్తుంది



మేం స్వయంగా ఉద్యోగం చేస్తుంటే.. ఆర్థిక ఇబ్బందులపై అవగాహన వస్తుంది. ఇదేసమయంలో డబ్బు విలువ ఏమిటో తెలుస్తుంది. అన్ని అంశాలపై అవగాహన వస్తుంది. ఎవరితో ఎలా వ్యవహరించాలనే క్రమశిక్షణ అలవడుతుంది. మహిళలకూ స్వేచ్ఛ లభిస్తుంది. ప్రతీవ్యక్తి పనిలో నిమగ్నమైతే ఆ కుటుంబం ఆటోమేటిక్‌గా డెవలపవుతుంది.

- అనూష, వేములవాడ ”

జనాభా	4650
ఓటర్లు	1025
నివాసాలు	189

వేములవాడ: నగరపంచాయతీ పరిధిలోని ప్రధాన 14వ వార్డు(జనరల్)లో సమస్యలు తిష్టవేశాయి. స్థానిక ఎమ్మెల్యే ఈవార్డు పరిధిలోనే నివాసం ఉంటారు. ఆయన నివాసం నుంచి మొదలుకుని కోరుట్ల బస్టాండ్ వరకు వార్డు విస్తరించింది. ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల ప్రధాన నాయకులు, అధికారులు ఇక్కడే ఉంటారు. కానీ, సమస్యలు యథాతథంగా స్థానికులను పట్టిపీడిస్తూనే ఉంటాయి.

వార్డు సమస్యలు.. కౌన్సిలర్ వాయిస్

14వ వార్డు

పాలకుల నిర్లక్ష్యం



వార్డు కౌన్సిలర్‌గా రెండోసారి గెలిచిన. నాపై ఓటర్లు పెట్టుకున్న నమ్మకానికి ఇది నిదర్శనం. కానీ, పాలకవర్గం సక్రమంగా పనిచేయక ప్రజా సమస్యలు పరిష్కరించలేకపోతున్న. ప్రజలకు న్యాయం చేయలేకపోతున్న. డ్రెయినేజీలు, రోడ్లు నిర్మించాలని, వీధిదీపాలు ఏర్పాటు చేయాలని, తాగునీటి సమస్య పరిష్కరించాలని ప్రతీ సమావేశంలో ప్రస్తావించినా ప్రయోజనం లేకుండాపోతోంది.

- గన్నమనేని రామారావు, కౌన్సిలర్



బురదమయమైన రోడ్డు

ప్రధాన సమస్యలివీ..

- మెయిన్‌రోడ్డు గుంతలుపడి అధ్వానంగా తయారైంది
- అంతర్గత రహదారులదీ ఇదే దుస్థితి
- చాలాప్రాంతాల్లో డ్రెయినేజీలు లేవు. ఉన్నవాటిని శుభ్రం చేయరు
- అంతర్గతపైపులైన్ నిర్మించక తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా తయారైంది
- ఎక్కడపడితే అక్కడే చెత్తకుప్పలు పేరుకుపోవడంతో దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నాయి.

Public Demond

లీకేజీలు సరిచేయరా..?



కాలేజీ ముందు నల్లానీటి పైప్‌లైన్ లీకవుతంది. నీళ్లన్నీ రోడ్డుపైకి వస్తున్నయి. నెలరోజులైనా లీకేజీ అరికట్టే నాథుడేలేడు. అధికారుల దృష్టికి తీసుకుపోయినా ప్రయోజనం లేదు. లీకేజీని ఎప్పుడు సరిచేస్తారో అధికారులే చెప్పాలి.

- రేగుల శ్రీనివాస్

ఎటుజూసినా బురదే..



పట్టణంలో ఎక్కడ జూసినా బురదే గనిపిస్తంది. రెండ్రోజ్నుంచి కురుస్తున్న వర్షానికి మెయిన్‌రోడ్డు సహా సందుల్లోని రోడ్లన్నీ బురదగా మారినయి. కోట్ల రూపాయలు వస్తున్నయని పత్రికల్లో ప్రకటనలిస్తున్న పాలకులు రోడ్లను ఎప్పుడు బాగు చేస్తరో చెప్పాలి.

- వెంకట్

నల్లానీళ్లు ఎప్పుడిస్తరు?



సాయినగర్ దిక్కు నల్లానీళ్లు వస్తనేలేవు. పదిరోజుల్నుంచి నీళ్లులేక ఇబ్బందులు పడుతున్నం. ఇక్కడోళ్లు ఏం నీళ్లు తాగాల్నో సార్లే జెప్పాలి. నల్లానీళ్లు ఎప్పుడిస్తరో అధికారులు జెప్పాలి. ఓ దిక్కు వర్షాలు పడుతున్నా తాగేందుకు చుక్కనీరు లేదు.

- సారవ్వ



శ్రీరాజరాజేశ్వర: జయ జానకి నాయక (వేములవాడ) 11.00, 2.00, 6.00, 9.00

శివరామకృష్ణ: లై (వేములవాడ) 11.00, 2.00, 6.00, 9.00

టీకాల శిబిరం తనిఖీ

- కొనసాగుతున్న మీజిల్స్, రుబెల్లా టీకాల కార్యక్రమం

బోయినపల్లి: మండలంలో మీజిల్స్, రుబెల్లా టీకాల శిబిరాల పనితీరును శనివారం ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమన్‌రావు తనిఖీ చేశారు. బూర్గుపల్లిలో టీకాలు వేస్తున్న సిబ్బందితో మాట్లాడారు. పిల్లలకు టీకాలు వేసే విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాంతకమైన మీజిల్స్, రుబెల్లా వ్యాధులు నిర్మూలించడం కోసం ప్రభుత్వం ఉచితంగా 9 నుంచి 15 ఏళ్లలోపు వయసున్న బాలబాలికలకు టీకాలు వేసే కార్యక్రమం చేపట్టిందన్నారు. తప్పిపోయిన వారు మాప్ ఆఫ్ రౌండ్‌లో టీకాలు వేయించుకోవాలన్నారు. ఆయన వెంట హెల్త్ సూపర్‌వైజర్ రాజు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులున్నారు.

పీహెచ్‌సీ పరిధిలోని తడగొండ, బూర్గుపల్లి, గుండన్నపల్లి, స్తంబంపల్లి, మల్కాపూర్ గ్రామాల్లోని పాఠశాలల్లో రుబెల్లా, మీజిల్స్ టీకాల శిబిరాలను నిర్వహించినట్లు వైద్యాధికారి మహేశ్ తెలిపారు. ఐదు గ్రామాల్లో 305 మంది విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులు హెల్త్ సూపర్‌వైజర్ రాజు, ఏఎన్‌ఎంలు వసంత, వరలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉయ్యాల రాజమణి, ఆశా కార్యకర్తలు తదితరులున్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న సుమన్‌రావు

వేములవాడఅర్బన్: చిన్నారులందరికీ టీకాలు తప్పనిసరిగా వేయించాలని ఎంపీపీ రంగు వెంకటేశ్ అన్నారు.వట్టెంలలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా, టీకాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

చందుర్తి: మండలంలోని పలు గ్రామాల్లోని దేవాలయాలన్నీ భక్తులతో శనివారం కిటకిటలాడాయి. చివరి శ్రావణ శనివారం కావడంతో మండల కేంద్రంలోని గండి హనుమాన్ దేవాలయంతో పాటు మల్యాల, బండపల్లి గ్రామాల్లోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయాలు, లింగంపేట శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం భక్తులతో నిండి పో యాయి. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

రుద్రంగి(చందుర్తి): రుద్రంగి మండల కేంద్రంలో కేంద్ర గ్రామీణ తపాలా ఉద్యోగులు శనివారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. రుద్రంగి సబ్ పోస్టాఫీసు పరిధిలో పని చేస్తున్న ఉద్యోగులు ఏఐజీడీఎస్‌యూ ప్రతిపాదించిన సవరణలతో కమలేష్‌చంద్ర కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేస్తూ గ్రామీణ తపాల సిబ్బందికి 8గంటల పని కల్పించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో కమలాకర్, రాజేందర్, అశోక్, నారాయణ, యాదగిరి, గణేశ్, ప్రశాంత్, అంజయ్య, లావణ్య, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి: ఎస్సై

కోనరావుపేట: విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఎస్సై ఎం. రమేశ్ అన్నారు. నిమ్మపల్లి నుంచి ఐదుగురు యువకులు విక్కుర్తి రఘుపతి, విక్కుర్తి రాఘవ, ఇస్లావత్ గంగరాజు, ఇస్లావత్ గంగానాయక్, చెకుట బాలకిషన్ యాదవ్ కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. వీరి ఆధ్వర్యంలో శనివారం పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దొంతరవేణి రజిత, ఎస్‌ఎంసీ చైర్మన్ ఎలగందుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలి

కోనరావుపేట: గ్రామాల్లోని నిరుపేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని ఎంపీటీసీ బడే క్రాంతి అన్నారు. కనగర్తిలో సాంబారి నీలిమ, చేపూరి విజయలకు రూ. 51 వేల చొప్పున కల్యాణలక్ష్మి చెక్కులను శనివారం అందజేశారు. ఆయన వెంట టీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఓదెల రమేశ్, నాయకులు బత్తుల నర్సయ్య, రవి, స్వామి తదితరులు ఉన్నారు.

ఫ్రెషర్స్ డే హంగామా..



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

వేములవాడ: పట్టణంలోని వివేకానంద కళాశాల విద్యార్థులు ఫ్రెషర్స్‌డే హంగామాను శనివారం జరుపుకున్నారు. పట్టణంలోని త్రినేత్ర ఫంక్షన్‌హాలులో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటా–పాటతో ఎంజా య్ చేశారు. ఉదయం నుంచే వర్షం కురుస్తుండటంతో విద్యార్థులంతా ఇక్కడే ఉంటూ ఆడుతూ...పాడుతూ గడిపారు. విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి భోజనాలు చేశారు. అనంతరం సీనియర్స్‌కి జూనియర్స్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళా శాల నిర్వాహకులు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

'శంఖారావం' పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీసీపీఎస్ఈఏ నాయకులు

వేములవాడఅర్బన్: సీపీఎస్ విధానం రద్దుకు 20న శంషాబాద్‌లో నిర్వహిస్తున్న శంఖారావం సభను విజయవంతం చేయాలని టీసీపీఎస్ఈఏ మండల అధ్యక్షుడు రమణ అన్నారు. నూకలమర్రిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ శనివారం శంఖారావం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో లక్షా ఇరవైవేల మంది ఉద్యోగులు ఐక్యంగా పోరాడినప్పుడే సీపీఎస్ విధానం రద్దు సాధ్యమవుతుందన్నారు. అన్ని సంఘాల ఉద్యోగులు సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాలు తిరుపతి, వెంకటేశ్వర్లు, గడప మధుకర్, శ్రీకాంత్, అజయ్‌కుమార్, ఐలయ్య, సావిత్రి, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

'ముట్టడి'ని విజయవంతం చేయండి

వేములవాడఅర్బన్: ఈ నెల 21న హైదారబాద్‌లో సీ, డీఎస్సీ కార్యాలయ ముట్టడి విజయవంతం చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఫారం లక్ష్మీనారాయణ అన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కిషన్, రాజయ్య, రామస్వామి, అంజయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

హరితహారంపై సాంస్కృతిక ప్రదర్శన



ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

కోనరావుపేట: రామన్నపేట, సుద్దాల గ్రామాల్లో జిల్లా పౌర సంబంధాల శాఖ సౌజన్యంతో శనివారం హరితహారం కార్యక్రమంపై సాంస్కృతిక కళాప్రదర్శన నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీంలీడర్ ఎడమల శ్రీధర్‌రెడ్డి బృం దంచే ఆటాపాటా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన సాంస్కృతిక కళాకారుల ప్రదర్శనలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని ప్రజలు విజయవం తం చేయాలని కోరారు. కార్యక్రమంలో బృందం సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్డీవోకు వినతిపత్రం

వేములవాడఅర్బన్: జిల్లా బెడ బుడగ జంగాల కులస్తులకు కులధృవీకరణ పత్రాలు కార్యదర్శుల వాగ్మూలం నుంచి నేరుగా కులధృవీకరణ పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షుడు మిర్యాల దేవయ్య, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సైదులు, కులస్తులు కలిసి ఆర్డీవో పాండురంగాకు శనివారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వినుకొండ రవి, ప్రభు, రామస్వామి, రమేశ్, బాలకిషన్, వెంకటేశం, రాజేశం పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



దూస రాజేశ్వర్

అంశం : హుండీ లెక్కింపు

రాజన్న ఆలయ ఈవో



వేములవాడ: **ప్రశ్న:** హుండీ లెక్కింపులో భద్రతా చర్యలు ఎలా తీసుకుంటున్నారు..?

జవాబు: ప్రతి బుధవారం హుండీ లెక్కింపు నిర్వహించాలని అనుకున్నాం. అయితే భక్తుల రద్దీ దృష్ట్యా ఇది సాధ్యం కావడం లేదు. రద్దీ తక్కువగా ఉన్న సమయాల్లో హుండీ లెక్కింపు చేపడుతున్నాం. ఈనెల 23న హుండీ లెక్కింపు నిర్వహిస్తున్నాం. హుండీ లెక్కింపు సందర్భంగా తాను, తనతోపాటు దేవదాయశాఖ అధికారులు, ఎస్పీఎఫ్ సిబ్బంది, పోలీసుల కనుసన్నల్లో హుండీ లెక్కింపు కొనసాగుతుంది.

ప్రశ్న: హుండీ లెక్కింపులో నిబంధనలు పాటిస్తున్నారా..?

జవాబు: హుండీ లెక్కింపు సందర్భంగా రాష్ట్ర దేవాదాయశాఖ ఇచ్చిన నిర్ణయాలను పాటిస్తున్నాం. అయితే సిబ్బంది కొరత కారణంగా స్వచ్ఛంద సంస్థలకు చెందిన మహిళా భక్తులను హుండీ లెక్కింపులో కొనసాగిస్తున్నాం. పురుషులను లుంగీలపైనే అనుమతిస్తున్నాం. సీసీ కెమెరాల పుటేజీలను సైతం పరిశీలిస్తున్నాం.

ప్రశ్న: హుండీలను తరలించడంలో జాగ్రత్తలేమిటీ...?

జవాబు: హుండీలలోని డబ్బులను సంచుల్లోకి నింపేసిన తర్వాత వాటిని ఆలయ అధికారి సమక్షంలో సీల్ చేస్తాం. ఆ తర్వాత భద్రతా సిబ్బంది ఆధ్వర్యంలో ఆ సంచులను స్వామి వారి ఓపెన్‌స్లాబ్‌లో జరిగే హుండీ లెక్కింపు వరకు తీసుకొచ్చి ఇక్కడున్న అధికారుల సమక్షంలోనే తిరిగి వాటిని తెరుస్తాం. ఎక్కడైనా హుండీ లెక్కింపులో చోరీకి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటున్నాం.

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి కి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల క్రింది ఫోన్ నంబర్లకు ఉ. 7-00 గం.ల నుండి రా. 8-00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

వేములవాడ

జి. గణపతి, ACO (KNR) - 9885324209

టోల్‌ఫ్రీ నం. 1800 270 1083

ఎన్ఐవోఎస్ పరీక్షలు రాయాలి

- జెడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి

బోయినపల్లి: గ్రామాల్లోని ప్రజలు ఆదివారం నిర్వహించే ఎన్ఐవోఎస్ పరీక్షలు రాసి తమ ప్రతిభ చూపాలని జెడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్ఐవోఎస్ పరీక్షల నిర్వహణపై సాక్షరభారత్ గ్రామ కో ఆర్డినేటర్లకు ఓరియెంటేషన్ నిర్వహించారు. వివిధ గ్రామాల్లోని 220 మందిచే పరీక్షలు రాయించాలని అధికారులు మండల టార్గెట్ పెట్టారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరీక్షకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఎంఎల్‌వో రాంరెడ్డి, సాక్షరాభారత్ కో ఆర్డినేటర్లు తదితరులున్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ లచ్చిరెడ్డి



బావుసాయిపేటలో సమావేశమైన వృద్ధుల సంఘం

Senior Citizen

WeekenD Special

8&9 సాక్షి

ఆదివారం | ఆగస్టు | 20 | 2017

మలిసంధ్యలో సంఘటితమై..

- వృద్ధులకు భరోసా
- కన్నవాళ్ల కడుపు మాడ్చితే.. సంఘం అండదండ
- ఆర్థిక అవసరాలకు బాసట

సిరిసిల్ల: కాయకష్టం చేసి పిల్లలను పెంచి పెద్దచేసి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులు వారు. వయసు మీదపడి శరీరం సహకరించక రోగాలు, నొప్పులతో మంచంపట్టిన పరిస్థితుల్లో నా అనేవాళ్ల ఆదరణ కరువై మా కొడుకు గంజి పోస్తలేడంటూ పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరిగే వృద్ధులు అనేకం. మలిసంధ్యలో అయినవారి ప్రేమలేక ఈసరింపుల మధ్య బాధపడుతూ నాకు చావు ఎప్పుడొస్తుంది దేవుడా అంటూ కుమిలిపోయే వయోవృద్ధులెందరో.. ఇలాంటి వృద్ధులందరూ ఒక్కటయ్యారు.. పరస్పర సహకారంతో చివరి అంకంలో కలిసికట్టుగా సంఘం పెట్టారు. సంఘటిత శక్తిని చాటుకుంటున్నారు. ఎవరైనా కన్న తల్లిదండ్రుల పోషణలో నిర్లక్ష్యం చేస్తే ఆ వృద్ధులందరూ కలిసి శాంతియుతంగా నిలదీస్తారు. ఇంటి ముందు బైఠాయించి కన్నవాళ్లను పోషించాల్సిన బాధ్యతను గుర్తు చేస్తోంది కోనరావుపేట మండలం బావుసాయిపేటలో వృద్ధుల సంఘం.

ఒక్కటైన వృద్ధులు

13 మందితో మొదలైన వృద్ధుల సంఘం ఇప్పుడు 486 మందితో పటిష్టంగా సాగుతోంది. ఒక్కొక్కరు తలో రూ.వంద వాటాధనంగా పెట్టి సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఆ డబ్బుతో ప్రతినెలా చిట్టీలు నిర్వహిస్తూ అవసరమున్న వారికి అందిస్తారు. ప్రతినెలా ఒకటో తారీఖున సమావేశమై వృద్ధులందరూ యోగక్షేమాలను చర్చించుకుంటారు. ఇంట్లో సూటిపోటి మాటలు, కడుపు నిండా తిండిపెట్టేందుకు కసురుకునే ఇబ్బందులే ఆ సమావేశంలో ఎజెండా అంశాలు. అంతా బాగుంటే చిన్ననాటి కబుర్లు, ఊళ్లోని ముచ్చట్లు, రాజకీయ అంశాలు ఇలా ఒక్కటేమిటి వారి అనుభవ సారాన్ని ఆవిష్కరిస్తూ హాస్యపు జల్లులను కురిపిస్తారు. ఎవరికైనా బాధ ఎదురైతే మేమున్నామంటూ అండగా నిలుస్తారు. సభ్యుల్లో ఎవరైనా చనిపోతే వారికి రూ.600 అంత్యక్రియలకు, కర్మ రోజు ఖర్చులకు విరాళంగా అందిస్తారు. వృద్ధులు అనారోగ్యంతో ఉంటే వారికి సంఘం డబ్బులు అందించి వారి కుటుంబ సభ్యుల ద్వారా రికవరీ చేస్తారు. ఇలా వృద్ధులందరూ ఒక్కటై భవిష్యత్‌పై బాధ లేకుండా భరోసాతో బతుకుతున్నారు. కులమతాలకు తావులేదు. అందరు ఒక్కటే. 60 ఏళ్లు దాటిన వారు ఎవరైనా సభ్యులు కావచ్చు. పరస్పర సహకారంతో బావుసాయిపేట వృద్ధుల సంఘం ఆదర్శంగా నిలుస్తోంది.



కలిసి మాట్లాడుకుంటాం..

మా లక్ష్యం ఒక్కటే. వృద్ధులెవరూ ఆకలి బాధతో ఉండొద్దు. ఎవరైనా మా సంఘం సభ్యులను తిండిపెట్టక గోస పెడితే మేమంతా వెళ్లి అడుగుతాం. అది ఆ వృద్ధులకు ఎంతో ధైర్యాన్ని ఇస్తుంది. అందుకే మేమంతా సంఘంగా సంఘటితంగా ఉన్నాం.

–వికుర్తి పర్శరాములు, సంఘం అధ్యక్షుడు

నిరంతర చైతన్యం

- సమస్యలపై పోరాటం
- సీనియర్ సిటిజన్స్ తీరు



సమస్యలను అధికారులకు వివరిస్తున్న సీనియర్ సిటిజన్స్

కోరుట్ల: పేరుకే సీనియర్ సిటిజన్స్.. తీరుకు మాత్రం నిరంతరం చైతన్యం వారి సొంతం. కోరుట్ల సీనియర్ సిటిజన్స్ పట్టణంలోని ప్రతీ సమస్యకు పరిష్కారం కోసం పనిచేయడం వారికి ఆనవాయితీ. కోరుట్ల సీనియర్ సిటిజన్స్ సుమారు 13 ఏళ్లుగా కోరుట్లలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారంలో ప్రజలను చైతన్యం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. సినియర్ సిటిజెన్స్ హక్కులు, సమస్యల పరిష్కారంలో ముందుంటున్నారు.

చైతన్యసమరం..

కోరుట్ల పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రజలను చైతన్యం చేయడంలో సీనియర్ సిటిజన్స్ అందరికి కన్నా ముందున్నారంటే అతిశయోక్తి కాదు. పట్టణంలోని ప్రభుత్వ భూకబ్జాలు, నీటి సమస్య, నీటి వనరులుగా ఉన్న చెరువుల పునరుజ్జీవం, విద్య, వైద్యం వంటి వసతుల కల్పనలో ఇబ్బందులను అధికారులు..ప్రజాప్రతినిధుల దృష్టి తీసుకెళ్లడంలో వారే ముందుంటారు. పట్టణ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సీనియర్ సిటిజన్స్ చొరువ ఎంతోమందికి స్ఫూర్తినిస్తోంది. స్థానికంగా పలువురి మన్ననలు పొందుతోంది.



వృద్ధులకు ఆసరా..

కోరుట్ల: వృద్ధులకు ఆసరాగా నిలుస్తోంది..ఆ సంక్షేమ సంఘం. వయసు పైబడి ఆదరణ కరువైన వారికి మలిసంధ్యలో అండగా ఉంటుంది. సుమారు 30 మంది సభ్యులతో కలిసి రెండేళ్ల క్రితం ఏర్పాటైన ఈ సంక్షేమ సంఘం ఎప్పటికప్పుడు వృద్ధుల సమస్యలపై పోరాటం చేస్తూ పరిష్కారానికి దారులు వెతుకుతోంది.

అవసరమైన సాయం..

కోరుట్ల పట్టణానికి చెందిన కొంత మంది వృద్ధులు కలిసి ఏర్పాటు చేసుకున్న ఈ సంక్షేమ సంఘం వృద్ధులకు అవసరమైన సాయం అందించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటోంది. కుటుంబాల ఆదరణకు దూరమైన వృద్ధులను చేరదీసి వారి కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇవ్వడం సంక్షేమ సంఘం కార్యకలాపాల్లో ఒకటి. వీటితోపాటు వృద్ధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. పూర్తి చేతకాకుండా ఉన్న వారిని ఇతర ప్రాంతాల్లో ఉన్న వృద్ధాశ్రమాలకు తరలించే బాధ్యతను సంక్షేమ సంఘం తీసుకుటుంది. చలికాలంలో వృద్ధులకు ఇబ్బందులు లేకుండా దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు. నిలువ నీడలేని నలుగురు వృద్ధులకు ప్రస్తుతం తమ సంక్షేమ సంఘంలో ఉంచుకుని వారి బాగోగులు చూసుకుంటున్నారు. వృద్ధుల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టి వారికి అండగా నిలుస్తున్న సంక్షేమ సంఘం అందరి మన్ననలు పొందుతోంది.



వృద్ధుల కోసం దర్బార్ నిర్వహిస్తున్న సభ్యులు



వృద్ధుల సేవలో ఏడేళ్లు..

- అండగా నిలుస్తున్న చార్వాక సంఘం
- 80 గ్రామాల్లో వృద్ధుల సంఘాలు
- 25 వేలకు పైగా సభ్యత్వాలు
- సమస్యల పరిష్కారానికి హెల్ప్‌లైన్



చందుర్తి(వేములవాడ): మలిసంధ్యలో వృద్ధులకు కొండంత అండగా నిలుస్తోంది చార్వాక వృద్ధుల సంఘం. ఏ ఆపద వచ్చినా మేమున్నామంటూ భరోసా కల్పిస్తోంది. చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన దప్పుల ఆశోక్ జీవన చరమాంకంలో వృద్ధులు పడుతున్న బాధలను కళ్లారా చూసి చలించి పోయాడు. వృద్ధుల సంక్షేమం కోసం వృద్ధుల సంఘాలను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో 2010లో వృద్ధులను సంఘటితం చేసేందుకు చార్వాక వృద్ధుల సంఘాన్ని ప్రారంభించారు. వేములవాడ నియోజకవర్గంలోని చందుర్తి, కథలాపూర్, మేడిపల్లి, కోనరావుపేట మండలాల్లోని 80 గ్రామాల్లో 25 వేలకుపైగా వృద్ధులు సభ్యత్వాలు తీసుకున్నారు. వీరంతా గ్రామాల్లో ప్రతీ నెలలో ఒకటో తేదీన సమావేశమై సమస్యలను చర్చించుకుంటారు. ఈ క్రమంలో కమిటీ సమావేశాల కోసం చందుర్తి మండలం మల్యాల గ్రామంలో రూ.6 లక్షలతో చార్వాక కమ్యూనిటీ భవనం నిర్మించుకున్నారు. ప్రతీ ఆదివారం ఈ కమ్యూనిటీ భవనంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుని చార్వాక హెల్ప్‌లైన్‌కు వచ్చిన కాల్‌పై చర్చించి సమస్యల పరిష్కారంపై చర్చించి పరిష్కారం చేపట్టుడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.

అండగా నిలవాలని..



గ్రామాల్లోని చాలా కుటుంబాల్లో వృద్ధులను కన్నవారే చిన్న చూపు చూస్తున్నారు. వారి కష్టాలను పంచుకునేందుకు, వారికి అండగా నలిచేందుకు 2010లో చార్వాక వృద్ధుల సంఘాన్ని ఏర్పాటు చేశాం. నాతో పాటు వృద్ధులకు సేవ చేసేందుకు ముందకు వచ్చిన చెప్యాల గణేశ్, దయ్యాల కమలాకర్‌ల తోపాటు కొందరు యువకుల సహకారంతో సంఘాలను గ్రామాల వారీగా ఏర్పాటు చేశాం. గ్రామాల్లోని సమస్యలను ఆ గ్రామ సంఘాల్లోనే పరిష్కారం చేశారు. గ్రామ సంఘాల్లో పరిష్కారం చేయలేని సమస్యలను హెల్ప్ లైన్‌కు ఫోన్ చేసిన సమస్యలను జిల్లా వృద్ధుల సంఘం నాయకులు గ్రామాల్లోకి వెళ్లి పరిష్కారం చేయించేందుకు జిల్లా కార్యవర్గానికి బాధ్యతలు అప్పగించాం.

– దప్పుల ఆశోక్, చార్వాక వృద్ధుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు

అవిశ్రాంత సేవకుడు

- రిటైర్డ్ ఉద్యోగుల స్వచ్ఛంద సేవ

సిరిసిల్ల: సుదీర్ఘంగా విధులు నిర్వహించిన ఉద్యోగుల్లో చాలామంది రిటైర్మెంట్ తర్వాత సాధారణంగా ఇంటివద్దే కాలక్షేపం చేస్తుంటారు. మరి కొందరు ఇతర వ్యాపకాల్లో మునిగిపోతారు. కానీ నిస్వార్థంగా సేవ చేసే వారు కొందరే ఉంటారు. సమాజం మనకు ఎంతో ఇచ్చింది. తిరిగి ఎంతో కొంత సేవలందించి మానసికంగా సంతృప్తి చెందాలని ముందుకు సాగుతుంటారు. ఇలా స్వచ్ఛంద సేవతో ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారు సీనియర్ సిటిజన్స్..

అనాథ పిల్లల సేవలో..

కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన తూడి వెంకటరావు. 1961లో స్కూల్ అసిస్టెంగ్‌గా ఉద్యోగంలో చేరారు. మెట్‌పల్లి, రామగుండం, గోదావరిఖని, లింగన్నపేట, వేములవాడ, సిరిసిల్లలో పని చేశారు. 1970లో హెచ్‌ఎంగా పదోన్నతి పొందిన వెంకటరావు పోత్గల్, తంగళ్లపల్లి, గోదావరిఖని, తంగళ్లపల్లిలో పని చేసి పీజీ హెచ్‌ఎంగా పని చేశారు. 1999లో ఉద్యోగ విరమణ పొందారు. క్రమ శిక్షణకు మారుపేరుగా గుర్తింపు తెచ్చుకున్న వెంకటరావు గణితం, ఇంగ్లీష్, భౌతిక, రసాయన శాస్త్రాలు బోధిస్తారు. భార్య సుగుణ, పిల్లలు వేణు(ఇరిగేషన్ శాఖలో సీఈ), సుహాసిని, శ్రీను, విష్ణు ఉన్నారు. ప్రస్తుతం సిరిసిల్ల అనంతనగర్‌లో నివాసం ఉంటున్న వెంకటరావు 76 ఏళ్ల వయసులోనూ ఉత్సాహంగా పని చేస్తారు.




సిరిసిల్ల రంగినేని ట్రస్ట్ స్కూల్‌లో బోధిస్తున్న తూడి వెంకటరావు

ప్రస్తుతం రంగినేని సుజాతా మోహన్‌రావు ఎడ్యుకేషనల్ ట్రస్ట్‌లోని హైస్కూల్‌కు ప్రిన్సిపాల్‌గా వ్యవహస్తున్నారు. 2001 నుంచి ట్రస్ట్‌లో ఉచితంగా సేవలు అందిస్తున్నారు. ట్రస్ట్‌లో 186 మంది పిల్లలుండగా.. నిత్యం సిరిసిల్ల నుంచి ఆశ్రమానికి చేరుకుంటారు. అక్కడ పిల్లలకు ఉచితంగా విద్యాబోధన చేస్తూ.. క్రమశిక్షణ నేర్పిస్తూ.. సేవలందిస్తున్నారు. ట్రస్ట్‌లో చేరిన పిల్లలు ఇప్పుడు వివిధ స్థాయిల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. వారికి వెంకటరావు సారే స్ఫూర్తి కావడం విశేషం. నిత్యం పిల్లలకు పాఠాలు బోధించడం, పురాణాలు, ఇతిహాసాలు చెప్పడం, ఆధ్యాత్మిక బోధనలు చేస్తారు.

వ్యాపకమే ఊపిరిగా...

కరీంనగర్‌కల్చరల్: వ్యాపకం మనిషి ఆరోగ్యాన్ని , మనసును నిత్యం ఉత్తేజితుల్ని చేస్తుంది. సరికొత్త జీవితాన్ని ఆవిష్కరిస్తుంది. జీవితంలోని ఒంటరి తనాన్ని ఆలోచనల్లోని శూన్యాన్ని హైజాక్ చేసి మనిషిలో నిండుతనాన్ని నింపుతుంది. తరాల మధ్య అంతరాలు తెలియకుండా నిత్య నూతనంగా ఉండేలా చేస్తుంది. అందుకు తోడ్పడే గొప్ప సాధనం వ్యాపకం.

కళ, కళాధారణ, కళాపోషణ..



వాలా భద్రారావు)

విశ్రాంత ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు వాలా భద్రారావు స్వగ్రామం మానకొండూర్‌మండలం గంగిపల్లి. చిన్ననాటి నుంచి పాట అంటే ఇష్టం. కళారంగం, కళాకారులు అంటే అభిమానం, విద్యార్థి దశలో స్కూల్, కాలేజీ చదువుల్లో జరిగి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ పాటలు పాడేవాడు. చదువు పూర్తి అయి ఉద్యోగం, వివాహం, పిల్లలు తీరిక లేని పని, అయిన తన అభిష్టానికి అనుగుణమైన కార్యక్రమాల్లో పాల్గొనేవాడు రిటైర్డు అయ్యారు. పిల్లలు పెద్దవారై వారి జీవితాల్లో స్థిరపడ్డారు. ఒంటరి జీవితం, వృద్ధాప్యం, చిన్నప్పటి నుంచే కళారంగంపై ఉన్న ప్రేమతో 2001లో తోటి మిత్రులు వంగ వెంకటేశ్వర్లు, సజ్జన సత్యనారాయణ, జయరామ్ తదితరులతో కలిసి రాగమంజరి కల్చరల్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి అసోసియేషన్ ద్వారా సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదిక కల్పిస్తూ కళాకారులను, కవులను, విద్యార్థులను ప్రోత్సహిస్తూ కవి సమ్మేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.


వృద్ధుల సంక్షేమంలో...



సముద్రాల జనార్ధన్‌రావు

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన సముద్రాల జనార్దన్ రావు వ్యవసాయ శాఖలో జాయింట్ డైరెక్టర్‌గా పనిచేసి 2003లో రిటైర్ అయ్యారు. మిత్రులు వుచ్చిడి మోహన్‌రెడ్డి, గోట్టె భూపతి, భాస్కర్‌రెడ్డి, తోట లక్ష్మణ్‌రావు, ఆరెపల్లి కోమురయ్య, అజయ్ ఉమాపతి తదితరులతో కలిసి 2008లో కరీంనగర్ జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. వృద్ధులు నిర్లక్ష్యానికి గురికాకుండా వారికి పూర్వ వైభవం, గౌరవం దక్కేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వృద్ధుల ఆరోగ్య సంరక్షణ కోసం వైద్యశిబిరాలు, వారి సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పరంగా వారికి అందే సౌకర్యాలను వారు పొందేలా చూస్తున్నారు. వృద్ధుల సమస్యలు, వారికి కల్పించాల్సిన సౌకర్యాలు, అమలు చేయాల్సి సంక్షేమ పథకాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లూ వృద్ధుల సంక్షేమానికి పాటు పడుతున్నారు.

పర్యావరణ పరిరక్షణ...



తోట లక్ష్మన్‌రావు

కరీంనగర్‌కు చెందిన తోట లక్ష్మణ్‌రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా రిటైర్ అయ్యారు. రసాయన శాస్త్ర అధ్యాపకుడైన అయనకు ప్రకృతి, పర్యావరణం అంటే వాల్లమాలిన అభిమానం. మనిషి తన మనుగడ కోసం దోహదపడే పర్యావరణ పరిరక్షణను పట్టించుకోక తన మనుగడనే ప్రశ్నార్థం చేసుకుంటున్న తీరుపై కలత చెంది తన మిత్రులు సముద్రాల జనార్దన్‌రావు, పాత వెంకట నర్సయ్య, ముదుగంటి సుధాకర్‌రెడ్డి, రాపర్తి వెంకటేశం తదితరులతో 2008లో మానేరు పర్యావరణ సమితి ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీలు, పోస్టర్లు కరపత్రాలు ముద్రించి పంపిణీ చేయడమే కాకుండా పర్యావరణపై 10 పుస్తకాలు రాసి 10 వేల కాపీలు ఉచితంగా పంపిణీ చేశారు. పర్యావరణ సంరక్షణకు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్నారు. పర్యావరణ, జల కాలుష్యానికి దోహదపడే ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ వినాయక విగ్రహాలను ఉపయోగించవద్దని మట్టి విగ్రహాలు నెలకొల్పాలని ఏటా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

పేద విద్యార్థుల కోసం ట్రస్టు

- కేవీ,ఎఫ్‌సీఐ ట్రస్టు, గౌరవ అధ్యక్షులు రాపోలు వామన్‌రావు



పేద విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న వామన్‌రావు

జ్యోతినగర్: పేద విద్యార్థులకు చదువు భారం కాకూడదని ఎఫ్‌సీఐ రామగుండం ఎరువుల కర్మాగారం మాజీ ఉద్యోగి రాపోలు వామన్‌రావు కేవీ ఎఫ్‌సీఐ ట్రస్టును 2010లో స్థాపించి సేవలందిస్తున్నారు. ఎరువుల కర్మాగారంలో క్యాషియర్‌గా ఉద్యోగం చేసి 2009లో రిటైర్ అయ్యారు. ఉద్యోగ విరమణ అనంతరం ఎఫ్‌సీఐ టౌన్‌షిప్ కేంద్రీయ విద్యాలయంలో విద్యనభ్యసించి ఉన్నత స్థానంలో ఉన్న వారి సహకారంతో కేవీ ఎఫ్‌సీఐ ట్రస్టును ప్రారంభించారు. ప్రతీ సంవ్సతరం ట్రస్టు ద్వారా సేకరించిన మొత్తాన్ని విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు, కంపాక్స్ బాక్స్, స్కూల్ బ్యాగులను అందజేస్తున్నారు.

పేద పిల్లల అభివృద్ధి కోసమే..



రామగుండం ఎరువుల కర్మాగారం టౌన్‌షిప్‌లోని విద్యాలయంలో చదివిన విద్యార్థులు ప్రస్తుతం విదేశాలతోపాటు ఈ ప్రాంతంలో మంచి స్థానంలో ఉన్నారు. వారందరితో మాట్లాడి ఒక ట్రస్టును ఏర్పాటు చేశాం. ఉద్యోగ విరమణ అనంతరం పేద విద్యార్థులకు తన వంతుగా సేవలందించడం ఆనందంగా ఉంది. ఇంట్లో ఖాళీగా ఉండకుండా ప్రతీరోజు ట్రస్టు సభ్యులతో మాట్లాడి విద్యార్థుల పరిస్థితులను తెలియజేసి వారికి తోచినంత విరాళం అందించాలని కోరుతున్నాను. చదువు ఎవరికి దూరం కాకూడదని సేవ చేస్తున్నాం.

– వామన్‌రావు, గౌరవ అధ్యక్షుడు, కేవీ ఎఫ్‌సీఐ ట్రస్టు